ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-6-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 149 పేజీలు : 10+4 వెల : 6.50

భీమ్ ఆర్మీచీఫ్ చంద్రశేఖర్ ఆజాద్‌పై కాల్పులు

మరో 2వేల కోట్ల అప్పు చేసిన తెలంగాణ సర్కార్

7లో

## రాష్ట్రానికి మరో భారీ ఎలక్ట్రానిక్స్ కంపెనీ



### రూ.225 కోట్ల పెట్టుబడితో రానున్న టిసిఎల్ గ్రూపు

### మొదటి దశలో 500లు పైగా ఉద్యోగాలు

### మంత్రి కెటిఆర్ సమక్షంలో ఒప్పందం

**హైదరాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:** ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీ టిసిఎల్ తెలంగాణలో తన కార్యకలాపాలను ప్రారంభించనున్నది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన రిసోజెట్ సంస్థతో కలిసి కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్ తయారీ యూనిట్‌ను తెలంగాణలో ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు సమక్షంలో తెలంగాణ కంపెనీ రిసోజెట్‌తో టిసిఎల్ సంస్థ ప్రతినిధులు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. తెలంగాణ కంపెనీ రిసోజెట్‌తో కలిసి టిసిఎల్ ఒక జాయింట్ వెంచర్ సంస్థ రూపంలో ప్రపంచ స్థాయి కన్జుమర్ ఎలక్ట్రానిక్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. కన్జుమర్ ప్రోడక్ట్ రంగంలో విస్తృత ఉత్పత్తుల శ్రేణిని కలిగిన టిసిఎల్ ఎలక్ట్రానిక్ తన ప్రధాన కేంద్రమైన చైనాలోని హెఫెయి నగరం తరువాత విదేశంలో ఏర్పాటు చేస్తున్న తొలి యూనిట్ ఇదే కావడం విశేషం. తొలుత వాషింగ్ మెషిన్లను తయారు చేసేందుకు ఉద్దేశించిన ఈ తయారీ కేంద్రం నుంచి సమీప భవిష్యత్తులో రిఫ్రిజిరేటర్లు డిష్ వాషర్లు కూడా ఉత్పత్తి చేసేందుకు విస్తరించనుంది. రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో ఉన్న ఈ సిటిలో ఏర్పాటు చేయనున్న తయారీ యూనిట్ కోసం టిసిఎల్ సంస్థ రూ. 225కోట్ల రూపాయలను పెట్టుబడి పెట్టనుంది, ఈ తయారీ యూనిట్ ద్వారా సుమారు 500 మందికిపైగా ≫2

## చెరకు రైతులకు మద్దతుధర క్వింటాలుకు రూ.305

### జాతీయ స్థాయిలో రీసెర్చి ఫౌండేషన్

### ప్రధాని అధ్యక్షతన కేంద్ర కేబినెట్ నిర్ణయాలు

7లో

## హైదరాబాద్‌కు కొత్త వన్నెల

# 'ఔటర్‌రింగ్' రైలు

### ప్రాజెక్టు తుది సర్వేకు కేంద్రం పచ్చజెండా



### సర్వేకోసం రూ.14 కోట్లు కేటాయింపు

### దేశంలోనే తొలి రీజినల్ రింగ్ రోడ్డు, తొలి ఔటర్ రింగ్ రైలు

### కరీంనగర్-హసన్‌పర్తి రైల్వే లైన్ సర్వేకు ఆమోదం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:** తెలంగాణ అభివృద్ధి తొమ్మిది ఏళ్ల నిరంతరం అండగా నిలుస్తున్న కేంద్ర కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో మరో భారీ ప్రాజెక్టు చేపట్టేందుకు ముందడుగు వేసింది. ప్రతిష్టాత్మకమైన రీజినల్ రింగ్ రోడ్డుకు అనుబంధంగా ఔటర్ రింగ్ రైల్వే ప్రాజెక్టు తుది సర్వేకు పచ్చజెండా ఊపింది. దేశంలో తొలిసారిగా హైదరాబాద్‌కు ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు రానుందని, ఈ సర్వే కోసం 14 కోట్ల రూపాయలను కేటాయించిందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఓవైపు రీజినల్ రింగ్ రోడ్డు, మరోవైపు ఔటర్ రింగ్ రోడ్డు రైల్ ప్రాజెక్టు, ఈ రెండు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుల మూలంగా హైదరాబాద్ నగరంతో పాటు, నగరం చుట్టూపక్కల ప్రాంతాల ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతుల్లో స్పష్టమైన సానుకూల మార్పులు రావడం ఖాయమన్నారు. బుధవారం డిల్లీలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టును ప్రకటించారు. హైదరాబాద్ నలువైపుల ఉన్నటువంటి రైల్వే లైన్లను కలుపుతూ ఔటర్ రింగ్ రోడ్డకు అనుబంధంగా ఈ ప్రాజెక్టు నిర్మాణం ఉంటుందన్నారు. ప్రజారవాణాతో పాటు వస్తువుల రవాణాకు కూడా పెరిగి వ్యాపారపరంగా గణనీయమైన అభివృద్ధి బాటలు ≫2

## ప్రజా సంపదను దోచుకుంటున్న పాలకులు

### పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భట్టి



మోతె మండలంలో భట్టి పాదయాత్ర

**మోతె, జూన్ 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంపదను పాలకులు దోచుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ శాసనసభ పక్షనేత భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం మోతె మండలకేంద్రం నుండి కొనసాగిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో మండల ప్రజలు, రైతులు నిరుద్యోగులు, మహిళలతో, ఏకమై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబంతో పాటు బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు సంపదని దోచుకుంటున్నారని అన్నారు. రైతుబంధు పేరుతో వేలఎకరాలు ఉన్న భూస్వామ్య కుటుంబాలు కోటీశ్వరులు అవుతున్నారని ≫2



## కులాల వారీగా భూ కేటాయింపులా?

### రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పు పట్టిన హైకోర్టు

**హైదరాబాద్, జూన్28, ప్రభాతవార్త:** కులాల వారీగా భూములను కేటాయించడం సరికాదని హైకోర్టు తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పు పట్టింది. కమ్మ, వెలమ సంఘాలకు భూముల కేటాయింపుపై స్టే విధించింది. ఈ విధంగా భూములు కేటాయించడం ఒక విధమైన కబ్జానే అని వ్యాఖ్యానించింది. అణగారిన వర్గాలకు భూములు కేటాయిస్తే అర్థం చేసుకోవచ్చు కాని, బలమైన కుల సంఘాలకు ఎందుకని ప్రశ్నించింది. కమ్మ, వెలమ కులాలకు భూముల కేటాయింపుపై దాఖలైన పిల్‌పై బుధవారం విచారించింది. ఇప్పటికే కేటాయించిన భూముల్లో ఎటువంటి నిర్మాణాలను చేపట్టవద్దని స్పష్టం చేస్తూ ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కమ్మ, వెలమ సంఘాలకు భూములను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో సుప్రీం కోర్టు ఉత్తర్వులకు విరుద్ధమని పేర్కొంది. సాయి సింధు పౌండేషన్‌కు భూ కేటాయింపును రద్దు చేసిన తీర్పును ఈ సందర్భంగా న్యాయస్థానం ప్రస్తావించింది. కాగా 2021 సంవత్సరంలో ఖానామెట్‌లో కమ్మ, వెలమ సంఘాలకు 5 ఎకరాల చొప్పున తెలంగాణ ప్రభుత్వం ≫2




E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: TELANGANA STATE: ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888. HYDERABAD: ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on S.Presso (Petrol- all variants except AGS). *Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. The Limited edition is due to the addition of the Accessories kit. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Creative Visualization. The black glass shade on the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 30th June 2023.

# ఆత్మీయ స్వాగతం..

## కాలివేలితో తిలకం దిద్దిన దివ్యాంగురాలు..
## ఉద్వేగానికి గురైన 'మహా' డిప్యూటీ సీఎం ఫడ్నవీస్



జలగావ్ ప్రాంతంలో బుధవారం ప్రత్యేక అవసరాలున్న వ్యక్తుల కోసం నిర్వహించిన కార్యక్రమంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఫడ్నవిస్‌కు కాలివేలితో బొట్టు పెడుతున్న ఓ దివ్యాంగురాలు

**ముంబై, జూన్ 28:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. రాష్ట్రంలోని జలగావ్ ప్రాంతంలో ప్రత్యేక అవసరాలున్న వ్యక్తుల కోసం దీపస్తంభ్ ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయనకు ఓ యువతి తిలకం దిద్దారు. ఈ క్రమంలో చోటు చేసుకున్న సన్నివేశంతో ఆయన కళ్లు చెమర్చాయి. 'ఇప్పటి వరకు ఎందరో తల్లులు, సోదరీమణుల నుంచి నేను ఆశీర్వాదం తీసుకున్నాను. తిలకం స్వీకరించాను. ఇప్పుడు కూడా నాకు తిలకం దిద్దేందుకు ఓ సోదరి బొటనివేలు నా నుదిటి మీదకు చేరింది. అయితే అది చేతి వేలు కాదు.. కాలి బొటనవేలు. జీవితంలో ఎదురయ్యే ఇలాంటి క్షణాలు ఒక్కసారిగా ఉద్వేగానికి గురిచేస్తాయి. కళ్లు చెమర్చేలా చేస్తాయి. ఈ సోదరి నాకు తిలకం దిద్ది, అదే వేళ్లతో హారతి ఇచ్చింది. అప్పుడు ఆమె మొహంలో చిరునవ్వు, కళ్లల్లో ఒకరకమైన మెరుపు కనిపించింది. నాకు ఎలాంటి పరిస్థితి ఎదురైనా సరే.. నాకు ఎవరి జాలి, దయ అవసరం లేదు. ఆ పరిస్థితులను దాటుకొని వెళ్తాను అని ఆ మెరుపును చూస్తే నాకనిపించింది' అని ఫడ్నవీస్ ట్వీట్ చేశారు. అలాగే ప్రతిపోరాటంలో ఆమెకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# కులాల వారీగా భూ కేటాయింపులా?

భూమి కేటాయించింది. దీనిపై కాకతీయ విశ్వవిద్యాలయ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక్‌రెడ్డి హైకోర్టులో పిల్ వేశారు. ఈ వ్యాజ్యంపై విచారణ చేపట్టిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ బెంచ్ జూలై 18వ తేదీకి విచారణను వాయిదా వేసింది.

**ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటుపై విచారణ**

ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటులో జరుగుతున్న జాప్యంపై హైకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. కమిషన్‌కు చైర్మన్, సభ్యులను నియమించడం లేదని పిల్‌పై ధర్మానం విచారించింది. నియామకానికి తీసుకున్న చర్యలను తెలపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే రెండు వారాల సమయం ఇవ్వాలని ఏజీ బీఎస్ ప్రసాద్ న్యాయస్థానాన్ని కోరారు. దీంతో విచారణను జూలై 18కి వాయిదా వేస్తూ న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది.

## వారం - వర్జ్యం

29-6-2023 గురువారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర
ఏకాదశి రా.10-36; స్వాతి మ.01-07
వర్జ్యం సా.06-46 ల 08-23
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. మిత్రులను కలుసుకుంటారు.

**మిథునం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**కర్కాటకం:** గృహ లాభం. ఆరోగ్య, ఆహార సలహాలు పాటించండి.

**సింహం:** శుభ కార్యాలకు అధిక ధనం ఖర్చు చేస్తారు. వ్యాపారులకు సామాన్యం.

**కన్య:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**తుల:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**వృశ్చికం:** సంతోషంగా గడుస్తుంది. స్త్రీలకు శుభ యోగం. వ్యాపారులకు బాగుంటుంది.

**ధనుస్సు:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. స్త్రీలకు శుభ యోగం.

**కుంభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**మీనం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# జులై 24న 10 రాజ్యసభ సీట్లకు ఎన్నికలు

## కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్

**న్యూఢిల్లీ,జూన్ 28:** ప్రస్తుతం ఖాళీగా ఉన్న పది రాజ్యసభ స్థానాల ఎన్నికలకు కేంద్ర ఎన్నికలసంఘం నోటిఫికేషన్ జారీచేసేందుకు సిద్ధం చేస్తోంది. గోవా, గుజరాత్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాల్లో ఈస్థానాలున్నాయి.

ప్రస్తుత ఎంపిల పదవీకాలం జులై ఆగస్టులో ముగియనున్నందున వారి స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. వీరిలో విదేశాంగశాఖమంత్రి జైశంకర్ కూడా ఉన్నారు. గోవా రాజ్యసభ స్థానంతోపాటు గుజరాత్‌లోని మూడు, పశ్చిమబెంగాల్‌లోని ఆరుస్థానాలకు వచ్చేనెల 24వ తేదీ జరుగుతుందని తెలిపింది. ఉదయం తొమ్మిది గంటలనుంచి సాయంత్రం నాలుగు గంటలవరకూ నిర్వహిస్తారు.

ఓట్లలెక్కింపు అదేరోజు జరుగుతుంది. వచ్చేనెల ఆరవ తేదీ నోటిఫికేషన్ జారీచేస్తారు. నామినేషన్ల దాఖలుకు తుదిగడువు జులై 13గా నిర్ణయించారు. నామినేషన్ల పరిశీలన జులై 14వ తేదీ నిర్వహిస్తారు నామినేషన్ల ఉపసంహారణకు జులై 17వ తేదీగా నిర్ణయించినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. అలాగే పశ్చిమబెంగాల్‌లోని ఒక స్థానానికి ఉప ఎన్నికకను కూడా నిర్వహిస్తోంది. టిఎంసి ఎంపి ల్యూయిజిన్హో ఫలీరో రాజీనామాతో ఈ స్థానం ఖాళీ అయింది. ఈస్థానానికి కూడా ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.

# హైదరాబాద్‌కు కొత్త వన్నెల 'ఔటర్ రింగ్' రైలు

పడతాయని అన్నారు. ఇది వరకూరైల్వే కనెక్టివిటీ లేని ప్రాంతాలకు కొత్తగా రైల్వే సదుపాయం అభిస్తుందని, ఆయా ప్రాంతాల నుంచి హైదరాబాద్ నగరానికి తొందరంగా సలువుగా చేరుకోవచ్చునని కిషనెడ్డి వెల్లడించారు. రీజినల్ రింగ్ రోడ్డు చుట్టుపక్కల వచ్చే పరిశ్రమలు,మాల్స్, వినోద కేంద్రాల, శాటిలైట్ టౌన్ షిప్స్ మొదలైన వాటి ద్వారాలక్షలాది కొత్త ఉద్యోగాలు వస్తాయని, దీని ద్వారా విద్యా, వ్యాపారం, ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున పెరగడంతో పాటు మెడికల్ సౌకర్యాలు కూడా సమయానికి అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సమయంలో సరికొత్త రైల్వే ప్రాజెక్టు ద్వారా సౌలభ్యం చాలా పెరుగుతుందన్నారు. వీటి కారణంగా హైదరాబాద్‌తో పాటు తెలంగాణ అభివృద్ధికి ఈ ప్రాజెక్టు చాలా కీలకంగా మారనుందన్నారు. దీంతో పాటు కరీంనగర్ - హసన్‌పర్తి మధ్య 61 కిలోమీటర్ల రైల్వే లైన్ సర్వే కోసం కోటిన్నర రూపాయలు కేటాయించినట్లు కిషన్‌రెడ్డి వెల్లడించారు. భక్తుల సౌకర్యార్థం యాదాద్రి వరకు ఎంఎంటిఎస్ రెండో ఫేజ్ పనులను సంపూర్ణంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో రూ.330కోట్లతో చేపట్టనున్నట్లు వెల్లడించారు. ముందుకు నిర్ణయించుకున్న దాని ప్రకారం మూడింత రెండోంతుల ఖర్చును రాష్ట్రం భరించాల్సి ఉన్నా వారు ముందుకు రాకపోవడంతో మొత్తం ఖర్చునుకేంద్రమే భరించేందుకు ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్రాల్లో జరిగే అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మూలధన వ్యయాలకు సమయానుగుణంగా మరిత సహకారాన్ని అందించేందుకు 2020-21లోకేంద్ర ప్రారంభించిన రాష్ట్రాలకు మూలధర పెట్టుబడి ప్రత్యేక సహాయ పథకంలో భాగంగా 2023-24 ఆర్థిక సంవత్సరానికిగానూ రూ.2102 కోట్లను కేంద్ర మంజూరిచేసిందన్నారు. కరోనా కారణంగా రాష్ట్రాలకు జరిగిన నష్టం నుంచి కొంతమేరకు ఉపశమనం కలిగించే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వాలకు 50 సంవత్సరాలకు వడ్డీ లేని రుణంగా ఈ పథకాన్ని కేంద్రం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం 2020-21 నుంచి 2023-24 వరకు తెలంగాణ రాష్ట్రానికి రూ.5221.92 కోట్లు మంజూరుచేసింది. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖకు సంబంధించిన వివధర పథకాలకు/కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేయటానికి, అభివృద్ధి చెందుతునన వ్యాధుల నిర్ధారణ సౌకర్యాలతో కూడిన నేషనల్ సెంటర్ ఫర్ డిజీజ్ కంట్రోల్ కేంద్రాన్ని తెలంగాణలో ఏర్పాటు చేయటానికి గతంలోనే కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని కిషన్‌రెడ్డి తెలిపారు. అయితే జినోమ్ వ్యాలీలో ఈ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన భూమిని రాష్ట్రం ఇంత వరకు బదలాయించలేదని కిషన్‌రెడ్డ తెలిపారు. ఇది రాష్ట్రానికి ఎంతో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టని ఇలాంటి వాటిని ఎంత త్వరగా పూర్తిచేసుకుంటే రాష్ట్ర ప్రజలకు అంత ఎక్కువ మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో బిజెపి నాయకత్వం మార్పుపై వస్తున్న వార్తలపై స్పందిస్తూ అలాంటి ఏమీ లేదని, ఈ విషయంలో వస్తువన్న వార్తలన్ని పూర్తి అవాస్తవం అన్నారు. ఎలాంటిమార్పుల లేదన్నారు.

# ప్రజా సంపదను దోచుకుంటున్న పాలకులు

అన్నారు. దళితులకు మూడెకరాలు భూమి ఇస్తామని చెప్పి భూములను లాక్కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తామని సీఎం రెండు దపాలుగా దళితులను మోసం చేసి కుటుంబ పాలన చేస్తున్నారన్నారు. దరణి పేరుతో తెలంగాణ ప్రభుత్వం రైతుల భూములన్ని లాక్కుంటుందని అన్నారు. మేము అధికారంలోకి వస్తే ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్ ఉన్న జలయజ్ఞం ప్రాజెక్టులన్ని పూర్తిచేస్తామని, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ స్వరంగం పూర్తిచేసి నల్గొండ జిల్లాకు నీల్లు అందిస్తామని అన్నారు. సాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని చివరి ఆయకట్టు వరకు అందిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి నెలకు 4000 రూపాయలు అందిస్తామన్నారు. రైతులకుక ఏకకాలంలో రెండు లక్షల రూపాయలను రుణమాఫీ చేస్తామన్నారు. కౌలు రైతులకు కూడా రైతుబంధు అందిస్తామని అన్నారు. ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామన్నారు. మహిళా పోదుపు సంఘాలకు బ్యాంకు రుణాలు అందిస్తామని పావుల వడ్డీ రుణాలను సకాలంలో అందిస్తామన్నారు. కుటుంబంలో మహిళలకు గ్యాస్ సిలిండర్‌ను 500 రూపాయలకు అందిస్తామనానరు. కోదాడ నియోజకవర్గం నుంచి ఖమ్మం జిల్లాలోకి పాదయాత్ర ప్రవేశించింది. ఖమ్మం జిల్లా నాయకులు పెద్ద ఎత్తున బట్టికి స్వాగతం పలికారు. భట్టి విక్రమార్క వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, మోతె మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, మాజీ జెడ్‌పీటీసీ మాత్రు నాయక్, సామ చిన వెంకట్‌రెడ్డి, ముదిరెడ్డి మదుసుదన్‌రెడ్డి, రాంపురం తండా సర్పంచ్ ఆంగోత్ నాగునాయక్, మామిళ్లగూడెం సర్పంచ్ చెరుపల్లి యల్లయ్య, హుస్సేన్ బాద్ సర్పంచ్ ఆంద్రరెడ్డి, ఎంపీటీసీ లలితా బాస్కర్, రామాచారి, చిరంజీవి, కరుణాకర్‌రెడ్డి, తండు సంజీవ, లింగయ్య, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



బుధవారం తెలంగాణ ప్రభుత్వంతో ఎంఒయు కుదుర్చుకుంటున్న టిసిఎల్-రిసోజెట్ సంస్థ ప్రతినిధులు

# రాష్ట్రానికి మరో భారీ ఎలక్ట్రానిక్స్ కంపెనీ

ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. తెలంగాణ రాష్ట్రానికి టిసిఎల్ కంపెనీని స్వాగతిస్తున్నామని మంత్రి కెటిఆర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కంపెనీ అయిర రిసోజెట్‌తో తన విస్తరణ ప్రణాళికలో భాగంగా టిసిఎల్ కంపెనీతో కలిసి ముందుకు వెళ్లడం విశేషం అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎలక్ట్రానిక్ తయారీ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. టిసిఎల్ కంపెనీ తన పెట్టుబడి ద్వారా తెలంగాణ రాష్ట్రం ఎలక్ట్రానిక్ రంగంలో తన స్థానాన్ని మరింత బలపచుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీకి అత్యంత అనువైన ప్రాంతమన్నారు. టిసిఎల్ కంపెనీ తెలంగాణలో తమ ఉత్పత్తులను తయారు చేసేందుకు ముందుకు రావడం ఇందుకు నిదర్శనం అన్నారు. అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్న రిసోజెట్ మెండి రమీందర్‌సింగ్ సోయిన్, టిసిఎల్ ప్రతినిధులకు మంత్రి కెటిఆర్ అభినందనలు తెలిపారు. టిసిఎల్ తయారీ యూనిట్‌కి అవసరమైన అన్ని రకాల సహకారం రాష్ట్రం అందిస్తున్న భరోసానను ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరాన్ని షెషన్ ఆఫ్ ఇండియా మార్చేందుకు సిద్దంగా ఉందన్నారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రణాళికలను టిసిఎల్ సంస్త చైర్మన్ జువాన్ దూకి మంత్రి వీడియో కాన్ఫరెను ద్వారా వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో మౌలిక వసతులు రంగంలో ఉన్న సౌకర్యాలను పరిశీలించేందుకు తెలంగాణ రాష్ట్రంలో పర్యటించాలని ఆమెను మంత్రి కెటిఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ విభాగం డైరక్టర్ సుజాత్ కారంపురి పాల్గొన్నారు.

# ఈటల భద్రతపై డిజిపికి కెటిఆర్ ఫోన్

## వెంటనే సమీక్ష... రాజేందర్ ఇంటిని సందర్శించిన మేడ్చల్ డిసిపి

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** బిజెపి నేత, హుజూరాబాద్ ఎంఎల్ఎ ఈటల రాజేందర్‌ను హత్య చేసేందుకు సుఫారి గ్యాంగ్స్ సంచరిస్తున్నాయని ఆయన సతీ మణి జమున వెల్లడించడం, దీనిపై విచారణ చేయాలని బిజెపి నాయకుడు పోలీసు శాఖను డిమాండ్ చేయడంతో ఈటెల భద్రతపై డిజిపి అంజనీ కుమార్ బుధవారం అత్యవసరంగా సమీక్షించారు. ఈటెల ప్రాణాలకు ముప్పు వుందని ఆయన భార్య జమున పేర్కొనడం తెలిసిందే. దీనిపై ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ బుధవారం నాడు డిజిపి అంజనీకుమార్‌కు ఫోన్ చేసి ఈటల భద్రతపై సీనియర్ ఐపిఎస్ అధికారిచేత సమీక్షించి తగిన భద్రత కల్పించాలని కోరారు. కెటిఆర్ ఫోన్ చేయకముందే ఈటెల భద్రతపై డిజిపి అంజనీ కుమార్ సమీక్ష నిర్వహించి, దీనిపై నివేదిక ఇవ్వాలని సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీపెన్ రవీంద్రను కోరారు. దీంతో ఈటెలకు కల్పిస్తున్న భద్రతను పరిశీలించేందుకు మేడ్చల్ డిసిపి గోనె సందీప్ రావు శామీర్‌పేట్‌లో వున్న ఆయన ఇంటికి వెళ్లారు. ఆ సమయంలో ఈటల వరంగల్ పర్యటనలో వుండ డంతో ఆయన భార్య జమునతో మాట్లాడారు. అనంతరం ఈటెల ఇంటి పరిసరాలను డిసిపి సందీప్ రావు పరిశీలించారు. దీని తరువాత ఆయన వరంగల్ పర్యటనలో వున్న ఈటలతో ఫోన్‌లో మాట్లాడారు. గురువారం నాడు ఉదయం ఈటలతో డిసిపి సందీప్ రావు ఆయన ఇంట్లో మరోదఫా సమావేశమై భద్రత గురించి మాట్లాడను న్నారు. కాగా ఎంఎల్ఎ హోదాలో ఈటెలకు ప్రస్తుతం 2 ప్లస్ 2 గన్‌మెన్లను సర్కారు కేటాయించింది. ఒకరోజు ఇద్దరు వుంటే మరొక రోజు మరో ఇద్దరు డ్యూటీ చేస్తా రు. గతంలో మంత్రి హోదాలో ఈటెలకు అదనపు భద్రతతో పాటు సెక్యూరిటీ కోసం, ట్రాఫిక్ క్లియరెన్స్ కోసం పైలట్ వాహనం వుండేది. ఆయనను మంత్రి పదవి ను ంచి భర్తరఫ్ చేశాక ఈ భద్రతను తొలగించారు. దీంతో ఎంఎల్ఎ పదవికి, టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ఈటెల బిజెపి టికెట్‌పై హుజూరాబాద్ నుంచే పోటీచేసి గెలుపొందిన తరువాత తిరిగి 2 ప్లస్ 2 గన్‌మెన్లను సర్కారు కేటాయించింది. తాజా పరిణామాల నేపథ్యంలో ఈటెలకు వై కేటగిరి భద్రత కల్పించేందుకు కేంద్రం నిర్ణ యించడం తెలిసిందే. దీనిపై మంగళవారం నాడు కేంద్ర హోం శాఖ నిర్ణయం తీసుకున్నా ఇంకా అధికారిక ఉత్తర్వులు వెలువడలేదు. ఇదే సమయంలో ఈటల భద్రతపై డిజిపి అత్యవసరంగా సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా సైబరాబాద్ పరిధిలోని మేడ్చల్ డిసిపి సందీప్ రావు ఈటెల ఇంటికి వెళ్లడం, భద్రతను పరిశీలించడం జరిగాయి. దీనిపై ఈటలతో గురువారం నాడు డిసిపి స్వయంగా మాట్లాడి భద్రత పెంపుపై డిజిపికి ఒక నివేదిక ఇచ్చే వీలుంది. అనంతరం ఈటలకు ప్రస్తుతం వున్న భద్రతను పెంచే వీలుంది. విశ్వసనీయ సమాచారం మేరకు ఈటలకు ఇప్పుడున్న 2 ప్లస్ 2 గన్‌మెన్లకు బదులు వై కేటగిరితో సమానంగా వుండే విధంగా 4 ప్లస్ 4 గ న్‌మెన్లను సమకూర్చాలని పోలీసు శాఖ నిర్ణయించినట్లు తెలిసింది. దీంతో పాటు ఈటల ఎక్కడైనా పర్యటనలకు వెళ్లిన సమయంలో ముందుగా వెళ్లేందుకు ఒక పైలట్ వాహనం, ఈటెల ప్రయాణించేందుకు బుల్లెట్ ప్రూఫ్ వాహనం కూడా సమకూర్చాలని పోలీసుశాఖ నిర్ణయించినట్లుగా తెలిసింది. ఇదే సమయంలో దూర ప్రాంతాల ప ర్యటనలకు వెళ్లిన సమయంలో ఆయా ప్రాంతాల పోలీసులతో సమీక్ష నిర్వహించి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వుండేందుకు ఏర్పాట్లు చేసేందుకు పోలీసు శాఖ నిర్ణయిం చినట్లు సమాచారం. ఇక ఇదే సమయంలో ఈటలకు కేంద్రం వై కేటగిరి భద్రత కల్పించి కేంద్ర బలగాల (సిఆర్‌పిఎఫ్)తో భద్రత కల్పిస్తే రాష్ట్రం నుంచి కల్పించే భద్రత కుదించే వీలుంది. ఈటలకు భద్రత పెంపుపై ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే వీలుంది.

# బక్రీద్ పండుగ అంటే భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 28:** సమిష్టి ప్రయోజనం కోసం వ్యక్తిగత స్వార్థాన్ని విడిచి త్యాగాలకు సిద్ధపడ్డప్పుడే సమాజ హితం జరుగుతుందని,త్యాగాల ద్వారా ప్రాప్తించిన ప్రయోజనాలు సమస్త జనులకు సమానంగా అందినప్పుడే ఆ త్యాగాలకు సార్థకత చేకూరుతుందనే సందేశాన్ని బక్రీద్ పండుగ విశ్వ మానవాళికి అందిస్తుందని సిఎం కెసిఆర్ తెలిపారు. బక్రీద్ (ఈదుల్‌అజ్ హా) పర్వదినాన్ని(జూన్ 29) పురస్కరించుకొని ప్రజలకు సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ భక్తి,త్యాగం,కరుణ,విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుందని సిఎం కెసిఆర్ అన్నారు. సకల మత విశ్వాసాలను సాంప్రదాయాలను గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్రంలో పాలన కొనసాగుతుందని సిఎం అన్నారు. అన్ని వర్గాల ప్రజలు శాంతియుతంగా కలిసిమెలసి జీవించేలా, గంగ జమున తహజీబ్‌ను కాపాడుకుంటూ తెలంగాణ ఆధ్యాత్మిక పరంపరను కొనసాగిస్తున్నామన్నారు.

## సంజయ్ మార్పుపై ప్రచారంలో

# వాస్తవం లేదు

## రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్

**హైదరాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్‌ను మారుస్తున్నారంటూ ఇటీవల కాలంలో పలురకాలుగా ప్రచారం జరుగుతుంది. బండి సంజయ్ మార్పుపై రాష్ట్ర వ్యవహారాలం ఇంచార్జ్ తరుణ్‌చుగ్ స్పందించారు. రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మార్పుపై జరుగుతున్న ప్రచారంలో వాస్తవంలేదని తరుణ్‌చుగ్ స్పష్టంచేశారు. ఇదంతా తప్పుడు ప్రచారమంటూ స్పష్టం చేశారు.

# జులై17నుంచి వర్షాకాల పార్లమెంటు!

**న్యూఢిల్లీ,జూన్ 28:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు ఉభయసభలు కార్యాచరణను సిద్ధం చేస్తున్నాయి. జూలై 17వ తేదీనుంచి వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి. కొత్త పార్లమెంట్ భవనంలోనే వర్షాకాల సమావేశాలు జరుగనున్నాయి. వర్షాకాల సమావేశాలు జులై 17నుంచి ఆగస్టుపదవ తేదీవరకూ జరుగుతాయని తెలుస్తోంది. ఈ సమావేశాల్లోభాగంగానే ఢిల్లీ పరిపాలనాధికారాల బిల్లును కేంద్రం ప్రవేశపెట్టనున్నది. అలాగే ఉమ్మడిపౌరస్మృతి బిల్లుపైనా వాడివేడి చర్చలుజరిగే అవకాశం ఉంది. మరో వైపు సాధారణ ఎన్నికలకు ముందు ఇవే చివరి వర్షాకాల సమావేశాలు కానున్నాయి. అలాగే మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాత్మక వాతావరణం, మిలిటెన్సీ ఉధృతి వంటి వాటిపైనా అధికారపక్షాన్ని విపక్షాలు నిలదీసేందుకు ఉమ్మడి కార్యాచరణను రూపొందిస్తున్నాయి.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:28/06/23

DAY - SINGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 563427
2nd Prize Rs.7000/- 44047
3rd Prize Rs.3500/-
07027 11180 11256 22723 41666
53978 71177 88844 95540 95988
4th Prize Rs.200/-
0580 0817 1017 1614 3457 3782 4426
5600 7135 9522
5th Prize Rs.100/-
1487 2424 3026 3126 4990 5274 8458
8708 8975 9770
6th Prize Rs.50/-
0022 1775 3163 4326 6277 7309 9104
0057 1974 3198 4735 6338 7327 9205
0264 2142 3219 4763 6492 7387 9266
0484 2254 3530 4844 6503 7409 9376
0535 2561 3538 4896 6586 7605 9494
0553 2591 3588 5080 6722 7710 9604
0634 2738 3713 5175 6772 7784 9624
0847 2739 3845 5240 6929 8198 9786
1014 2801 3883 5248 6957 8360 9837
1228 2862 3937 5342 7104 8665 9898
1250 2864 3951 5436 7176 8756
1327 2899 3991 5537 7211 8867
1343 3017 3999 5939 7240 8881
1445 3030 4000 5993 7272 8949
1677 3151 4101 6073 7294 9022

DAY - KUIL SERIES Dr No:193
1st Prize Rs.100000/- 375298
2nd Prize Rs.7000/- 04634
3rd Prize Rs.3500/-
06227 23045 23540 36810 46808
60716 63946 66348 89107 97096
4th Prize Rs.200/-
0633 0662 1316 2411 3205 7713 8377
8532 8712 9569
5th Prize Rs.100/-
0457 1262 2462 2628 2791 3769 5623
6303 7508 7647
6th Prize Rs.50/-
0133 1642 3688 5271 6248 7494 8844
0320 1649 3803 5365 6305 7559 8954
0360 1751 4198 5476 6354 7725 9069
0467 1896 4235 5561 6359 7832 9194
0533 1995 4245 5578 6555 7945 9271
0596 2169 4262 5603 6610 7973 9362
0687 2199 4306 5626 6741 8094 9368
0784 2256 4345 5696 6821 8180 9449
0928 2509 4453 5701 6830 8444 9946
1009 2540 4468 5719 6865 8473 9978
1072 2804 4801 5730 6898 8601
1289 3016 5097 5928 7193 8602
1329 3424 5165 5933 7216 8642
1333 3510 5197 5967 7290 8753
1416 3681 5228 6165 7385 8760

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:28/06/23

DAY - ROSA SERIES Dr No:193
1st Prize Rs.100000/- 495370
2nd Prize Rs.7000/- 50953
3rd Prize Rs.3500/-
02625 12126 23396 78968 86408
91680 93743 96898 96930 97559
4th Prize Rs.200/-
0363 2653 4052 6040 7301 7534 7746
8922 9161 9675
5th Prize Rs.100/-
4105 4924 6657 7544 7604 7756 8295
8506 8975 9873
6th Prize Rs.50/-
0026 1460 3336 4677 6111 7299 8900
0122 1593 3406 4772 6238 7339 9268
0353 1753 3415 5177 6314 7405 9295
0419 1799 3521 5274 6418 7571 9324
0529 2074 3524 5278 6430 7769 9403
0624 2093 3537 5308 6534 7934 9487
0651 2130 3778 5401 6599 8012 9552
0696 2234 3844 5570 6613 8438 9727
0736 2287 3996 5623 6650 8484 9745
0802 2548 4117 5725 6674 8582 9883
0855 2600 4173 5857 6834 8627
1111 2689 4224 5873 6888 8669
1140 3074 4307 5944 7012 8828
1283 3140 4380 6071 7020 8848
1303 3293 4535 6080 7286 8875

DAY - DEAR SERIES Dr No:193
1st Prize Rs.100000/- 234243
2nd Prize Rs.7000/- 64341
3rd Prize Rs.3500/-
07023 27622 30399 33184 35724
44315 52574 59791 66860 75438
4th Prize Rs.200/-
0154 1476 3279 3707 4769 5120 5681
6285 7045 8640
5th Prize Rs.100/-
1562 1815 3533 3576 5706 5811 6507
6710 8196 9071
6th Prize Rs.50/-
0028 1215 2538 4019 5837 7063 8501
0101 1218 2619 4044 5927 7224 8594
0161 1224 2728 4124 6096 7239 8690
0163 1798 2769 4373 6264 7344 9132
0281 1901 2791 4400 6470 7443 9212
0431 1981 2821 4448 6480 7533 9522
0510 2008 2854 4508 6508 7617 9661
0647 2036 3061 4562 6539 7620 9746
0775 2041 3096 4599 6563 7634 9937
0786 2263 3282 5142 6731 7789 9981
0841 2291 3333 5291 6813 7815
0847 2430 3437 5419 6827 8062
0960 2446 3537 5421 6851 8121
0974 2507 3589 5759 7014 8328
1208 2527 3764 5761 7051 8339

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:28/06/23

DAY - THANGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 599302
2nd Prize Rs.7000/- 49839
3rd Prize Rs.3500/-
00267 21888 37787 38328 43683
51142 54967 69101 69297 70926
4th Prize Rs.200/-
0588 1437 2525 3425 4172 5364 5708
6542 6780 6799
5th Prize Rs.100/-
0438 0713 1665 2458 3106 4138 6393
7108 8900 9015
6th Prize Rs.50/-
0054 1952 3480 4608 6154 7512 9335
0178 1958 3502 4800 6162 7624 9341
0184 2095 3508 4988 6349 7713 9363
0186 2276 3519 4989 6394 8029 9365
0313 2313 3537 5009 6483 8231 9434
0447 2383 3568 5048 6602 8278 9640
0455 2480 3637 5445 6653 8367 9762
0600 2650 3702 5648 6724 8457 9783
0875 2708 3749 5722 6742 8461 9898
1139 2848 3852 5726 6902 8500 9918
1208 2889 3913 5764 7348 8541
1341 3260 3991 5797 7359 8681
1352 3310 4125 5847 7467 8712
1772 3321 4341 5896 7468 8967
1847 3382 4543 6097 7492 9034

DAY - VAIRAM SERIES Dr No:52
1st Prize Rs.50000/- 257956
2nd Prize Rs.7000/- 90389
3rd Prize Rs.3500/-
18573 32088 39645 39848 40818
43014 48221 53783 59620 84668
4th Prize Rs.200/-
1414 1951 2099 2469 2657 3741 4739
6680 7068 8646
5th Prize Rs.100/-
0041 0831 0842 3087 3231 3841 4786
4903 5438 7377
6th Prize Rs.50/-
0277 2059 3232 5267 6992 8109 9341
0508 2068 3287 5334 7108 8239 9519
0620 2096 3364 5427 7193 8351 9525
0621 2169 3570 5515 7201 8458 9681
0687 2201 3583 5883 7216 8576 9703
0749 2212 3634 5942 7271 8623 9781
0775 2294 4007 5957 7304 8734 9903
0996 2634 4543 6049 7353 8766 9928
1013 2739 4577 6150 7375 8860 9977
1027 2797 4623 6339 7572 9035 9994
1038 2810 4741 6384 7591 9075
1073 2834 4941 6396 7650 9099
1135 2840 4964 6662 7718 9175
1193 3080 4970 6694 7814 9199
1353 3176 5226 6843 7894 9218

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:28/06/23

DAY - NALLANERAM SERIES Dr No:193
1st Prize Rs.50000/- 637295
2nd Prize Rs.7000/- 29922
3rd Prize Rs.3500/-
02714 23603 32414 36163 53595
59769 73196 73554 88703 88959
4th Prize Rs.200/-
0174 3028 3355 4210 4219 6659 7133
8943 9651 9762
5th Prize Rs.100/-
0558 0716 1012 1727 2138 2502 3323
7842 8666 9470
6th Prize Rs.50/-
0019 1316 2296 3161 4265 6839 8803
0226 1402 2349 3240 4610 6949 9008
0381 1467 2496 3527 4840 7083 9039
0478 1587 2543 3624 5021 7206 9045
0516 1609 2692 3704 5193 7232 9225
0519 1670 2695 3709 5196 7409 9338
0542 1671 2737 3747 5229 7526 9375
0694 1683 2776 3791 5615 7541 9426
0741 1713 2821 3847 5702 7805 9643
0757 1797 3039 3848 5789 8021 9733
0846 1835 3056 3870 5817 8065
0901 1840 3059 3963 6280 8095
0929 2164 3107 4012 6519 8181
0985 2195 3125 4135 6635 8201
1113 2257 3126 4204 6697 8403

DAY - MANI SERIES Dr No:52
1st Prize Rs.50000/- 788244
2nd Prize Rs.7000/- 73329
3rd Prize Rs.3500/-
19248 26079 31250 33175 38322
54329 71272 75970 83530 97261
4th Prize Rs.200/-
1197 2407 2424 3255 4397 5171 6173
6276 6281 7713
5th Prize Rs.100/-
1008 3284 5403 5433 5884 7551 7704
8311 8965 9917
6th Prize Rs.50/-
0006 2216 3636 5017 6087 7423 9087
0030 2231 3690 5044 6206 7545 9375
0469 2262 3815 5119 6285 7727 9377
0489 2406 3840 5151 6415 7807 9490
0537 2796 4133 5229 6450 7906 9504
0671 2805 4291 5263 6628 8069 9528
0770 2817 4509 5281 6653 8168 9768
0839 2830 4573 5512 6672 8226 9792
0913 2920 4826 5534 6713 8252 9843
1013 2957 4842 5540 6754 8328 9866
1112 3090 4904 5652 6789 8358
1351 3091 4913 5718 6933 8540
1419 3155 4922 5853 6957 8555
1691 3248 4944 5866 7043 8714
2133 3507 4988 5934 7173 8891

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:28/06/23

DAY - KUMARAN SERIES Dr No:193
1st Prize Rs.50000/- 243438
2nd Prize Rs.7000/- 25173
3rd Prize Rs.3500/-
20754 36011 39000 49456 58317
58512 81918 85443 88991 93882
4th Prize Rs.200/-
0016 3659 3740 5637 6464 8240 9019
9368 9513 9862
5th Prize Rs.100/-
0508 0859 1919 3839 4274 4545 6195
6209 7074 9818
6th Prize Rs.50/-
0087 1537 2783 4549 6639 8199 9021
0274 1578 2930 5086 6685 8347 9143
0357 1625 2942 5242 6686 8436 9151
0359 1650 3393 5318 6717 8483 9271
0370 1714 3426 5467 6790 8514 9283
0382 1884 3530 5510 7060 8524 9323
0413 1944 3727 5677 7113 8709 9339
0545 2010 3785 5745 7216 8795 9510
0553 2202 3957 5852 7334 8796 9721
0685 2212 4149 5986 7404 8832 9996
0687 2278 4157 6259 7457 8862
0706 2282 4175 6261 7700 8864
1077 2425 4384 6316 7709 8937
1176 2647 4486 6578 7820 8944
1462 2747 4489 6626 7881 8968

DAY - VISHNU SERIES Dr No:193
1st Prize Rs.50000/- 836475
2nd Prize Rs.7000/- 53769
3rd Prize Rs.3500/-
01535 02866 20181 20584 27741
40789 47905 67902 76249 82330
4th Prize Rs.200/-
0354 0486 0726 2782 3092 4605 4995
6493 6745 8966
5th Prize Rs.100/-
0099 0418 0629 4919 6404 7571 7722
7874 8986 9545
6th Prize Rs.50/-
0114 1793 2943 4741 6272 7895 8964
0202 1846 2946 4818 6488 7916 9141
0319 1924 3129 4894 6625 7974 9247
0386 1976 3137 5006 6637 8036 9289
0582 2010 3221 5056 6659 8148 9320
0607 2223 3421 5061 6744 8365 9324
0695 2287 3710 5062 6819 8595 9403
0708 2589 3997 5091 6933 8688 9425
0863 2642 4002 5833 6949 8723 9512
1035 2647 4094 5864 7314 8737 9760
1211 2681 4115 6044 7342 8833
1212 2683 4248 6045 7555 8838
1344 2815 4343 6186 7563 8881
1363 2853 4648 6224 7788 8909
1391 2855 4673 6254 7815 8941

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:28/06/23

SWARNALAXMI SERIES Dr No:193
1st Prize Rs.50000/- 436143
2nd Prize Rs.7000/- 69934
3rd Prize Rs.3500/-
14488 25517 36604 47339 58252
69442 71720 82184 82707 93656
4th Prize Rs.200/-
0431 0780 1816 2158 2684 3965 4001
5664 6232 8555
5th Prize Rs.100/-
0751 1484 1753 3605 3639 4414 7195
7975 9022 9258
6th Prize Rs.50/-
0320 1215 3339 4743 6567 7663 8903
0446 1227 3545 4754 6638 7683 8983
0456 1242 3556 4888 6639 7794 9002
0470 1376 3567 4924 6762 7982 9193
0484 1547 3645 5022 6773 7996 9244
0643 1662 3898 5405 6856 7997 9269
0662 2085 3935 5451 6946 8010 9335
0785 2096 3939 5504 6955 8073 9489
0806 2591 4134 5777 7053 8151 9500
0835 2628 4243 5779 7147 8328 9821
0875 2713 4345 5831 7219 8357
1043 2787 4462 5857 7265 8612
1148 2861 4598 6004 7350 8618
1171 3001 4691 6178 7404 8810
1209 3076 4727 6445 7592 8894

DAY - LION SERIES Dr No:52
1st Prize Rs.50000/- 135519
2nd Prize Rs.7000/- 92516
3rd Prize Rs.3500/-
13720 24689 35337 35873 46654
46895 57979 68489 79620 81397
4th Prize Rs.200/-
1981 1987 3908 4082 4338 4868 6328
6643 7412 8785
5th Prize Rs.100/-
2176 2626 3212 5440 5585 7186 8120
8197 8451 9538
6th Prize Rs.50/-
0241 1550 3114 4408 6073 7756 8896
0308 1587 3158 4479 6090 7866 9026
0421 1614 3370 4488 6174 7896 9140
0577 1637 3372 4599 6175 7991 9160
0636 1719 3422 4782 6276 8178 9441
0664 1725 3435 4919 6299 8267 9600
0827 2084 3441 5290 6382 8292 9651
0855 2163 3442 5348 6506 8412 9706
0999 2504 3527 5404 6565 8443 9707
1048 2535 3569 5436 6682 8502 9745
1118 2561 3670 5506 6715 8507
1135 2576 3970 5629 6975 8663
1427 2622 4170 5745 7117 8692
1497 2906 4346 5999 7271 8752
1545 2907 4384 6032 7435 8769

# ఉస్మానియా పరిస్థితి ఆందోళనకరం

## గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్28:** శతాబ్దాల చరిత్ర కలిగిన ఉస్మానియా ఆసుపత్రి దుస్థితి చూస్తే ఆందోళన కలుగుతోందంటూ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి సంబంధించి... సర్కారుగతంలో ఇచ్చిన హామీలను నిలుపుకోవాలని కోరుతూ జస్టిస్ ఫర్ ఓజిహెచ్ పేరుతో చేసిన ఓ పోస్టును గవర్నర్ రీ పోస్టు చేశారు. జస్టిస్ ఫర్ ఓజిహెచ్ పోస్టులో ఆసుపత్రిలో రోగుల ఇబ్బందులకు సంబంధించిన ఫోటోలు ఉండటం గమనార్హం. ఈ ఫోటోల్లో బెడ్లు చినిగిపోయి కనిపించాయి. రోగుల ఆసుపత్రులో గదులు లేక బయటే పడుకున్న దృశ్యాలు ఉన్నాయి. కొందరైతే నేల మీద పడుకుని చికిత్స చేయించుకుంటున్నారు. పడకలు ఓ మూలన చెత్తలా పడేసి ఉన్నాయి. ఈ ఫోటోలతో పాటు ఆసుపత్రి కొత్త భవన నిర్మాణానికి సంబంధించి జాయింట్ అసోసియేషన్ విడుదలచేసిన లేఖకు సంబంధించిన ఫోటోలు కూడా ఉన్నాయి.ఈ అంశంపై స్పందించిన గవర్నర్ తమిళిసై..ఎంతో మందికి అత్యంత మెరుగైన వైద్య సేవలు అందించిన చరిత్ర ఉస్మానియా ఆసుపత్రికి ఉందని... కానీ ప్రస్తుతం ఈ ఆసుపత్రి అత్యంత దుస్థితిని ఎదుర్కొంటోం దని ఆవేదన వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా ప్రభు త్వం. ఇచ్చిన మాట ప్రకారం ఉస్మానియా ఆసుపత్రికి నూతన భవన నిర్మాణం చేపట్టాలని ఆకాంక్షించారు.

# గవర్నర్ వ్యాఖ్యల్లో రాజకీయం : హరీశ్‌రావు కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్28:** ఉస్మానియా ఆసుపత్రిపై గవర్నర్ వ్యాఖ్యలను వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఖండించారు. గవర్నర్ తమిళిసై బిజెపి ప్రతినిధిలా మాట్లాడుతున్నారంటూ ధ్వజమెత్తారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఎన్నో అద్భుత కార్యక్రమాలు చేపడు తున్నా ఒక్కసారి మెచ్చుకోని గవర్నర్... ఇప్పుడు ప్రభుత్వంపై అనవసరంగా బురదజల్లే ప్రయత్నం చేస్తు న్నారంటూ మండిపడ్డారు. ఉస్మానియా ఆసుపత్రి నూతన భవనం నిర్మించాలని సర్కారు భావించినప్ప టికీ...కొందరు కోర్టులో కేసు వేసి అడ్డుకున్నారని వ్యాఖ్యానించారు. వైద్య రంగానికి సంబంధించి కేంద్రం నుంచి ఎన్నో అవార్డులు అందుకున్నామని మంత్రి తెలిపారు. తమ పాలనలో చెడు మాత్రమే గవర్నర్ చూస్తారా? మాట్లాడుతారా? అని ప్రశ్నించారు. గవర్నర్ తమిళిసై వ్యాఖ్యల్లో రాజకీయం స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు.కంటి వెలుగు లాంటి కార్యక్రమాన్ని మెచ్చుకు నేందుకు గవర్నర్‌కు మనసు రాలేదని ఆరోపించారు.

నిమ్స్‌లో బెడ్స్ పెంపుపై ఆమె ఒక్క ట్వీట్ కూడా ఎందుకు చేయలేదు? అని నిలదీశారు. మాతా శిశుమరణాలు తగ్గించడంలో రాష్ట్రం అగ్రభాగాన ఉందని నీతి ఆయోగ్ చెబితే గవర్నర్‌కు అది కనిపిం చలేదంటూ విమర్శించారు. మంచి కనబడదు...వినబడదు అనే రీతిలో తమిళిసై వ్యవహారశైలి ఉందని మంత్రి మండిపడ్డారు. రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న గవర్నర్ తమిళిసై... బిజెపి అధికార ప్రతినిధిలా మాట్లాడటం దురదృష్టకరమని హరీశ్‌రావు ఆరోపించారు.



# అసెంబ్లీ హాల్‌లో పివి నరసింహారావుకు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్28:** మాజీ ప్రధాని దివంగత నేత పీవీ నరిసంహారావు 102 జయంతి సందర్భంగా అసెంబ్లీ హాల్‌లో ఘనంగా జయంతి వేడుకలు జరిగాయి. పీవీ నరసింహారావు చిత్ర పటానికి ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు నివాళులు అర్పించారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్,ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్,మండలి విప్ ఎంఎస్ ప్రభాకర్, ఎమ్మెల్సీలు ఎల్.రమణ,సురభి వాణిదేవి, బోగ్గారపు దయానంద్, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగాధర్ గౌడ్, రమేశ్‌రెడ్డి, లెజిస్లేచర్ సెక్రటరీ నర్సింహాచారులు,ఇత ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండా ప్రకాశ్ మాట్లాడుతూ దేశంలో అనేక సంస్కరణలు తెచ్చిన గొప్ప ప్రధాని పీవీ నరిసంహారావు అని పేర్కొన్నారు. పీవీ నరసింహారావు తన ఆలోచన విధానంతో దేశానికి మార్గాన్ని చూపారు. పీవీ చూపిన ఆర్థిక సంస్కరణలు ఇప్పటికి దేశంలో అమలు అవుతున్నాయన్నారు.

# నేడు బక్రీద్..రాష్ట్ర వ్యాప్తంగా బందోబస్తు

## అక్రమంగా జంతువుల తరలింపును అడ్డుకునేందుకు చెక్‌పోస్టుల ఏర్పాటు



**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించే బక్రీద్ పండగ గురువారం జరగనుంది. ఈ నేపథ్యంలో జంట నగరాలు, శివారు ప్రాం తాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్నిచోట్ల భారీ బందోబస్తు ఏర్పా టు చేశారు. బక్రీద్ అంటేనే జంతువుల విక్రయశాలలతో ఎక్కడ చూసినా సందడిగా వుండడం తెలిసిందే. జంతువుల విక్రయ కేంద్రాలలో దేశ విదేశాలకు చెందిన మేలు రకాలకు చెందిన లక్షలాది మేకలు, గొర్రెలు సందడి చేయసాగాయి, పాకిస్తాన్, ఇరాన్, ఇరాక్, ఆఫ్ఘ నిస్తాన్ ఇలా అనేక ఆసియా దేశాల నుంచి మేకలు, గొర్రెలు తరలి రావడం గమనార్హం. ఇక బక్రీద్ కోసం వారం పది రోజుల ముందుగానే రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ ఏర్పాటైన జంతువుల విక్రయ కేంద్రాల వద్ద అమ్మకందారులు, కొనుగోలుదారులతో పెద్ద సందడి నెలకొంది. ఇక జంతువుల విక్రయ కేంద్రాలకు తీసుకువచ్చే జంతు వులు ఆరోగ్యంగా వుంటేనే తేవాలని పోలీసులు, పౌర విభాగం అధికారులు చెబుతుండడంతో విక్రయదారులు ఈ విషయంలో జాగ్రత్తగా వుండసాగారు. అనారోగ్యంతో వున్న జం తువులను విక్రయదారులు తేవడం లేదు. ఇక అక్రమంగా జంతువులను తరలించడాన్ని అడ్డుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో చెక్‌పోస్టులను పోలీసు శాఖ ఏర్పాటు చేసింది. జంట నగరాలు, శివారు ప్రాంతాలలో ఈ చెక్‌పోస్టులు ఎక్కువగా వుండడం విశేషం. జంట నగరాలు, శివారు ప్రాంతాలకు దారితీసే అవుటర్ రింగు రోడ్డుతో పాటు ఇతర రహదారులపై ప్రతీ పోలీసు స్టేషన్ పరిధిలో కనీసం నాలుగైదు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ప్రతీ చెక్ పోస్టు వద్ద ఐదారుగురు పోలీసులు 24 గంటల పాటు విధుల్లో వుండసాగారు.ఇక బక్రీద్‌లో ఆవులతో పాటు ఒంటెలను వధించడంపై నిషేధం వుండడంతో ఈ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరిం చసాగారు. కాగా గురువారం నాడు బక్రీద్ పండగ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రార్థనా స్థలాలలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇదే సమయంలో ప్రార్థనల సమ యంలో హైదరాబాద్ సహా అనేకచోట్ల ట్రా ఫిక్ ఆంక్షలు విధించారు.

**జంతువుల వ్యర్థాలను వెంటనే తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు:** ఇదిలావుండగా బక్రీద్ పండగ వేళ జంతువుల వ్యర్థాలు వేలాది టన్నులు వుంటుండడం తెలిసిందే. ప్రతీయేటా బక్రీద్ నాడు జంతువుల వ్యర్థాలను ఆయా ప్రాంతాలలో పౌర విభాగం అధికారులు ప్రత్యేక వాహనా లలో డంపింగ్ యార్డులకు తరలిస్తుంటారు. ఈసారి కూడా ఇదే విధంగా ఏర్పాట్లు చేశారు. బక్రీద్ పండగ సందర్భంగా ఆయా ప్రాంతాలలో జంతువులవ్యర్థాలను వెంటనే తొల గించి, శానిటైజేషన్ చేయాలని అధికారులు ఆదేశించారు.

# కార్పొరేట్ కార్యాలయాలకు దీటుగా పోలీసు భవనాల నిర్మాణం

## తెలంగాణ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి వెల్లడి

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పోలీసు శాఖకు చెందిన భవనాల నిర్మాణం కోసం 704.50 కోట్ల రూపాయలు వెచ్చించినట్లు పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా తెలిపారు. పోలీసు శాఖ భవనాలు కార్పొరేట్ కార్యాలయాలకు ధీటుగా రూపుదిద్దుకున్నాయని ఆయన తెలిపారు. బుధవారం నాడు డిజిపి కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో పోలీసు కార్యాలయా లు అధునా తనంగా నిర్మాణం జరిగాయని అన్నారు. ఇందుకోసం ఒక్కో భవనం కోసం 38.50 కోట్ల రూపాయలను ఖర్చు చేశామని ఆయన తెలిపారు. ఇదే సమయం లో 90 పోలీసు స్టేషన్లలో ఫ్రంట్ ఆఫీస్ నిర్మాణం పనులు చేబట్టగా ఇందులో 78 పనులు పూర్తయినట్లు మిగతావి తుదిదశలో వున్నాయని ఆయన వెల్లడించారు. ప్రతీ మండలానికి ఒక పోలీసు స్టేషన్ వుండాలన్న సర్కారు నిర్ణయానికి అనుగుణంగా కొత్తగా 137 పోలీసు స్టేషన్లకు భవనాలం నిర్మాణం చేబట్టామని, ఇందులో 109 పూ ర్తవగా మిగతావి తుదిదశలో వున్నాయని ఆయన తెలిపారు. వీటిలో పట్టణ పోలీసు స్టేషన్ భవన నిర్మాణా నికి 4.25 కోట్ల రూపాయలు, గ్రామీణ ప్రాంతాల పోలీసు స్టేషన్‌ల భవనాలకు 2.70 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని దామోదర్ గుప్తా తెలిపారు. హైదరాబాద్ వరకు వస్తే ఇక్కడ 67 కొత్త భవనాల నిర్మాణం కోసం 175.68 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని, ఇదే సమయంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో ప్రత్యేక డిజైన్లలో నిర్మాణం చేబడుతున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పోలీసు భవనాల నిర్మాణం ఒక విజన్‌లా సాగుతోందని, ఈ తరహా నిర్మాణాలు దేశంలో ఎక్కడా లేవని ఆయన తెలిపారు. పోలీసు స్టేషన్ల భవనాలలో అ త్యాధునిక వసతులతో పాటు అన్ని సౌకర్యాలు వున్నాయని ఆయన వెల్లడించారు.పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ కేవలం పోలీసు శాఖ పనులే కాకుండా ఇతర సర్కారీ విభాగాల పనులను కూడా చేబడుతోందని ఆయన తెలిపారు. తమ విభాగం చేబడుతున్న పనుల్లో, నాణ్యతలో ఎక్కడా రాజీ వుండదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఎండి రాజీవ్ రతన్ కూడా పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా. చిత్రంలో సంస్థ ఎండి రాజీవ్ రతన్

# క్లిష్ట సమయంలో దేశాన్ని కాపాడిన తెలంగాణ ముద్దుబిడ్డ పివి: కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్28:** క్లిష్ట సమయంలో దేశాన్ని కాపాడిన తెలంగాణ ముద్దుబిడ్డ,పీవీ నర్సింహారావు అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. నాడు వారు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్థరణల ఫలాలే నేడు దేశ ప్రజల అనుభవంలోకి వచ్చాయని తెలిపారు. పూర్వ భారత ప్రధాని పీవి నరసింహారావు 102వ జయంతి(జూన్ 28) సందర్భంగా సిఎం కెసిఆర్ వారి సేవలను స్మరించుకున్నారు.స్థితప్రజ్ఞతతో భారతదేశాన్ని ప్రపంచ అగ్రదేశాల సరసన నిలిపేందుకు పునాది వేసిన దార్శినికుడు,తనదైన శైలిలో రాజనీతిని, పాలనా దక్షతను ప్రదర్శిస్తూ దేశానికి మౌనంగా మేలు చేసిన భారత ప్రధాని పీవి నర్సింహారావు అని సిఎం కొనియాడారు. పలు సంస్కరణలతో భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడిన ఘనత తెలంగాణ బిడ్డ పీవీ నర్సింహారావుకే దక్కుతుందని తెలిపారు. వారి సేవలను సమున్నతంగా గౌరవించుకునే బాధ్యత మన మీద ఉన్నదని,వారి గొప్పతనాన్ని గుర్తించుకునేందుకు వారి జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని సిఎం అన్నారు. ‘తెలంగాణ ఠీవి మన పీవీ’ అని సిఎం పునరుద్ఘాటించారు. వారి స్ఫూర్తితో దేశాభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని సిఎం స్పష్టం చేశారు.

# డిజిపిని కలిసిన కెఎ పాల్

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్ బుధవారం నాడు డిజిపి అంజనీ కుమార్‌ను కలిశారు. ఈ నెల 23వ తేదీన సదాశివ పేట్‌లో తనను హత్య చేసేందుకు కొందరు కుట్ర పన్నారని ఈ సంద ర్భంగా ఆయన డిజిపి ఫిర్యాదు చేశారు. దీని వెనుక అధికార పార్టీ గుండాలు వున్నారని, వారికి పోలీసులు సహకరించారని పాల్ ఆరోపించారు. దీనిపై విచా రించి, నిందితులపై చర్యలు తీసుకోవాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవ హరించిన పోలీసులపై క్రమ శిక్షణా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# టిఎస్‌పిఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమ్స్ ప్రాథమిక కీ విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్28:** టిఎస్‌పిఎస్సీ గ్రూప్1 అభ్యర్థులకు శుభవార్త. టిఎస్‌పిఎస్సీ గ్రూప్1 ప్రిలిమ్స్ ప్రాథమిక కీను టిఎస్‌పిఎస్సీ విడుదల చేసింది. అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లను వెబ్‌సైట్‌లో టిఎస్‌పిఎస్సీ ఉంచింది. జూలై నుంచి జూలై 5 వరకు ఆన్‌లైన్‌లో అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు టిఎస్‌పిఎస్సీ తెలిపింది. అభ్యర్థులు ఆంగ్లంలో మాత్రమే అభ్యంతరాలు తెలపాల్సి ఉంటుందని కమిషన్ చెప్పింది. అందుకే ఆన్‌లైన్‌లో అంగ్లంలో వచ్చిన అభ్యంత రాలను మాత్రమే స్వీకరించనున్నట్లు స్పష్టం చేసింది.

టిఎస్‌పిఎస్సీ వెబ్‌సైట్‌లో... గ్రూప్1 అభ్యర్థులకు సంబంధించిన ఓఎంఆర్ షీట్లను కమిషన్ ఉంచింది. 2,33,056 మంది అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లు వెబ్‌సైట్‌లో ఉంచినట్లు టిఎస్‌పిఎస్సీ తెలిపింది. ఈ ఓఎంఆర్ షీట్లు జూలై 27 వరకు వెబ్‌సైట్‌లో ఉంచనున్నట్లు పేర్కొంది.

టిఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజే కారణంగా గతేడాది అక్టోబర్ 16న జరగా ల్సిన గ్రూప్1 పరీక్ష... ఎట్టకేలకు ఈ ఏడాది జూన్ 11న టిఎస్‌పిఎస్సీ పక్బందీగా నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా 994 పరీక్షా కేంద్రాల్లో పరీక్షను నిర్వహించారు. మొత్తం 503 పోస్టులకు 3,80,202 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్
పంజాగుట్ట, హైదరాబాద్-500082
టెండర్ ప్రకటన
RC. నం. CIV/2023-24 తేది: 27.06.2023
NIMS, హైదరాబాద్-"2 లిఫ్ట్ ఏరియాకు సివిల్ పనులు, పల్మోనరీ వైద్య విభాగానికి సివిల్ పనులు, మురికి కాల్వ లైన్ పునరుద్ధరణ" కొరకు నమోదిత సంస్థలు/ కంట్రాక్టరులు/ఉత్పత్తిదారుల నుండి టెండర్లు కోరబడుతున్నవి. బిడ్డర్ https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవలసివున్నది మరియు వారి బిడ్స్ దాఖలు చేయవలెను. ఎటువంటి మార్పులైనా పై వెబ్‌సైట్‌లో ప్రకటించబడతాయి.
DIPR.No.853-DP/CL/Advt/1/2023-24 తేది: 28.06.2023 సం/-. మెడికల్ సూపరింటెండెంట్.



వార్త

పరాజయం పొందిన సైన్యానికుండే బాధల్లో సగం బాధలు విజేతలకు కూడా ఉంటాయి.

- అనామిక

# మాటల్లోనే గిరిజనాభివృద్ధి!

గిరిజన సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని, దేశ వ్యాప్తంగా యేటా వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని ఒకపక్క నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా మరొకపక్క కనీస వైద్యసదుపాయాలు లేక అర్ధాకలితో అల్లాడుతున్న లక్షలాదిమంది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతం. వైద్యసదుపాయం మాట అటుంచి గడుపు నిండా తిండిలేక, పౌష్టికాహారం లోపించి, భారత్‌లో లక్షలాదిమంది గిరిపుత్రులు రకరకాల వ్యాధులబారినపడుతున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా బాలలు రేచీకటి, గ్లోకోమా, క్యాటరాక్ విటమిన్ 'ఏ' లోపంతో కంటిచూపు మందగిస్తున్నదనేవార్తలు ఆవేదన కలిగిస్తున్నాయి. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే మూసుకుపోయి అంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు ఆ కుటుంబ పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. అవిద్య, అజ్ఞానం, మూఢత్వం, దారిద్ర్యం, ప్రకృతితోపాటు మానవుడి దోపిడీలతో గిరిజన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. ఆదివాసులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న కోట్లాది నిధుల్లో నాలుగోవంతు కూడా వారికి చేరడంలేదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా వారి కోసం ప్రత్యేకంగా సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలు ఏర్పాటు చేసినా ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. ఇప్పటికీ నడవడానికి కూడా సరైన బాటలు లేని గ్రామాలు ఎన్నోఉన్నాయి. వేదికలెక్కి ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా ఓట్ల కోసం పాకులాడుతున్నారే తప్ప చిత్తశుద్ధి కన్పించడం లేదనే ఆరోపణలు కొట్టివేయలేం. ఎండాకాలంపోయి వర్షాకాలం ఆరంభ మయ్యే సమయంలో పాతనీరు, కొత్తనీరు కలయికతోపాటు వాతావరణంలో వచ్చేమార్పుల వల్ల డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు విజృంభించడం వందలాది మంది అసువులు బాయడం యేటా సర్వసాధారణమైపోయింది. ఇటీవల కరోనా తర్వాత ఆరోగ్యపరంగా పరిస్థితులు మరింత విషమించాయి. కరోనాకు గురై బయటపడిన ఆ ప్రభావం నుండి ఇప్పటికీ కోలుకోలేని వేలాది మంది గిరిజనుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. ఇతర విష యాలు ఎలావున్నా ఆదివాసుల విషయంలో వైద్యసేవ లను నిర్లక్ష్యం చేయడం ఏమాత్రం క్షమార్హంకాదు. వైద్యం, విద్య విషయాల్లో ప్రత్యేక శ్రద్ధవహించి వారికి కేటాయించిన నిధులు వారికే అందేలా చూడడంలో ఇప్పటికీ ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. వాస్తవంగా చూస్తే 1970లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి సాంఘిక సంక్షేమశాఖ నుంచి విడదీసి ప్రత్యేకంగా గిరిజన సంక్షేమ శాఖను ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కొట్నాక భీమ్‌రావ్‌ను తొలి గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా నియమించారు. ఆయన మంత్రిగా బాధ్యతలు చేపట్టగానే ఎంతోకాలంగా మూలన పడి ఉన్న హైమండస్ నివేదికలోని సిఫార్సులను అమలు చేసేందుకు నడుం బిగించారు. ఆనాడే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏలు అభివృద్ధి చేశారు. గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలు ప్రారంభించారు. భవనాలునిర్మించారు. డాక్టర్లను కిందిస్థాయి ఉద్యోగులను కూడా నియమించారు.కానీ వారిని అక్కడికి పంపడంలో విఫలమవుతున్నారు. దీనికితోడు సరఫరా అవుతున్న మందులు నాసిరకం కావడంతో రోగాలు తగ్గక విశ్వాసం సన్నగిల్లి గిరిజనులు నాటు వైద్యంవైపే మొగ్గుచూపుతున్నారు. పసర్లు, వేర్లతో వచ్చీరాని వైద్యం చేసుకొని ఆరోగ్యాన్ని పాడుచేసుకొని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. భారత రాష్ట్రపతిగా గిరిజన తెగకు చెందిన ద్రౌపదిముర్ము బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశవ్యాప్తంగా వారి సమస్యలపై చర్చ జరుగు తున్నది. భారత్‌లో దాదాపు ఏడు వందలకుపైగా గిరిజన తెగలు ఉన్నట్లు 2011జనాభా లెక్కల ప్రకారం దేశంలోని పదకొండు కోట్ల మందికిపైగా గిరిజనులు ఉన్నారు. ఆదివాసుల ఆరోగ్యపరిస్థితిని అధ్యయనం చేయడానికికేంద్రం తొమ్మిదేళ్ల క్రితం గ్రామీణ ఆరోగ్యరంగం నిపుణులు డాక్టర్ అభయ్ బంగ్ నేతృత్వంలో ఒక కమిటీని నియమించారు. ఆ కమిటీ దేశ వ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో పర్యటించి 2018లో ఒక నివేదికను సమర్పించింది. మలేరియా కేసుల్లో 30శాతం ఆదివాసుల ప్రాంతాల్లోనే వెలుగు చూస్తున్నాయని ప్రతి నలుగురు గిరిజనుల్లో ఒకరు అధిక రక్తపోటుతో బాధ పడుతున్నారని వెల్లడించింది. పొగాకును ఎక్కువగా వినియోగించడం వల్ల క్షయవ్యాధి బారినపడుతున్న విషయాన్ని కూడా ఆ నివేదిక బయట పెట్టింది. 2022 లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ సెప్టెంబరు నెలను 'పోషణ్ మాసం'గా ప్రకటించారు. దేశవ్యాప్తంగా పౌష్టికాహార లోపంపై జరుగుతున్న పోరాటంలో ప్రజలంతా పాలుపంచుకోవా లని పిలుపు నిచ్చారు. అయినా అది గిరిజన ప్రాంతాల్లో పెద్దగా అమలుకు నోచుకోలేదనే చెప్పొచ్చు. అన్ని ప్రాంతాల్లో నాణ్యమైన ప్రాథమిక ఆరోగ్య సేవలను అందించడమేకాక గిరిజన ప్రాంతాల్లో మలేరియా నియంత్రణ, పోషకాహార లోపం, కుటుంబ నియంత్రణ, ఆరోగ్య సమస్యలు లాంటి వాటిపై అవగాహన పెంపు తదితర ఎన్నో సూచనలను అభయ్ బంగ్ కమిటీ ప్రతిపాదించింది. ఐదేళ్లు కావస్తున్నా అవి త్రికరణ శుద్ధిగా అమలు చేసే ప్రయత్నం చేయకపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా ఎత్తులు, పైఎత్తులు, వ్యూహాలు ప్రతివ్యూహాలు మాని రాజకీయాలకు అతీతంగా వారికి అభ్యున్నతికి పాటుపడాలి. ముఖ్యంగా విద్య,వైద్యం వంటి కనీస సదుపాయాలను అందించాల్సిన బాధ్యత నేతలపై ఉంది. దీనిని విస్మరిస్తే చరిత్ర క్షమించదు.

దేనిని విశ్వసించాలి, దేనిని కోరాలి, దేనిని విధిగా నిర్వహించాలన్న మూడు విషయాలను ముక్తి సాధకుడు ముఖ్యంగా తెలుసుకోవాలి.



థామస్ ఆక్వినాస్

ఇద్దరితో గాని, ముగ్గురితో గాని యదార్థాన్ని గురించి ధైర్యంగా చెప్పలేనివారు బానిసల వంటివారు.



లోవెల్

## ప్రజావాక్కు



### మణిపూర్ సమస్య తీరేదెప్పుడు?

**మణిపూర్‌లో** నిత్యావసరాల ధరలుఆకాశాన్ని అంటడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. దేశమంతటా ఉన్న ఎండలకుతోడు అక్కడ అల్లర్లవల్ల ప్రజలు వీధుల్లోకిరాలేక, ఇళ్లల్లో ఉండలేక మాడిపోతున్నారు. నిత్యావసరాల ధరలు ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయి. గ్యాస్ సిలిండర్, పెట్రోల్, కూరగాయలు, మాంసం, చేపల ధరలు ఆకాశానంటుతున్నాయి. జరుగుతున్న ఘటనలు చూస్తుంటే అసలు మణిపూర్‌లో ప్రజా ప్రభుత్వం ఉందా అన్న ప్రశ్న ఇప్పుడు తలెత్తుతోంది. ఆందోళనకారులను చర్చలకు పిలిచి సముదాయించే ప్రయత్నం జరగడం లేదు. వారికి నచ్చచెప్పేందుకు స్థానిక నాయకత్వం ముందుకు రావడంలేదు.కుకీలకు సాయంగా నాగా తీవ్రవాదులు కూడా ఆందోళనల్లోపాల్గొంటున్నాయి.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తేనే ఈ పరిస్థితులు అదుపులోకి వస్తాయి. ముఖ్యంగా నిత్యావసర వస్తువులను కేంద్రం ఇతర ప్రాంతాల నుంచి మణిపూర్‌కి తరలించిస్థానికులకు అందుబాటులో ఉంచితే కొంతైనా ఉపశమనం లభిస్తుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### నైతిక విలువలు పతనం

**చంద్రబాబునాయుడు** వాజ్‌పేయి,నరేంద్రమోడీలతో స్నేహంగా ఉండటం వల్ల ఎన్నికలలో గెలిచి రెండుసార్లు ముఖ్యమంత్రి కాగలిగారు. ప్రత్యేకహోదా ఇవ్వలేదనే కారణంతో బిజెపితో తెగతెంపులుచేసుకున్నారు.నరేంద్రమోడీని నోటికొచ్చినట్లు తిట్టిపోశారు. తరువాత కాంగ్రెస్‌తో చేతులు కలిపారు. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందడంతో కొంతకాలంపాటు మౌనంగా ఉండిపోయారు. ఈ మధ్య నరేంద్రమోడీని పల్లెత్తుమాట అనటంలేదు.సందర్భం వచ్చినప్పుడల్లా పొగుడుతున్నారు. ఇలాంటిపనులవల్లనే చంద్రబాబుకు అవకాశవాదిఅని పేరు వచ్చింది.

-మిథునం, హైదరాబాద్

### ఖాళీపోస్టుల భర్తీ ఎప్పుడు?

**తెలంగాణలో** కొలువులు పుష్కలం, వందలాది పోస్టులకు నాలుగు నోటిఫికేషన్‌లు అని పతాక శీర్షికలో వార్త వెలువడింది. సంతోషమే. కొంచెం ఆలోచన చేస్తే ఇప్పుడున్న ప్రభుత్వ సిబ్బంది మొత్తానికి నెల మొదటి రోజు వేతనం చెల్లించే స్తోమత ప్రభుత్వం ఎప్పుడో కోల్పోయింది. ప్రతిపక్షాలుసైతం ఈపోస్టులు ఎప్పటినుంచిఖాళీగా ఉన్నాయో తెల్పమని అడిగే విజ్ఞత వారి మేధస్సుకు అందడం లేదు. పదవీ విరమణ తాలూకు పైకం చెల్లించే స్తోమత లేకనే విరమణ వయసును ప్రభుత్వం పెంచేసింది.

-వి.ఆర్.ఆర్.ఎ.రాజు, హైదరాబాద్

### ప్రజల సొమ్ము దుర్వినియోగం!

**జగనన్న** సురక్ష పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మరో భ్రమల కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎప్పుడో నాలుగుసంవత్సరాల నాడు రాష్ట్ర అసెంబ్లీలో మహిళల రక్షణ కోసం దిశ బిల్లు తీసుకువచ్చారు.అప్పుడు తామేదో పెద్దఘనకార్యం చేసినట్టు ఊదరగొట్టారు. ఆ బిల్లు ఇంతవరకు చట్టరూపం దాల్చలేదు. ఇలా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఏదో ఒక కార్యక్రమం తీసుకోవడం,పత్రికల్లో భారీ ప్రకటనలు, ముఖ్యమంత్రిని ఒక గాంధీ మహాత్మునిగా, అంబేద్కర్‌గానో మంత్రులు కీర్తించే భజన కార్యక్రమంపకడ్బందీగా కొనసాగిస్తున్నారు. సన్నబియ్యం, నాడు-నేడు,ఫ్యామిలీ డాక్టర్,జగనన్నకు చెబుదాం ఇలా చెప్పుకుంటూ పోతే పెద్దగ్రంథమే అవుతుంది.వాస్తవానికి గ్రామసచివాలయాల నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు అందుతున్న ఫిర్యాదుల్లో నామమాత్రంగా కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### నాయకత్వం అంటే..

**ఇతరుల** బాధ్యతను తనమీద వేసుకుని నడిపించే వాడే నాయకుడు. అటువంటినాయకుడు ఎందరికో మార్గదర్శకుడవుతాడు. నేడు నాయకత్వ లక్షణాలు ఏ మాత్రం లేనిచాలా మంది నాయకులుగా చెలామణి అవుతున్నారు. సమస్యలు ఎదురవగానే ఆవేశంతో ఊగిపోయే వారు నాయకులు కాలేరు. నాయకుడికి ఆత్మనిగ్రహం అవసరం. పదవి,హోదా కావాలి.బరువు, బాధ్యతలు వద్దు అనేవారు నాయకులు కాలేరు. ఇది దిగజారుడు నాయకత్వానికి నిదర్శనం అని చెప్పవచ్చు. ఇలాంటి నాయకులు కాదు మనకి కావాల్సింది. భిన్నంగా ఆలోచిస్తూ, మంచి ప్రవర్తన కలిగి హుందాగా ప్రదర్శించగలిగిన నాయకత్వం అవసరం.ఆలోచనల్లో దార్శనీకతమాటల్లో సూటిదనం, నిర్ణయాల్లో పరిపక్వత, చర్చల్లో మేధావితనం వంటి లక్షణాలు ఉన్న వ్యక్తి విలక్షణ నాయకుడవుతాడు. నిస్వార్థ సేవతో అసమాన ప్రతిభ కనబరిచి మంచి నాయకునిగా గుర్తింపు పొందుతాడు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### హింసావాదం పనికిరాదు

**ఇటీవల** కాలంలో మనదేశంలో హింసావాదం పెరిగిపోతుంది.దీనికి కారణం చలన చిత్రాలు యూట్యూబ్‌లు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన కొన్ని హత్యలు భయంకరంగా ఉన్నాయి.ఒక యువతిని చంపిముక్కలు ముక్కలుగా నరికి అక్కడక్కడ వెదజల్లడం, శవాలను నరికి ఫ్రిజ్‌ల్లో ఉంచడం ఇటువంటి నేరాలు చూస్తుంటే మనం ఎక్కడ ఉన్నాం. ఇండియాలోనా లేక విదేశాలలోనా?మనదేశంలో హింసావాదం మంచిదికాదు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అధ్యాపకుల కొరతను అధిగమించలేరా?

**విద్యారంగం నిధుల కొరతతో సతమతం అవుతున్నది. ఉన్నత విద్య కోసం 2023 బడ్జెట్లో కేటాయించింది 3,001 కోట్లు మాత్రమే. అంటే మొత్తం బడ్జెట్లో ఒక శాతం మాత్రమే. ఇది యూనివర్సిటీల నిర్వహణా ఖర్చులకు ఎంతమాత్రం సరిపోదు. సంపన్న రాష్ట్రంగా దేశంలోనే నెంబర్‌వన్‌గా చెప్పుకునే తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు 10 శాతం కూడా దాటకపోవడం శోచనీ యం. మొత్తంమీద పాఠశాల విద్యలో 20శాతం, ఇంటర్ విద్యలో 55శాతం, ఉన్నతవిద్యలో 60శాతం పోస్టులు ఖాళీగా ఉంచడంతో చదువులు,పరిశోధన, సక్రమంగా, సజావుగా సాగడంలేదు. కార్పొరేట్ అనుకూల విద్యావిధానాలు అవలంబించడం వల్ల ప్రభుత్వ విద్యాసంస్థలు సహజంగానే తమ ఉనికిని కోల్పోతున్నాయి. ఫలి తంగా నేడు విద్యారంగం అంగడి సరుకుగా మారింది. దానితో కొనగలిగిన వాడికే విద్య అందుబాటులో ఉంటుంది. పేదలకు ఉన్నత విద్య అందని ద్రాక్షగా మిగిలే ప్రమాదం పొంచి ఉంది.**

**డాక్టర్ కోలావాలం రామ్‌కిశోర్**

రాష్ట్రంలో ఈసారి పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్‌తోపాటు నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్ కూడా అందచేయాలన్న ప్రభుత్వ నిర్ణయం అమలుకు ముమ్మర కసరత్తు జరుగుతుంది. ఇందుకోసం ఇప్పటికే ఓ ప్రణాళికను రూపొందించిన అధికారులు 200 పేజీల నాణ్యమైన నోట్ బుక్స్, వర్క్‌బుక్స్‌ను సిద్ధం చేస్తున్నారు. గోల్కొండ బ్రాండ్‌తో కూడిన ఈ పుస్తకాలు 'మన ఊరు- మనబడి' 'థీం' అట్టలను కలిగి ఉంటాయి. ప్రాథమిక తరగతుల్లోని 11.27 లక్షల మంది విద్యార్థులకు మూడు చొప్పున మొత్తం 33.82 లక్షల వరకు బుక్స్ ఇచ్చేందుకు ప్రభుత్వం రూ.34.70 కోట్లు వెచ్చించింది. ఆరు నుంచి ఇంటర్ వరకు అభ్యసిస్తున్న 12.39 లక్షల మంది విద్యార్థులకు అవసరాన్నిబట్టి ఆరు నుంచి పన్నెండు చొప్పున 1.17 కోట్ల నోట్‌బుక్స్‌ను పంపిణీ చేసేందుకు రూ.56.24 కోట్లు ఖర్చు చేయనున్నది. జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలతోపాటు కేజీ బివిలు, మోడల్ స్కూళ్లు, అర్బన్ రెసిడెన్షియల్ సెంటర్లు, తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు అందచేయనున్న ఈపుస్తకాలను తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేట్ ద్వారా సేకరిస్తున్నారు. రాష్ట్రంలో విద్యార్థులు తొలిసారిగా ఉచితంగా నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్ ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలను దృష్టిలోఉంచుకొని ఈనిర్ణయాన్ని ప్రభుత్వంఅమలు పరుస్తుంది. ఇందుకోసం మొత్తం 90.94 కోట్లు ఖర్చుచేస్తున్నారు. దీంతో అడ్మిషన్లు పెరుగుతాయని విద్యాశాఖ మంత్రి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం దశాబ్ది ఉత్సవాల సందర్భంగా 'టీశాట్' మరో ముందడుగు వేసింది. తన సేవలను విశ్వవిద్యాలయాలకు విస్తరించాలని నిర్ణయించింది. ఇప్పటికే పాఠశాల, కళాశాల, సాంకేతిక వృత్తి నైపుణ్యం విద్యలకు సంబంధించిన పాఠ్యాంశాలను టీశాట్ ప్రసారం చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా యూనివర్సిటీ పాఠ్యాంశాల ప్రసారానికి సిద్ధమైంది. ఈ మేరకు టీశాట్ రాష్ట్రంలోని కాకతీయ యూనివర్సిటీ మీడియా ప్రొడక్షన్ సెంటర్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా కాకతీయ యూనివర్సిటీ పాఠ్యాంశాల వీడియోలను టీశాట్ నెట్‌వర్క్ ఛానళ్ల విద్యారంగ నిపుణులతో ప్రసారం చేయనున్నారు. దీని ద్వారా కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని 473 అనుబంధ కళాశాలలకు చెందిన సుమారు 1,00,835 యూజీ, 16,190 పిజీ కోర్సుల విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. అలాగే ఉస్మానియా పరిధిలోని 720 అనుబంధ కళాశాలలకు చెందిన సుమారు నాలుగు లక్షల మంది విద్యార్థులకు పాఠ్యాంశాలు అందిస్తామని తెలంగాణ విద్యాశాఖ మంత్రి తెలిపారు. ఏ నాగరిక సమాజమైనా సమగ్రమైన, నిరంతర అభివృద్ధి సాధించాలి అంటే ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలి.తద్వారా సామాజిక అవసరాలు నెరవేరుతాయి. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు తెలంగాణ ప్రాంతంలో విద్యపై వివక్షత చూపించారు. రాష్ట్రాన్ని అనేక పోరాటాల తరువాత సాధించుకుంటే విద్యా ఉపాధి రంగాలలో సత్వర అభివృద్ధి సాధించుకోవచ్చని ఉద్యమ కాలంలో ప్రజలు ఆకాంక్షించారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత కూడా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. ఉద్యమ సమయంలో కేజీ టూ పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తామని పలు వేదికలపై ఉపన్యాసాలతో కెసిఆర్ చెప్పారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని ప్రమాణం కూడా చేశారు. రాష్ట్రాన్ని సాధిస్తే నిర్జీవమైన ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా తీర్చిదిద్దుతానని, సామాజికంగా కుల, మత, ఆర్థిక అంతరాలు లేని 'కామన్ స్కూల్' విధానాన్ని అమలు చేస్తానని ప్రకటించాడు. రాష్ట్రంలో ప్రతి జిల్లాకు ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని కూడా ప్రకటించాడు. విద్యారంగంలోని అన్ని ఖాళీలను



లెక్కతీసి ఎప్పటికప్పుడు శాశ్వత పద్ధతిలో అన్నిరకాల టీచర్ల ఉద్యోగాల భర్తీ చేపడతామని, కొరతలు లేని నాణ్యమైన విద్యను అందిస్తామని అన్నారు. రాష్ట్రం మొత్తం టీచర్లకు కామన్ సర్వీస్ రూల్స్ సమస్యను ఒకే ఒక రోజులో పరిష్కరిస్తామని హామీకూడా ఇచ్చారు. కానీ ఇంతవరకు ఆ హామీల్లో ఒక్కటికూడా నెరవేరలేదు. రాష్ట్రం ఏర్పడిన తొమ్మిది ఏళ్లలో కేవలం ఒకే ఒక్కసారి డిఎస్సీ నిర్వహించి ఏడున్నర వేల టీచర్ పోస్టులను మాత్రమే భర్తీ చేయడం జరిగింది. ప్రస్తుతం ఇంకా 20వేలపోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు నియామకాలు చేపట్టింది లేదు. పోయిన సంవత్సరం డిఎస్సీ వేస్తామని ప్రకటించి జూన్ 22న టెట్ పరీక్ష నిర్వహించారు. సంవత్సరం దాటినా డిఎస్సీ ఊసు ఎత్తడం లేదు. కామన్ సర్వీస్ రూల్స్ స్థానంలో వివాదాస్పద కొత్తసర్వీస్ రూల్స్ ఉత్తర్వులు తెచ్చింది. దానితో మరిన్ని కొత్త సమస్యలు తలెత్తాయి. మరికొన్ని కోర్టు కేసుల్లో ఇరుక్కున్నాయి. టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే పిల్లల చదువుకు ఇబ్బంది కలగకుండా విద్యావలంటీర్లను సకాలంలో నియమించేవారు. రాష్ట్రంలో 2020-21 విద్యాసంవత్సరంలో అనేక టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నా ప్రభుత్వం ఆ పోస్టులను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తుంది. దీనికితోడు కొవిడ్-19 అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో 1.20 లక్షల మంది విద్యార్థులు కొత్తగా అడ్మిషన్ తీసుకున్నారు. పెరిగిన విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా ఆ నిష్పత్తిలో తాత్కాలికంగా విద్యావలంటీర్లను నియమించాలి. కానీ ప్రభుత్వం చేసిన మరో పొరపాటు ఏమిటంటే గతంలో పనిచేసిన 15వేల మంది విద్యావలంటీర్లను ఉన్నపళంగా తొలగించింది. పైగా ఈ తొమ్మిదేళ్లలో నాలుగు వేలకుపైగా స్కూళ్లను వివిధ కారణాలను చూపి మూసివేసింది. సుమారు 25 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును గాలికొదిలేసి కేవలం నాలుగు లక్షలమందికి గురుకుల విద్యను అందించి తెలంగాణ ప్రభుత్వం బడాయికి పోతుంది. ప్రభుత్వం గురుకులాల ద్వారా మొత్తం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చేసే ప్రచారంలో ఎంతమాత్రం సత్యంలేదు. రాష్ట్రంలో 60 లక్షల విద్యార్థులు పాఠశాల స్థాయిలో నమోదు అవుతూ ఉండగావారిలో సుమారు 30 లక్షల 50వేలు ప్రైవేట్ పాఠశాలల్లో, 29 లక్షల 50వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. అలాగే వివిధ పేర్లతో నడుస్తున్న 1002 ప్రభుత్వ గురుకుల పాఠశాలలో కేవలం నాలుగున్నర లక్షల మంది మాత్రమే విద్యను పొందుతున్నారు. 2022 జనవరిలో 'మన ఊరు-మనబడి', 'మనబస్తీ- మనబడి' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశ కింద 9,123 పాఠశాలల్లో వివిధ అధునాతన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కానీ ఇది కూడా పూర్తిగా ముందుకు పడలేదు. మధ్యాహ్నభోజన కార్మికులకు సకాలంలో బిల్లులు చెల్లించకుండా నెలల తరబడి ఆలస్యం చేయడం వల్ల, మధ్యాహ్నం భోజనం ఏజెన్సీలు అప్పుల పాలై వంటచేయడానికి ముందుకు రావడం లేదు.ఇంటర్మీడియేట్ విద్యావ్యవస్థలో పరిస్థితి దారుణంగా ఉంది. రాష్ట్రంలో మొత్తం 407 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మొత్తం 5,800 అధ్యాపక పోస్టులు ఉంటే అందులో కేవలం 750మంది మాత్రమే రెగ్యులర్ అధ్యాపకులు పనిచేస్తున్నారు. మిగతా 5100 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని కాంట్రాక్ట్ అధ్యాపకులతో, అవుట్‌సోర్సింగ్ అధ్యాపకులతో గంటల ప్రాతిపదికన అధ్యాపకుల చేత పాఠాలు చెప్పిస్తున్నారు. రాష్ట్రంలో విద్యారంగం నిధుల కొరతతో సతమతం అవుతున్నది. ఉన్నత విద్య కోసం 2023 బడ్జెట్లో కేటాయించింది 3,001 కోట్లు మాత్రమే. అంటే మొత్తం బడ్జెట్లో ఒక శాతం మాత్రమే. ఇది యూనివర్సిటీల నిర్వహణా ఖర్చులకు ఎంతమాత్రం సరిపోదు. సంపన్న రాష్ట్రంగా దేశంలోనే నెంబర్‌వన్‌గా చెప్పుకునే తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు 10 శాతం కూడా దాటకపోవడం శోచనీయం. మొత్తంమీద పాఠశాల విద్యలో 20శాతం, ఇంటర్ విద్యలో 55శాతం, ఉన్నతవిద్యలో 60శాతం పోస్టులు ఖాళీగా ఉంచడంతో చదువులు,పరిశోధన, సక్రమంగా, సజావుగా సాగడంలేదు. కార్పొరేట్ అనుకూల విద్యావిధానాలు అవలంబించడం వల్ల ప్రభుత్వ విద్యాసంస్థలు సహజంగానే తమ ఉనికిని కోల్పోతున్నాయి. ఫలితంగా నేడు విద్యారంగం అంగడి సరుకుగా మారింది. దానితో కొనగలిగిన వాడికే విద్య అందుబాటులో ఉంటుంది. పేదలకు ఉన్నత విద్య అందని ద్రాక్షగా మిగిలే ప్రమాదం పొంచి ఉంది.●

# దైనందిన జీవితాల్లో ఫొటోగ్రఫీ ఒక భాగమే

**బుర్ర మధుపాళి**

ఫొటోలు తీసే సాధనంగా కెమెరా మనందరికీ అనాదిగా పరిచయమే. తమ తమ డ్రాయింగ్ రూముల్లో గోడలకు వేళాడే ఫొటోలు తమ గతజీవితపు ముఖ్య సన్నివేశాలు, వేడుకలను నిత్యం గుర్తు చేస్తుంటాయి. ఫొటోగ్రఫీ అనగా 'వెలుతురుతో రాయడం' అని 'కెమెరా అబ్స్క్యూరా' అనగా చీకటి గది అని అర్థం. 2017 వివరాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 1.2 ట్రిలియన్ డిజిటల్ ఫొటోలు అందుబాటులో ఉన్నాయని అంచనా. జీవితంలో ఓ భాగమైన కెమెరా ప్రాధాన్యాన్ని గుర్తించిన అంతర్జాతీయ సమాజం ప్రతి యేటా 29జూన్ రోజున ప్రపంచ కెమెరా దినం పాటించడం ఆనవాయితీగా మారింది. డిజిటల్ యుగంలో నేడు ప్రతి ఒక్కరి చేతుల్లో స్మార్ట్‌ఫోన్ రూపంలో కెమెరా దాగిఉంది. ప్రతి క్షణాన్ని కెమెరాలో బంధించడం, ప్రాణాలకు సైతం తెగించి అరుదైన ఫొటోలను సెల్ఫీల రూపంలో తీసుకోవడం అత్యంత ప్రాధాన్య అంశం అయింది. కెమెరా, ఫొటోగ్రఫీ చరిత్ర 1825లో హెలియోగ్రాఫ్ రూపంలో 'జోసెఫ్ నైసీ' చొరవతో ప్రారంభమైంది. 1839లో 'లూయిస్ జాఖీస్ డగ్యూరె' కృషితో ప్రథమ వెలసిపోని ఫొటోను తీయడంతో వారిని ఫొటోగ్రఫీ పితామహుడుగా పిలుస్తున్నారు. ఫొటోగ్రఫీ రంగంలో స్థిరమైన ఫొటోఫిలిమ్ రూపకర్తగా 'జార్జ్ ఈస్ట్‌మన్' పరిశోధనలో 1888లో తొలి 'కొడాక్' కెమెరా ఆవిర్భవించింది. 1936లో జపాన్ దేశంలో 'కానన్' కెమెరా తయారు చేయబడి అమ్మకానికి వచ్చింది. 1989లో తొలి డిజిటల్ కెమెరాను జపాన్‌లో 'ఫ్యూజీ' కంపెనీ వాణిజ్యపరంగా విడుదల చేసింది. 2010వరకు మార్కెట్‌లో డిజిటల్ వీడియో కెమెరా అందుబాటులోకి వచ్చింది. ప్రతి ఒక్కరి జీవితంలో ఫొటోల ప్రాధాన్యతను గుర్తించిన అంతర్జాతీయ సమాజం ప్రతియేటా 29 జూన్ రోజున ప్రపంచ కెమెరా దినం జరుపుకోవడం ఆనవా



యితీగా వస్తున్నది. అత్యంత మేలైన డిజిటల్ కెమెరాలను నిర్మించిన కంపెనీగా 'కొడాక్'కు గుర్తింపు ఉన్నది. వేడుకల్లోని సంతోష క్షణాలను బంధించడం, ప్రకృతి అందాలను బంధించడం, నేర ఘటనలకు సాక్ష్యంగా నిలవడం, ముఖ్యసన్నివేశాలను భావితరాలకు అందించడం, సమాజహిత కార్యాలు, చారిత్రాత్మక ఘటనలు, సమాజంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులు లాంటి పలు సందర్భాల్లో కెమెరాలు తీసే ఫొటోలు మనందరికీ తెలుసు. 2000 నాటికి స్మార్ట్‌ఫోన్‌లో కెమెరా ఇమిడి ఉండడంతో సాంప్రదాయ కెమెరాలకు ప్రాధాన్యత తగ్గిందనే చెప్పాలి. కెమెరా లేకుండా నిన్నటి గుర్తులు సజీవంగా కనిపించవు. 'ఒక ఛాయాచిత్రం వేల మాటలకు సమాన అర్థాన్ని ఇస్తుంది' అనేది అతిశయోక్తికాదు. గత స్మృతులకు నిలువెత్తు సాక్ష్యాలు ఛాయాచిత్రాలు. నేడు మన చేతిలో ఇమిడి ఉన్న స్మార్ట్‌ఫోన్ల మాధ్యమంగా సెల్ఫీఫొటోలు తీసుకునే ఆధునిక సాంకేతిక ఉపకరణాలు మనకు చేరువైనాయి. కెమెరాతో ఫొటోలు తీయగలగడం అనేది ఓ అద్భుత కళ. ఒక చక్కటి ఛాయాచిత్రం, ఓ అద్భుత మనో ఉల్లాసానికి కారణం అవుతుంది. ఓఫొటో వేలఏళ్ల చరిత్రకు సాక్షిగా నిలుస్తుంది. నేటి స్మార్ట్‌ఫోన్‌లో ఇమిడి ఉన్న అత్యాధునిక కెమెరాను ఉపయోగించి నిత్యం ఎన్నో అద్భుత సన్నివేశాలను బంధిస్తున్నాం. నేటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన కెమెరాతో క్షణాల్లో ఫొటోతీయడం, వేల ఫొటోలను సేవ్ చేసుకోగలగడం, ఫొటోలను తిరిగి మెరుగుపరుచుకోగలగడం లాంటి వసతులు అందుబాటులోకి వచ్చాయి. ప్రపంచ కెమెరా దినం సందర్భంగా మన స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగించి పలు సన్నివేశాలను బంధించడం, మన ఫొటోలను సామాజిక మాధ్యమాల ద్వారా బంధుమిత్రులకు పంపించడం, కెమెరా మెలుకువలు తెలుసుకోవడం, ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహించవచ్చు. కెమెరా ప్రాధాన్యతను గుర్తించి అవసరమైన సందర్భాల్లో పలు వేడుకలు సమావేశాలు,సభలు,సంఘటనలు, ప్రకృతి రమణీయతలు, పండుగలు, సంస్కృతులు మొదలైన చిరస్మరణీయ సన్నివేశాలను బంధించేసదవకాశాలను అందిపుచ్చుకోవాలి.●

# ఇండియా,అమెరికాలపై చైనా ప్రభావం!

**డాక్టర్ కె.ఆసయ్య,ఐఐఎస్**

బహుళత్వ ప్రపంచంలో అమెరికా, ఇండియాల మధ్య అవగాహనతో కూడిన ఒప్పందాలు ఆయా దేశాల్లో శాంతి సమాధానాన్ని ఏర్పర్చుకొనుటకు తోడ్పడతాయి. ఎందుకంటే ఇండియాకు శాంతికాముక దేశంగా పేరుంది. అమెరికా ఏకైక అగ్రరాజ్యంగా తన పాత్రను అరకొరగా పోషిస్తూ పక్షపాతంతో మాజీ కమ్యూనిస్టు దేశాలను పూర్తిగా ఎదగకుండా అమెరికా తన మిత్ర దేశలైన నాటో దేశాలను రష్యాకు వ్యతిరేకంగా యుద్ధం చేయిస్తుంది. రష్యా తెలియకుండానే అమెరికా ఉచ్చులోపడి తన కూటమిని ఐక్యంగా ఉంచాలనే తపనతో యుద్ధాలు చేస్తూ తననుతాను కరిగించేసుకొంటోంది.ఈ యుద్ధాన్ని విరమింప చేయడానికి ఇండియా ప్రయత్నం ఫలించడం లేదు. కాని రష్యా నుండి ఆయిల్‌ను అతి తక్కువ ధరకు ఖరీదు చేసి అటు రష్యాను, ఇటు వినియోగదారి దేశాలను కాపాడుతుంది. శాంతిని నెలకొల్పేందుకు ఇండియా ప్రయత్నించినా నాటో దేశాలకు అనుకూలంగా తీర్పులు చేయాలి. అది భారత ప్రధానికి ఇష్టం లేకపోయినా తన పనిచేసుకొంటూ భౌగోళిక రాజకీయ దౌత్య ప్రయోగంతో ఇండియా అమెరికాను కన్విన్స్ చేస్తుంది. ఇండియా, అమెరికా సంబంధాలు ప్రధాని నరేంద్రమోడీ అమెరికా సందర్శనంతో మరింత బలపడ్డాయని భారతవిదేశాంగ కార్యదర్శి వివరించారు. మోడీ అమెరికా సందర్శన 2023 కంటే 2011లో ఇండియా అమెరికాల మధ్య అణు ఒప్పందం కుదిరినప్పుడు ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్‌కు ఎంతో ప్రాధాన్యత అమెరికా అధ్యక్ష సెక్రటేరియట్ ఇచ్చింది. ప్రధాని మోడీ సందర్శన ఇండియా అమెరికాల మధ్య అపనమ్మకంతో జరిగింది. అదేమంటే అమెరికా నాటోకు సహాయపడుతూ రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై అమెరికా విధించిన ఆంక్షలు ఇండియా పూర్తిస్థాయిలో అమలు చేయకుండా రష్యా ఆయిల్‌ను విరివిగా ఇండియా కొనుగోలు చేయడం దాన్ని వ్యతిరేకిస్తూ అమెరికా ఆంక్షలు విధించగా ఇండియా పాటించకుండా అమెరికాను పట్టించుకోకుండా ఇండియా తటస్థవిధానాన్ని అమలు చేసింది. అదే విధంగా ఇండియా రక్షణవ్యవస్థ అంతా 92 శాతం సోవియెట్ రష్యాతో ముడిపడి ఉంది. ఆ ఆధారభూతమైనస్థితిని తగ్గించడానికి అమెరికాతో 14 శాతంపైగా రక్షణ, రక్షణపరికరాల ఒప్పందాలను ఇండియా అమెరికాల మధ్య జరిగినట్లు అమెరికా రక్షణశాఖ ప్రకటించింది. ఫైటర్ విమానాల కొనుగోలుపై రెండు బిలియన్ డాలర్లపైగా రెండు దేశాల మధ్య జరిగింది. ఇండియా అమెరికా చరిత్రలో ప్రముఖంగా జెఇ-ఎఫ్-414 ఫైటర్ జెట్ ఇంజన్స్‌ను



రెండు దేశాలలో తయారు చేసే ఒప్పందం దీనివలన రెండు దేశాలలో ఉద్యోగాలు లభిస్తాయి. కావలసిన రామెటీరియల్ ఉపయోగానికి వస్తుంది. ఈ ఒప్పందం వల్ల ఇండో అమెరికా భద్రతయేకాకుండా ఇండియా చైనాతో ఎదుర్కొంటున్న సరిహద్దు ఒప్పందాలతో సతమతవుతున్నవాటికి సమాధానం దొరుకుతుంది. చైనా పదేపదే ఇండియా సరిహద్దులలో ఉల్లంఘనకు పాల్పడుతూ బెదిరించడం కూడా తగ్గుతుంది. అమెరికా ఇండియాతో మరింత సన్నిహితంగా ఉంటూ అటు చైనాను, ఇటు రష్యాను ఇండియాను ఇబ్బందులకు గురిచేయకుండా చేస్తూ వ్యూహాత్మకమైన భాగస్వామ్యాలను ఏర్పర్చుకున్నాయి.క్వాడ దేశాల ఒప్పందంలో ఇండియా ప్రాధాన్యతను పెంచేందుకు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఇండియాకు ఎంతో మద్దతునిస్తున్నాడు. ఈక్వాడ్ అగ్రిమెంట్ ద్వారా అమెరికాకే ఎక్కువ ప్రయోజనం చేకూరుతుంది. ముఖ్యంగా అమెరికా ఆధీనంలో ఉన్న తైవాన్‌ను సంరక్షించుటకుఇండియా భాగస్వామ్యం అవసరం. అంతేకాకుండా చైనా ప్రభావం నుండి జపాన్, ఆస్ట్రేలియా, హాంకాంగ్‌లను పరిరక్షించడంలో ఇండియా ప్రధాన పాత్ర పోషించాలని ఆశించుతుంది. ఇండియా అమెరికా చొరవతో 2025లో చందమామ వద్దకు వెళ్లే వ్యామగాములలో ఇండియాను కూడా చేర్చేందుకు రెండు దేశాలు అంగీకరించాయి. అంతరిక్షయానంలో ఇండియా ఉన్నతి సాధించింది. దీని మరింతగా దగ్గరగా అయ్యేందుకు బైడెన్, మోడీలు అంగీకరించారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఉపాధ్యక్షునిగా, సెనెట్ విదేశాంగ శాఖ ఛైర్మన్‌గా చాలాకాలం పనిచేయడం వలన ఎంతోనైపుణ్యం కలిగి చైనాతో పలు విధాలుగా ఒప్పందాలు కుదుర్చుకున్నా 2019-కొవిడ్‌కి చైనాయే కారణం అని ఎంచిన అమెరికా ఇప్పుడు సైలెంట్‌గా వ్యవహరిస్తోంది. ఐక్యరాజ్యసమితి వీటో అధికారం వలన ముందుకు సాగడం లేదు. వెనుకబడే ఉంది. కనుక ఐరోపాతో ఉన్న నాటో దేశాల కూటమిని అమెరికా ప్రోత్సహిస్తుంది. అందులో చేరమని అమెరికా ఇండియాను ఎప్పుడో ఆహ్వానించింది. కానీ తటస్థంగా ఇండియా స్వతంత్రంగా వ్యవహరించేందుకే మొగ్గుచూపుతుంది. చైనా నుండి ఇండియాను కాపాడేందుకు అమెరికా సిద్ధంగా ఉంది. ఇండియా కూడా క్వాడ్ ఒప్పందంతో తైవాన్‌ను రక్షించడంలో సహకరించవలెనని కోరుకుంటుంది. ఏది ఏమైనా ఇండియా ఎప్పుడు ఏదోపెద్ద దేశసహకారం పొందుతుంది. కనుక ఇండియా అమెరికాతో కలిసికట్టుగా పనిచేస్తూ ఇండియా సరిహద్దులు, పాకిస్థాన్ ఉగ్రవాదం నుండి కూడా దూరంగా ఉంటుంది. ఇండియా అభివృద్ధితో ముందుకుపోవాలని ప్రధాని మోడీ కోరుకుంటున్నారు. రష్యా అంతర్యుద్ధానికి ఇండియా దూరంగా ఉంది. పాశ్చాత్యదేశాలకు అమెరికాతో పనిచేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ●

# ఆయన దార్శనికుడు: పివికి మోడీ ప్రశంస

**న్యూఢిల్లీ, జూన్28:** మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావుపై ప్రధాని నరేంద్రమోడీ ప్రశంసలు కురిపించారు. పివి 102వ జయంతి సందర్భంగా ఆయన్ను గుర్తుచేసుకున్న మోడీ పివి



ఎంతో దూర దృష్టి కలిగిన నేత అని కొనియాడారు. అంతే కాకుండా దేశాభి వృద్ధికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని ప్రశంసించారు. పివి నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన్ను స్మరించుకుంటున్నాం. ఆయన దూరదృష్టి, దేశాభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత ఎనలేనివి. జాతీయ ప్రగతికి ఆయన చేసిన అమూల్యసేవలను మేము గౌరవిస్తున్నాం అని ప్రధాని మోడీ ట్వీటర్‌లో పేర్కొన్నారు. ఆయన దార్శనికుడని కొనియాడారు. పివి జయంతి సందర్భంగా కాంగ్రెస్ నివాళులు అర్పించింది. భారత ఆర్థిక వ్యవస్థలో సరళీకృత సంస్కరణలను తెచ్చి న పివిని ఆయన జయంతి సందర్భంగా గుర్తుచేసుకుంటున్నాం. స్థానికంగానే కాకుండా విదేశీ గడ్డపైనా భారత్‌ను పునర్ ఆవిష్కరించిన రాజనీతిజ్ఞుడు పివి నరసింహారావుకు వినయపూర్వక నివాళులు అని కాంగ్రెస్ పార్టీ ట్వీట్ చేసింది. పివి ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే పేర్కొన్నారు.

# వాగ్నర్ గ్రూప్‌కి భారీ మొత్తం చెల్లింపులు: పుతిన్

## యేడాదిలో రూ.8 వేల కోట్లు చెల్లించామన్న రష్యా అధ్యక్షుడు

**మాస్కో, జూన్28:** గత వారం తిరుగుబాటు చేసిన తన పెంపుడు సైన్యం వాగ్నర్ గ్రూప్‌కు చెల్లింపులపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ బయటపెట్టారు. కేవలం ఏడాదిలోనే దాదాపు రూ.8 వేల కోట్లకు పైగా చెల్లించినట్లు ఆయన ప్రకటించారు. ఉక్రెయిన్‌తో యుద్ధంలో పాల్గొన్న వాగ్నర్ గ్రూపు సైనికులకు వేతనాలు, ఇతర రివార్డుల రూపంలో వీటిని అందచేసినట్లు పుతిన్ పేర్కొన్నారు. రక్షణశాఖ అధికారులతో మాస్కోలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడు ఈ వివరాలను వెల్లడించారు. మే 2022 నుంచి మే 2023 మధ్యకాలంలో వాగ్నర్ గ్రూపు సిబ్బంది జీతాలు, ఇతర అలవెన్సుల రూపంలో 86.26 బిలియన్ రూబుల్స్‌ను ప్రభుత్వం చెల్లించింది. ఉక్రెయిన్‌పై సైనికచర్యలో పాల్గొన్నవారికి అన్ని వనరులు, సౌకర్యాలను ప్రభుత్వమే సమకూరుస్తోంది. వీటిని రక్షణశాఖ, ప్రభుత్వ బడ్జెట్ నుంచే అందచేస్తున్నాం. మనమే ఆ గ్రూపుకు పూర్తిగా నిధులు సమకూర్చాం అని రక్షణశాఖ అధికారులకు వ్లాదిమిర్ పుతిన్ వివరించారు. ఇదే సమయంలో వాగ్నర్ గ్రూప్ చీఫ్ యెవిజినీ ప్రోగిజన్ సంపాదనపై దర్యాప్తు చేపట్టనున్నట్లు పుతిన్ ప్రకటించారు. అతడు బిలియన్ రూబిళ్లను సంపాదించాడని వాగ్నర్ గ్రూపుతో పాటు వారి చీఫ్‌కి చెల్లించిన డబ్బు ఎలా ఖర్చయిందో నిగ్గు తేలుస్తామని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా తిరుగుబాటు అంశాన్ని పుతిన్ ప్రస్తావించారు. ఒక వేళ అది విజయవంతమైతే మాత్రం మన శత్రువులు దాన్ని అవకాశంగా మలచుకునేవారని అన్నారు. దాంతో కొన్నేళ్లుగా సాధించిన విజయాలను కోల్పోయేవాళ్లమని అభి ప్రాయపడ్డారు. అనేక ఆఫ్రికన్, మధ్య ప్రాచ్య దేశాల్లో కార్యకలాపాలు సహా మాస్కో ప్రయోజనాలకోసమే పనిచేస్తున్న కిరాయి సైన్యం వాగ్నర్ ఉనికిని రష్యా గతంలో ఖండించింది. కానీ, ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత రష్యా దాడిలో కీలకంగా మారినప్పటి నుంచి వాగ్నర్ గ్రూప్‌ను మాస్కో ధృవీకరించింది.



గతవారం రష్యాపై తిరుగుబాటు చేసి వెనక్కి తగ్గిన వాగ్నర్ గ్రూప్ చీఫ్ ప్రిగోజిన్ రోస్తోవ్ ఆన్ డాన్‌ను వీడి తిరిగి బెలారస్‌కు వెళ్లారు. ఆయనతో పాటు ప్రైవేట్ సైన్యం తిరిగి సరిహద్దు లోని వాటి స్థావ రాలకు వెళ్లాయని రష్యా అధి కారులు తెలిపారు. ప్రిగోజిన్‌పై నమోదైన క్రిమినల్ కేసులను కూడా ఉపసంహరించుకున్నట్లు వెల్లడించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ పెంచి పోషించిన యవ్జెనీ ప్రిగోజిన్ ఆయనపైనే తిరుగుబాటు చేశారు. రష్యా నాయకత్వాన్ని కూలదోసి, కొత్త అధ్యక్షుడిని నియమిస్తామంటూ జూన్ 24న ప్రతిజ్ఞ చేశారు. చావడానికైనా చంపడానికైనా సిద్ధమని లొంగిపోయే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.




# రూ.16 లక్షల కోట్ల కొవిడ్ రుణాలు స్వాహా!

**వాషింగ్టన్, జూన్28:** కొవిడ్ సమయంలో అమెరికాలో చిరు వ్యాపార సంస్థలను ఆదుకోవడానికి ఇచ్చిన 1.2 ట్రిలియన్ డాలర్ల రుణాల్లో చాలా భాగం పక్కదారి పట్టాయని ఎస్‌బిఎ ఇన్‌స్పెక్టర్ జనరల్ నివేదిక పేర్కొంది. ప్రభుత్వం మొత్తం రెండు విడతలుగా రిలీజ్ చేసిన ఈ నిధుల్లో 200 బిలియన్ డాలర్ల మేరకు అవినీతి చోటు చేసుకొందని వెల్లడించింది. తప్పుడు క్లెయిమ్‌ల ద్వారా వీటిని దోచుకొన్నట్లు గుర్తించారు. కొవిడ్ సమయంలో చిరు వ్యాపారాలను కాపాడేందుకు అమెరికాలో పే చెక్ ప్రొటెక్షన్ ప్రోగ్రాం, ది ఎకనామిక్ ఇంజూరీ డిజాస్టర్ లోన్స్ కార్యక్రమాలను చేపట్టారు. ఇందుకోసం 1.2 ట్రిలియన్ డాలర్లను వెచ్చించారు. వీటిల్లో కనీసం 17 శాతం పక్కదారి పట్టాయని తేల్చారు. ముఖ్యంగా ఇఐడిఎల్ కార్యక్రమంలో మరో 64 మిలియన్ డాలర్ల వరకు లెక్కతప్పాయి. ఈ కార్యక్రమాల కింద 2.21 కోట్ల రుణాలు ఇవ్వగా వీటిల్లో 45 లక్షల రుణాలు అక్రమార్కుల చేతికి వెళ్లాయని వెల్లడించారు. కొవిడ్ సమయంలో వీలైనంత తొందరగా సొమ్మును లబ్ధిదారులకు చేర్చే క్రమంలో ఎస్‌బిఎ నిబంధనలు సరళీకరించింది. నిజమైన లబ్ధిదారులకే సొమ్ము అందుతుందని భరోసాగా ఉంది. మరోవైపు ఆర్థిక సంక్షోభ సమయంలో తేలిగ్గా సొమ్ము లభిస్తుండటంతో మోసగాళ్లు పెద్దఎత్తున ఈ పథకం కింద డబ్బు పొందారు అని ఎస్‌బిఎ ఐజి నివేదికలో పొందుపర్చారు.

# బ్రిటన్‌ప్రధాని రిషిసునాక్‌కు 'పెన్నుపోటు!'

**లండన్, జూన్ 28:** బ్రిటన్‌ప్రధాని రిషిసునక్‌కు పెన్నుపోటు తగిలింది. బాధ్యతలు చేపట్టినప్పటినుంచి వరుస విమర్శలు ఎదుర్కొంటున్న రిషి సునాక్ మరో వివాదంలోకి వచ్చారు. ఆయన ఉపయోగిస్తున్న ఒక పెన్నుపై నిపుణులు ఆందోళనలు వ్యక్తంచేస్తున్నారు. అది ఎరేజబుల్ ఇంక్‌తో ఉన్న పెన్నుకావడమే అందుకు కారణం. ఇంతకీ ఆ పెన్ను వివరాలేమిటని ఇపుడు ఆరాతీస్తున్నారు. రిషిసునక్ గతంలో ఆర్థికమంత్రిగా ఉన్న సమయం నుంచే డిస్పోజబుల్ పైలట్‌వి పెన్నులను వినియోగిస్తున్నారు. ఇపుడు ప్రధాని అయిన తర్వాత కదూఆ అవే



పెన్నులను అధికారిక కార్యక్రమాల్లో ఉపయోగిస్తున్నారు. 15 రోజులక్రితం కేబినెట్ సమావేశంలోనూ సునాక్‌చేతిలో ఈపెన్ను కనిపించింది. ఇటీవల మాల్డోవాలో జరిగిన యూరోపియన్ పొలిటకల్ కమ్యూనిటీ సమావేశంలో అధికారిక పత్రాలపైనా ఇదే పెన్నుతో సంతకాలుచేసారు. దీనితో ఈపెన్నుపై ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఈపెన్నుతో రాసిన దాన్ని తుడిచివేసుకునే సదుపాయం ఉండటంతో ఇది భద్రతాపరంగా అంత సురక్షితం కాదనే వాదనలు వెల్లువెత్తాయి. ఈమేరకు ఒక ఆంగ్లపత్రిక కథనం కూడా ప్రచురించింది. ఇలాంటి పెన్నులను ఇంక్‌పెన్నుతో రాయడం నేర్చుకనేవారు ఎక్కువగా ఉపయోగిస్తారు. దీనితో ఏదైనా తప్పుగా రాస్తే దాన్ని ఇంక్ ఎరాడికేటర్స్‌తో తొలగించేందుకు వీలుంటుంది. అయితే రిషి సునాక్ కూడా ఈ పెన్ను ఉపయోగించడంతో అధికారి పత్రాల్లో ఆయన రాసిన అంశాలను ఎవరైనా తొలగించే అవకాశం ఉంటుందని నిపుణులు చెపుతున్నారు. అధికారులకు లేదా ప్రభుత్వ పనులను లిఃతపూర్వకంగా భద్రపరిచేందుకు చరిత్రకారులకు ఇచ్చే పత్రాలను ఇలా ఎరేజబుల్ పెన్నుతో రాసినపుడు అవి మారిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ పెన్నుల వాడకం వల్ల రాజకీయ నాయకులపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతుందన్నారు. అయితే దీనిపై 10 డౌనింగ్‌స్ట్రీట్‌లోని విశ్వసనీయ వర్గాలు స్పందిస్తూ ప్రధాని తనకు సంబంధించిన అన్ని పత్రాలను భద్రంగా నిక్షిప్తంచేసుకుంటారని తెలిపారు. అటు సునాక్ మీడియా కార్యదర్శికూడా ఈపెన్నును సివిల్ సర్వీస్‌లో విరివిగా వినియోగిస్తారనిప్రధాన ఇఎప్పుడూ ఈ పెన్నుతో తన వ్యాఖ్యలను రాసి ఎరేజ్‌చేసే ప్రయత్నంచేయలేదు. భవిష్యత్తులోచేయరుకూడా అని చెప్పారు. కాగాయుకె రిటైల్ మార్కెట్‌లో ఈపెన్నుధర సుమారు 4.75 పౌండ్లు అంటే భారత కరెన్సీలో సుమారు 495 రూపాయలుగా ఉంటుంది.

# యుపిలో పండుగల ఆంక్షలు మాంసం బ్యాన్

## యోగీ సర్కార్ మార్గదర్శకాలు విడుదల

**లక్నో, జూన్ 28:** ఉత్తరప్రదేశ్‌లో పండుగల సందర్భంగా ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా యోగీ ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఇందులో పండుగల వేళ ప్రజలు పాటించాల్సి న అంశాలు, అలాగే పలు చోట్ల మాంసంద అమ్మకాలపై నిషేధం వంటి ఉత్తర్వులు ఉన్నాయి. పండుగల సీజన్ ముగిసేవరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని ప్రభుత్వం తెలిపింది. యుపిలో జులై 4 నుంచి ప్రారంభమయ్యే కన్వర్ యాత్ర కోసం నిర్ణయించిన మార్గాల్లో బహిరంగంగా మాంసం అమ్మకాలను నిషేధించాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే పండుగ



సీజన్‌కు ముందు పోలీసు కమిషనర్లు, డివిజనల్ కమీషనర్లు జిల్లా మేజిస్ట్రేట్లు, పోలీసు సూపరింటెండెంట్‌లతో సహా సీనియర్ అధికారులతో సిఎం యోగీ ఆదిత్యనాథ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు ఆదేశాలు జారీచేశారు. ఈ యేడాది అధిక మాంసం కారణంగా శ్రావణ మాసానికి రెండు నెలల వ్యవధి ఉందని సిఎం యోగీ చెప్పారు. ఈ సందర్భంగా శ్రావణ శివరాత్రి, నాగపంచమి, రక్షాబంధన్ పండుగలు జరుపుకుంటామన్నారు. పవిత్రమైన శ్రావణ మాసంలో జులై 4 నుంచి సంప్రదాయ కన్వర్ యాత్ర ప్రారంభం కానుంది. దీనికి ముందు జూన్ 29న బక్రీద్ జరుపుకోనున్నారు. శాంతిభద్రతల దృష్ట్యా ఈ సమయం సున్నితంగా ఉంటుందని తెలిపారు. కాబట్టి మనం నిరంతరం అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలని అధికారులకు యోగీ సూచించారు. భక్తుల విశ్వాసాన్ని గౌరవిస్తూ కన్వార్ మార్గంలో బహిరంగ ప్రదేశాల్లో మాంసాన్ని విక్రయించరాదని, మార్గం పరిశ్రుభ్రంగా, శానిటైజ్‌గా ఉండాలని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, వాతావరణం వేడిగా ఉన్నందున తాగునీటికి కూడా ఏర్పాట్లు చేయాలని యోగీ ఆదేశాలు ఇచ్చారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 65 ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 65 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,94,097కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,60,613 మంది కోలుకోగా 1579 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,905కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,69,794కి చేరగా, 80,21,148మంది వరకు కోలుకున్నారు. 1,48,554మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69,06,968కి చేరింది.అందులో 68,33, 963మంది కోలుకున్నారు.71,941మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,88,615కి చేరింది.అందులో 40,48,239 మంది కోలుకున్నారు .40,357మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,594కి చేరింది. అందులో 35,72,501మంది కోలుకున్నారు. 38,080మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,45,401మందికి కరోనా సోకింది. 21, 21,618మంది కోలుకున్నారు. 23,706మంది మర ణించారు. పశ్చిమబెంగాల్‌లో కేసుల సంఖ్య 21,25, 394కి చేరింది.అందులో 21,03,722మంది కోలు కున్నారు. 21,552మంది మరణించారు. దేశ రాజధాని ఢిల్లీలో 20,40,770మందికి కరోనా సోకగా, అందులో 20,14,094మంది డిశ్చార్ అయ్యారు.



# ముంబయిని ముంచెత్తిన భారీ వర్షాలు

**ముంబయి,జూన్ 28:** ముంబయి మహానగరాన్ని భారీ వర్షాలు పట్టిపీడిస్తున్నాయి. అనేక లోతట్టుప్రాంతాల్లో వర్షపునీటితో మోకాలిలోతులో మునిగిపోయి ఉన్నాయి వాహనాలుసైతం చక్రాలకుపైబడి నీట మునిగాయి. అలాగే అనేక కాజ్‌వేలు, సబ్‌వేలలోకి వర్షపునీరు ప్రవేశించడంతో వాహనాల రాకపోకలు అత్యంత కష్టంగా మారింది. దీనితో అంధేరి సబ్‌వేలో రాకపోకలపై బృహన్‌ముంబయి అధికారులు నిషేధం విధించారు. ముంబయి సబర్బన్ మలద్‌లో ఒక చెట్టుకూలి ఒక వ్యక్తి చనిపోయినట్లు బిఎంసి ప్రకటించింది. స్థానిక రైలు ట్రాఫిక్ సెంట్రల్, పశ్చిమరైల్వే రూట్లలో కొంతమేర దెబ్బతిన్నాయి. మరికొన్ని మార్గాల్లో రైళ్లు ఆలశ్యంగా నడిచాయి. అంధేరి సబ్‌వేలో 1.5 నుంచి రెండు అడుగులమేర నీరునిలిచిపోయింది. దీనివల్ల అక్కడి నుంచి వాహనాల రాకపోకలను ఎస్‌వి రోడ్డుకు బదలా యించినట్లు ముంబయి ట్రాఫిక్‌పోలీస్ ట్వీట్‌చేసింది. విద్యుత్ సరఫరా, రవాణా బెస్ట్ బస్సులు ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించారు. కేట్కిపాద, దహిసర్ ఈస్ట్ ప్రాంతంవైపుగా వాహనాలను మళ్లించారు. 24 గంటలపాటు ఉదయం నుంచి మొత్తం 26 సంఘటనలు చోటుచేసుకున్నాయి. చెట్లు కూలిపోయాయి. విద్యుత్ షాక్‌లు 15 వరకూ జరిగాయి. ఇళ్లు పాక్షికంగా కానీ, పూర్తిగా కానీ ధ్వంసం అయినట్లు బిఎంసి వెల్లడించింది. వర్షాలు పొరుగుననే ఉన్న థాణెనగరానికిసైతం ముప్పు వాటిల్ల చేసాయి. అనేకప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోయి ఇళ్లు ధ్వంసం అయ్యాయి. కౌశల్‌దోషి అనే 38 ఏళ్ల వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. అయితే ఆతడిని ఆసుపత్రికి తరలించేటప్పటికే మృతిచెందినట్లు బిఎంసి అధికారులు ప్రకటించారు. తూర్పు, పశ్చిమ సబర్బన్ ప్రాంతాల్లో 12.44 మిల్లీమీటర్లు, 42.41 మిల్లీమీటర్లు, 40.46 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. ఉదయం ఎనిమిదినుంచి 12 గంటలవరకూ బుధవారం భారీగా వర్షాలు కురిసాయి. ముంబయి మున్సిపల్‌కమిషనర్ ఇక్బాల్‌సింగ్ చాహల్ ఇతర సీనియర్ అధికారులు మిథి నది సమీపంలో పర్యటించి పరిశీలనచేసారు. నిర్మాణంలో ఉన్న కోస్తారోడ్డు వొర్లిప్రాంతంలో కూడా తనిఖీలునిర్వహించారు. గడచిన రెండుమూడురోజులుగా ముంబయి మహానగరాన్ని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే ముంబయికి నీటి సరఫరాచేసే చెరువుల్లో ఏడుశాతం నీటిమట్టం తగ్గిపోవడంతో బిఎంసి పదిశాం మంచినీటి కోతను వచ్చేనెల 1వ తేదీనుంచి అమలుచేస్తోంది. ఇదిలా ఉంటే థాణేలో భారీ వర్షాలకు 36 ఏళ్ల మహిల తీవ్రంగా గాయపడింది. ఆమెనివసిస్తున్న ఇల్లు కూలిపోవడంతో ఆమెకు తీవ్రగాయాలయ్యాయి.

# బియ్యం కొరతతో ఇక నగదు పంపిణీ కర్ణాటక సర్కార్ నిర్ణయం

**బెంగళూరు, జూన్28:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన అయిదు హామీల్లో ఒకటైన అన్నభాగ్య పథకం అమలుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పథకాన్ని జులై 1 నుంచి అమల్లోకి తీసుకురావల్సి ఉండగా అందుకు అవసరమైన బియ్యం సేకరణ సాధ్యం కావడంలేదు. దీంతో సిద్ధరామయ్య సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఉచిత బియ్యానికి



బదులుగా నగదు ఇస్తామని ప్రకటించింది. కిలో బియ్యానికి రూ.34 చొప్పున అయిదు కిలోల బియ్యానికి సమానమైన డబ్బును బిపిఎల్ ఖాతాదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపింది. ఈ మేరకు బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంది. కేబినెట్ భేటీ నిర్ణయాలను రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి కెహెచ్ మునియప్ప మీడియాకు వెల్లడించారు. ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రకారం కిలో బియ్యానికి ప్రామాణిక ధర రూ.34గా ఉంది. బిపిఎల్ ఖాతాదారులకు ఉచితంగా బియ్యం పంపిణీ చేసేందుకు మేం విశ్వప్రయత్నాలు చేశాం. కానీ మన రాష్ట్రానికి అవసరమైన బియ్యాన్ని సరఫరా చేసేందుకు ఏ సంస్థా ముందుకు రావడం లేదు. ఇక అన్నభాగ్య పథకాన్ని జులై 1 నుంచి ప్రారంభించాల్సి ఉంది. బియ్యం కొరత కారణంగా పథకం అమలును ఆపలేం. అందుకే అందుకు సమానమైన డబ్బులను ఇవ్వనున్నాం. బియ్యం అందుబాటులోకి వచ్చే వరకు కిలో బియ్యానికి రూ.34 చొప్పున నగదును అందిస్తాం. జులై 1 నుంచి ఈ నగదు నేరుగా ఖాతాదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుంది. ఒక రేషన్ కార్డులో ఒక వ్యక్తి ఉంటే నెలకు రూ.170 వస్తాయి. అదే ఇద్దరు వ్యక్తులు ఉంటే రూ.340. అయిదుగురు కుటుంబసభ్యులుంటే నెలకు రూ.850 జమచేస్తాం అని మంత్రి వివరించారు. అన్నభాగ్య పథకం కుటుంబంలో ప్రతి ఒక్కరికి నెలకు 5 కిలోల చొప్పున బియ్యాన్ని ఉచితంగా అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇప్పటికే కేంద్రం అందిస్తున్న 5 కిలోల బియ్యానికి ఇది అదనం. అయితే ఇందుకు అవసరమైన ధాన్యం సేకరణ విషయంలో ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మాటల యుద్ధం నడిచింది. అన్నభాగ్య పథకం అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం బియ్యం ఇచ్చేందుకు నిరాకరిస్తోందంటూ కాంగ్రెస్ ఆరోపిస్తుండగా బియ్యం ఇస్తామని తాము ఎలాంటి హామీ ఇవ్వలేదని కేంద్రం స్పష్టంగా చెప్పింది. దీంతో ఎన్నికల హామీలను అమలు చేయడంలో సిద్ధూ సర్కార్ విఫలమైందంటూ బిజెపి నేతలు విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలోనే కర్ణాటక ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.



# సేంద్రీయ ఎరువుల వినియోగానికి ప్రోత్సాహం

## పిఎం పథకం అమలుకు కేంద్ర కేబినెట్ నిర్ణయం

**న్యూఢిల్లీ,జూన్ 28:** కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లోపొందుపరిచిన విధంగా పిఎం ప్రణామ్ పథకాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రత్యామ్నాయ ఎరువులను రూపొందించి రసాయన ఎరువులపై భారం తగ్గించేందుకు ఈ పిఎంప్రణామ్‌పథకాన్ని తీసుకువచ్చింది. కేంద్ర బడ్జెట్‌తో ఈపథకం అమలుచేస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈపథకం కింద కేంద్రం రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు అందచేస్తుంది. రసాయన ఎరువులపై ఎక్కువ ఆధారపడకుండా ప్రత్యామ్నాయ ప్రకృతి సహజమైన ఎరువులను ఉత్పత్తికి ప్రోత్సహిస్తుందని కేంద్ర ఎరువులు రసాయనాలశాఖ మంత్రి మన్సుక్ మాండవీయ చెప్పారు. పదిలక్షల టన్నుల ఎరువులను ఒకరాష్ట్రం వినియోగిస్తుంటే మూడులక్షల టన్నుల రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని, అలాగే సబ్సిడీకూడా మ ఊడువేల కోట్లు ఆదా అవుతుందని మంత్రి వివరించారు. కేంద్రం ఇందుకు సంబంధించి ఆదా అయిన సబ్సిడీలో అంటే 1500 కోట్లు ఆరాష్ట్రానికి అందిస్తుందని తెలిపారు. ఈపథకం వల్ల సేంద్రీయ వ్యవసాయ విధానం ఎక్కువ అమలుకు వస్తుందని ప్రధానిమోడీ ఆశించినట్లుగా సాంప్రదాయ ఎరువుల వినియోగం భారీగాపెరుగుతుందని మన్సుక్ మాండవీయ చెప్పారు.

# ముంబయికి నీటి కష్టాలు జులై ఒకటి నుంచి కోతలు

**ముంబయి, జూన్28:** వాణిజ్య రాజధాని ముంబయిని నీటి కొరత వేధిస్తోంది. రుతుపవనాల రాక ఆలస్యం కావడం వల్ల నగర వాసులకు నీటి కష్టాలు తప్పేట్లు లేదు. నగరానికి నీటిని సరఫరా చేసే రిజర్వాయర్లలో తగినంత నీరు లేకపోవడంతో జులై ఒకటి నుంచి 10 శాతం నీటికోత విధించాలని స్థానిక సంస్థ బిఎంసి నిర్ణయించింది. నగరవాసులంతా పొదుపుగా నీటిని వినియోగించాలని బిఎంసి కమిషనర్ ఇక్బాల్‌సింగ్ చాహల్ కోరారు. జులై ఒకటి నుంచి 10 శాతం నీటి కోత విధించాలని బిఎంసి నిర్ణయం తీసుకుంది. నగరానికి నీటిని సరఫరా చేసే రిజర్వాయర్ల నిల్వలు ఏడు శాతానికి తగ్గడమే అందుకు కారణం అని ఆయన తెలిపారు. స్థానిక సంస్థ గణాంకాల ప్రకారం రిజర్వాయర్లలో 7.26 శాతం మాత్రమే నీటి నిల్వలు ఉన్నాయి. 2021, 2022లో ఇదే సమయంలో నీటి నిల్వలు వరుసగా 16.44 శాతం, 9.04 శాతంగా ఉండటం గమనార్హం. ముంబయికి ప్రతిరోజు ఏడు రిజర్వాయర్ల నుంచి 3,800 మిలియన్ల లీటర్ల నీరు సరఫరా అవుతోంది. ఇదిలా ఉంటే ఈ యేడాది రుతుపవనాల రాక ఆలస్యమైంది. ఈ ఆదివారమే ముంబయిని వర్షాలు పలకరించాయి. నగరంలో వర్షాల తీవ్రత పెరిగిందని, రానున్న అయిదు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని బిఎంసి వెల్లడించింది. దీంతో నీటికోత నిర్ణయంలో మార్పు జరగవచ్చని తెలుస్తోంది.

# ఉమ్మడిశిక్షాస్మృతిపై ముస్లిం లా బోర్డు ఆగ్రహం

## అర్ధరాత్రి భేటీ - కీలక నిర్ణయం




**భోపాల్, జూన్ 28:** దేశంలో ఉమ్మడి పౌరస్మృతి అమలు కోసం కేంద్రం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రధాని మోడీ మంగళవారం మధ్యప్రదేశ్‌లో ఉమ్మడి పౌరస్మృతికి మద్దతుగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ దేశం రెండు చట్టాలపై ముందుకు సాగలేదంటూ ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు కాకరేపుతున్నాయి. వీటిపై ఇప్పటికే విపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. మోడీ కామెంట్స్‌పై మంగళవారం అర్ధరాత్రి సమావేశమైన ముస్లిం పర్సనల్ లా బోర్డు సుదీర్ఘంగా చర్చించింది. భారత్‌లో ఉమ్మడి పౌరస్మృతి అమలు కోసం ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో మంగళవారం అర్ధరాత్రి ముస్లిం పర్సనల్ లా బోర్డు అత్యవసరంగా భేటీ అయింది. ప్రధాని మోడీ మంగళవారం భోపాల్‌లో బిజెపి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఒకే దేశంలో రెండు చట్టాలు పనిచేయ వని, రాజ్యాంగం పౌరులం దరికీ సమాన హక్కులను ప్రస్తావిస్తున్నదని, సుప్రీంకోర్టు తీర్పులు కూడా ఏకరీతి చట్టాలను కోరుతున్నాయని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై ముస్లిం లాబోర్డు చర్చించింది. దాదాపు మూడు గంటల పాటు ముస్లిం పర్సనల్ లాబోర్డు ప్రధాని వ్యాఖ్యలపై చర్చించింది. దీనికి సంబంధించిన చట్టపరమైన అంశాలను వారు చర్చించారు. న్యాయవాదులు, నిపుణులు చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకుని లా కమిషన్‌కు తమ అభిప్రాయాలను సమర్పించాలని ముస్లిం లా బోర్డు నిర్ణయించింది. ప్రభుత్వం త్వరలో ముసాయిదా బిల్లును తీసుకురావాలని యోచిస్తున్నట్లు నివేదికలు వస్తున్న నేపథ్యంలో ఇందులో భాగస్వాముల అభిప్రాయాలను కోరుతూ లా కమిషన్ సంప్రదింపుల ప్రక్రియ కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో లా కమిషన్‌కు తమ అభిప్రాయాలు చెప్పాలని ముస్లిం పర్సనల్ లా బోర్డు నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి పౌరస్మృతి అనేది దేశంలోని ప్రతి ఒక్కరికీ వంచే మతం-ఆధారిత వ్యక్తిగత చట్టాలు, వారసత్వం, దత్తత, వారసత్వ నియమాలను నిర్దేశిస్తుంది. అలాగే రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 భారతదేశ భూభాగం అంతటా ఒకే విధమైన పౌర కోడ్‌ని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించింది. ఈ నేపథ్యంలో ఉమ్మడి పౌరస్మృతి అమలుకు కేంద్రం సిద్ధమవుతోంది.

# అమెరికాలో నగరాలను కమ్మేస్తున్న కెనడా కార్చిచ్చు పొగ!

**వాషింగ్టన్, జూన్ 28:** కెనడాలో వ్యాపించిన కార్చిచ్చు అమెరికాలోని నగరాలకూ కష్టాలను తీసుకొచ్చింది. కెనడా నుంచి దట్టమైన పొగ అమెరికా నగరాలకు చేరుకొంది. దీంతో అక్కడ గాలి నాణ్యత గణనీయంగా పడిపోయింది. గ్రేట్ లేక్, మధ్య, తూర్పు అమెరికాల్లో ఈ పొగ ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. వాతావరణ రక్షణసంస్థ ఎయిర్‌నౌడాట్‌కామ్ ప్రకారం ఇల్లినాయిస్, లోయర్ మిషిగాన్, దక్షిణ విస్కన్సన్‌లో గాలి నాణ్యత దారుణంగా ఉన్నట్లు తెలుస్తోంది. మంగళవారం మధ్యాహ్నం షికాగో, డెట్రాయిట్, మిల్వాకీలో గాలి నాణ్యత అత్యల్పస్థాయికి చేరిందని



పేర్కొన్నారు. మిన్నెసోటలో 23వ సారి మంగళవారం గాలి నాణ్యత హెచ్చరికలను జారీచేశారు. బుధవారం రాత్రి వరకూ వాతావరణం ఇలానే ఉంది. ఇక మిన్నియాపోలీస్, సెయింట్ పాల్‌లో కూడా గగనత మార్గాలు మొత్తం ఇలానే ఉంటాయని మిషిగాన్ వాతావరణ శాఖ హెచ్చరించింది. పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు వీలైనంత వరకు ఇళ్లలోనే ఉండాలని షికాగో ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసింది. దీంతో చాలా వరకు డేకేర్ సెంటర్లు, క్రీడా ప్రాంగణాలు మూసివేశారు. సాధారణంగా అత్యవసర సేవలు అందించే ఫ్లైట్ ఫర్ లైఫ్' సంస్థ విస్కన్సన్‌లో ఓ ప్రమాదం కాల్‌కు స్పందించలేదు. వైమానిక విభాగం నిబంధనల ప్రకారం కనీసం 3.2 కిలోమీటర్ల మేరకు మార్గం కనిపిస్తేనే ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం 2.4 కిలోమీటర్ల మార్గం మాత్రమే కనిపిస్తోంది. కెనడాలో ప్రభుత్వ నివేదికల ప్రకారం 76,129 చదరపు కిలోమీటర్లలో అడవులు, ఇతర ప్రదేశాల్లో కాలిపోయాయి. ఈ అడవుల్లో కార్చిచ్చు జూన్ 1వ తేదీన మొదలైంది. 1989లో వచ్చిన కార్చిచ్చు కారణంగా రికార్డుస్థాయిలో 75,596 కిలోమీటర్ల మేరకు అడవి అగ్నికి ఆహుతైంది. ఈ సారి కార్చిచ్చు దానిని మించిపోయింది.

# ప్రజల దృష్టి మరల్చడానికే ఉమ్మడిశిక్షాస్మృతి ప్రస్తావన

## కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం

**న్యూఢిల్లీ, జూన్28:** దేశంలో ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేయాల్సిన ఆవశ్యకత ఉందంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేసిన వ్యాఖ్యలకు ప్రతిపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం కూడా దీనిపై ఘాటుగా స్పందించారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, అల్లర్ల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే మోడీ యూసిసి ప్రస్తావించారని దుయ్యబట్టారు. దీన్ని బలవంతంగా ప్రజలపై రుద్దితే ప్రజల్లో వర్గ విభజనలు మరింతగా పెరుగుతాయన్నారు. ఉమ్మడి పౌరస్మృతి అంటే ఓ సాధారణ ప్రయోగం అని ప్రధాని భావిస్తున్నారు. లా కమిషన్ నివేదికను ఆయన చదవాలి. ప్రస్తుత పరిస్థితుల్లో యూసిసి సాధ్యం కాదని ఆ నివేదిక చెబుతోంది. బిజెపి నేతల మాటలు, చర్యల వల్ల దేశం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ప్రజలపై యూసిసిని బలవంతంగా రుద్దడం వల్ల ప్రయోజనాలు ఉండవు అని చిదంబరం విమర్శించారు. ఉమ్మడి పౌరస్మృతి అనేది ఓ ఆశాజనిత లక్ష్యం లాంటిది అని ఆయన అభిప్రాయపడ్డారు.



# అగ్నివీర్‌గా బిజెపి ఎంపి రవికిషన్ కుమార్తె!



**న్యూఢిల్లీ, జూన్ 28:** ప్రముఖ నటుడు, బిజెపి ఎంపి రవికిషన్ కుమార్తె ఇషితా శుక్లా సైన్యంలో చేరారు. త్రివిధ దళాల్లో సైనిక నియామకాల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అగ్నిపథ్ పథకం కింద ఆమె అగ్నివీర్‌గా మారారు. ఈ విషయాన్ని రవికిషన్ సామాజిక మాధ్యమాల్లో వెల్లడిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఢిల్లీ డైరెక్టరేట్‌కు చెందిన 7 గర్ల్స్ బెటాలియన్ లో ఆమె సభ్యురాలని వెల్లడించారు. ప్రస్తుతం ఆమె వయసు 21 సంవత్సరాలు. రవికిషన్ చెప్పిన ఈ వార్తతో నెట్టింట్లో కామెంట్ల వర్షం కురిసింది. ఒక స్టార్ కూతురు అయిన ఆమె ఇలా భిన్నమైన కెరీర్ ఎంచుకోవడాన్ని అభినందించారు. ఆమె ప్రయాణం దేశ యువతకు స్ఫూర్తి అంటూ ఎంపి సహచరులు ప్రశంసించారు. సినిమా పరిశ్రమకు చెందిన నటీనటుల పిల్లల్లో కొందరైనా భిన్నమైన రంగాన్ని ఎంచుకుంటున్నందుకు సంతోషం. ఆమెకు అభినందనలు అని ఒకరు రాసుకొచ్చారు.

# కంటి పరీక్షల్లో ప్రభుత్వం రికార్డ్

## సరోజినిదేవి కంటి ఆసుపత్రిలో ఫ్యాకో మిషన్ల ప్రారంభం, రాష్ట్ర వ్యాప్తంగా 12 యంత్రాలకు మొత్తం రూ.3 కోట్ల 46 లక్షలు:మంత్రి హరీష్‌రావు



బుధవారం సరోజినిదేవి కంటి ఆసుపత్రిలో ఫ్యాకో మిషన్‌లను ప్రారంభిస్తున్న మంత్రులు తన్నీరు హరీష్‌రావు, మహమూద్ అలీ

**హైదరాబాద్ (మెహిదీపట్నం), జూన్ 28, ప్రభాత వార్త:** కంటి పరీక్షల్లో ప్రభుత్వం ఆల్ టైం రికార్డు సృష్టించిందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. కంటి సమస్య లతో బాధపడుతున్న పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 12 ఫ్యాకో మిషన్లను ప్రభుత్వం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. మెహిదీపట్నం సరోజినిదేవి కంటి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన 2 ఫ్యాకో మిషన్ల ప్రారంభోత్సవానికి హోంమంత్రి మహమూద్ అలీతో కలిసి మంత్రి తన్నీరు హరీష్‌రావు ముఖ్య అతిథులుగా హాజరై ఫ్యాకో మిషన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తన్నీరు హరీష్‌రావు మాట్లాడుతూ కాటరాక్ట్ సర్జరీల నిర్వహణలో ఈ అత్యాధునిక ఫ్యాకో మిషన్లు ఎంతో సహాయం చేస్తాయన్నారు. అల్ట్రా సౌండ్ పరిజ్ఞానంతో పనిచేసే ఈ యంత్రాల ద్వారా సర్జరీలు సులభంగా, వేగంగా చేసేందుకు అవకాశం లభించడంతో పాటు సర్జరీ తరువాత రోగులు కూడా తొందరగా కోలుకుంటారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 12 యంత్రాలను ఏర్పాటు చేశామని, వీటన్నింటిని ఒకేసారి ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు. సరోజినిదేవి కంటి ఆసుపత్రిలో 2 యంత్రాలతో పాటు మలక్‌పేట్ ఏరియా ఆసుపత్రి, మహబూబ్‌నగర్, వరంగల్, నిజామాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్, కరీంనగర్, వికారాబాద్, నల్లగొండ, ఖమ్మం జిల్లాలో ఒక్కో యంత్రం అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఒక్కో మిషన్ విలువ రూ.28 లక్షల 85 వేల ఉంటుందని, మొత్తం 12 మిషన్లకు రూ.3 కోట్ల 46 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. వీటిని అందుబాటులోకి తేవడం ద్వారా రూ.30 నుండి 40 వేలు అయ్యే ఖర్చు పేదలకు ఉచితంగా అందనుందని తెలిపారు. 100 పని దినాల్లో కోటి 62 లక్షల మందికి కంటి పరీక్షలు చేయడంతో పాటు అందులో దృష్టి లోపం ఉన్న 40.59 లక్షల మందికి అద్దాలు పంపిణీ చేయడం, 22.51 లక్షల మందికి ఉచితంగా మందులు అందించడం గొప్ప కార్యక్రమన్నారు. ఇంత పెద్ద మొత్తంలో కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, మందులు, పంపిణీ చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి తప్ప ప్రపంచంలో మరే ప్రభుత్వానికి లేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి, నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెరాజ్, సరోజినిదేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.వి. రాజలింగం, ఆర్ఎంఒ నజాఫీ బేగం, హెచ్ఓడి మోదిని డాక్టర్ల బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# కాలువలు నిర్మించకుండా సాగునీరెలా ఇస్తారు?

## అభివృద్ధిపై బహిరంగ చర్చకు వచ్చే దమ్ము ప్రభుత్వానికి ఉందా: కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**హుస్నాబాద్,జూన్28,ప్రభాతవార్త:** అతి త్వరలోనే గౌరవెల్లి ప్రాజెక్టులో నీరు నింపి రైతులకు సాగునీరు అందిస్తామంటున్న ప్రభుత్వం అసలు కాలువలు నిర్మించకుండా సాగునీరు ఎలా అందిస్తుందో ఈ ప్రాంత రైతాంగానికి సమాధానం చెప్పాలని కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డ తర్వాత హుస్నాబాద్‌కు మొదటి సారి ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చిన సందర్భంలో గౌరవెల్లి ప్రాజెక్టు వద్ద కుర్చీ వేసుకుని కూర్చొని గౌరవెల్లి,గండిపల్లి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చి పదేళ్లు గడుస్తున్నా పూర్తి చేయలేక పోయారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసిందని ప్రశ్నించే ప్రభుత్వానికి కాంగ్రెస్ హయాంలో..బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు వచ్చే దమ్ముందా అని సవాలు విసిరారు. ప్రస్తుత రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షునిగా ఉన్న కరీంనగర్ మాజీ ఎంపి వినోద్ కుమార్ హుస్నాబాద్‌కు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. తాను ఎంపిగా ఉన్నప్పుడు హుస్నాబాద్ నియోజకవర్గానికి ఏం చేశానో ప్రజలకు తెలుసన్నారు.తెలియని వారు వస్తే చేసిన అభివృద్ధిని చూపిస్తామన్నారు.జిల్లేల హుస్నాబాద్‌కు వచ్చిన మంత్రి కేటీఆర్ చర్చిఫేషన్‌లో జరిగిన అభివృద్ధి పై అక్కడికి వెళ్లి చూద్దా మన్నారని దానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. వచ్చే ఐదు నెలల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణానికి కాలపరిమితి నిర్ణయించి పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి,సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య,ఆ పార్టీ కౌన్సిలర్లు, అక్కన్న పేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డితో పాటు ఆయా మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్

## కెసిఆర్‌ది పూటకో మాట రోజుకో వేషం

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:** జిత్తులమారి కెసిఆర్‌ది పూటకో మాట రోజుకో వేషం అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. కాంగ్రెస్, బిజెపితో దోర దోస్తానా అంటేనే జట్టు. అందుకోసమే కాళ్ల అన్నట్లు ఉండవన్నారు. రెండుపార్టీలతో కలిసి నటించే దొరకు సినిమాలు ఇచ్చే సర్టిఫికెట్ ఎబిబి అన్నారు. అసలైనకి రంగు మార్చే ఊసరవెల్లి కెసిఆర్ అన్నారు. మీరు ప్రజల పక్షం అని చెప్పుకోవడానికి సిగ్గు ఉండాలే అన్నారు.రుణమాఫీ అంటూ 31లక్షలమందిని మోసం చేశారని, తొమ్మిది సంవత్సరాలలో 9000 మంది రైతులను మోసం చేశారన్నారు. వరి వేస్తేఉరి, దళితులకు మూడు ఎకరాలు, మైనార్టీలకు రిజర్వేషన్లు, గిరిజనులకు పోడు పట్టాలు, జనాలను పట్టి పీడించే బిఆర్ఎస్ దొంగల పక్షం అన్నారు. ఆత్మగౌరవం పేరు చెప్పి తన్ని తరిమేస్తారన్న ఏవోటే రాజకీయం వేస్తే మీరు, తెలంగాణ ప్రజల పక్షం అంటే నమ్మేంత పిచ్చోలు ఎవరూ లేరు అన్నారు.



## గాంధీభవన్‌లో పివికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు 102 జయంతి సందర్భంగా గాంధీభవన్‌లో నేతలు నివాళులు అర్పించారు. గాంధీ భవన్‌లో పీవీ నర్సింహారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్‌లు మహేష్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్‌యాదవ్, సీనియర్‌నేతలు టి.కుమార్‌రావు, క్రాంతి, మెట్టు సాయికుమార్, డిసిసి అధ్యక్షులు అనిల్‌కుమార్, వినోద్‌కుమార్ కల్వసుజాతలు పాల్గొని నివాళుల అర్పించారు.

# పివి ఘాట్‌ను కూల్చేస్తామని ఓవైసి అంటే ఎందుకు స్పందించలేదు

## మేం స్పందిస్తే మతతత్వ వాదులు అంటారా?

## కాంగ్రెస్ పివిని అవమానిస్తే, కెసిఆర్ ఇంకా అమానిస్తూనే ఉన్నారు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

## నెక్లెస్ రోడ్డులో పివి నర్సింహారావుకు నివాళులు అర్పించిన బండి

**హైదరాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:**ముఖ్యమంత్రి కెసిఆర్ అంటేనే మోసానికి ప్రతీక అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ప్రతి రోజు ఎవరిని మోసంచేద్దా? ఏ కులం ఓట్లు కొల్లగొడదామా అనే ఆలోచన తప్ప ప్రజలకు మంచి చేయాలనే తపన లేదన్నారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్రాహ్మణ ఓట్లను చీల్చేందుకు పివి జపంచేసి కెసిఆర్ ఆఎన్నికల్లో గెలిచాక మళ్లీ పివి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను హాజరుకావడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ పివిని అవమానిస్తే కెసిఆర్ మాత్రం ఇంకా పీవీని అవమానిస్తూనే ఉన్నాడని పేర్కొన్నారు. భారత మాజీ ప్రధాని, పివి నర్సింహారావు 102వ జయంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పివి ఘాట్‌లో బండి సంజయ్ కుమార్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తమిళనాడు సహాయ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ డా.రాంచందర్‌రావు, మాజీ ఎమ్మెల్సీ చింతలరాంచంద్రారెడ్డి, పార్టీ కోశాధికారి శాంతికుమారి, రాష్ట్ర అధికార ప్రతినిధులు ఎన్‌వి సుభాష్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గీతామూర్తితో కలిసి మీడితో మాట్లాడారు. పివి నర్సింహారావు గొప్ప వ్యక్తి, బహుభాషా కోవిదుడు, దక్షిణ భారతదేశం నుంచి తొలి ప్రధాని అన్నారు. ఆయన జీవితాంతం సంస్కారవంతంగా జీవిస్తూ ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన తెలంగాణ బిడ్డ కావడం మనందరికి గర్వకారణం అన్నారు. దేశమంతా పివి జయంతిని నిర్వహిస్తూ ఆయనను స్మరించుకుంటుంటే కాంగ్రెస్ పట్టించుకోవడం లేదన్నారు. ఆయన మరణించిన సమయంలో దహన సంస్కారాలు సరిగా నిర్వహించకుండా అవమాన పరిచిందన్నారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో బ్రాహ్మణుల ఓట్లను చీల్చేందుకు జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారన్నారు. బ్రాహ్మణ సమాజం కెసిఆర్ రాజకీయాలను గుర్తుంచుకోవాలన్నారు. జిహెచ్ఎంసి ఎన్నికల సమయంలో పివిఘాట్‌ను కూల్చేస్తామని ఓవైసి హెచ్చరించినా కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఆ వ్యాఖ్యలు విన్నవాడు, చూసినవాడు, ఖండించనోడు లౌకికవాది అట. ఖండించిన వాళ్లు మాత్రం మతతత్వవాదులంటా అన్నారు. పివి, ఎన్‌టిఆర్ ఘాట్‌లపై చేయి వేస్తే ఖబర్దార్ అని స్పందిస్తూ దానిని ఓటు బ్యాంకు రాజకీయాలతో ముడిపెట్టడం సిగ్గు చేటు అన్నారు. పివికి భారతరత్న సంగతి కాదు, ముందు పివి ఘాట్‌కు వెళ్లి నివాళులు అర్పించాలన్నారు.




## తెలంగాణలో, కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### టిపిసిసి అధికార ప్రతినిధి కల్వ సుజాత

**హైదరాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికలలో తెలంగాణతో పాటు, కేంద్రంలో కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ ఆపలేరని టిపిసిసి అధికార ప్రతినిధి కల్వ సుజాత అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మోడి, కెసిఆర్‌లు ఒక్కటేనని, దేశంలో, తెలంగాణలో కాంగ్రెస్ బలపడుతున్న సమయంలో కలిసి దష్టపన్నాగం చేస్తున్నారన్నారు. పాట్నాలో బిజిపేతర పక్షాలన్ని ఒక్కటై దేశంలో బిజెపికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న తరుణలో బిఆర్ఎస్ ఆ కూటమిని దెబ్బతీసేందుకు కెటిఆర్ ఢిల్లీలో రాజకీయాలు చేశారన్నారు. మధ్యప్రదేశ్‌లో పిఎంమోడి కెసిఆర్ గురించి మాట్లాడారు. బిఆర్ ఎస్‌కు ఓటేస్తే కెసిఆర్ బిడ్డ కవిత ఒక్కతే బాగుపడుతుందన్నారు.బిజెపికి ఓటేస్తే మీ కుటుంబమంతా బాగుపడుతుందని మోడిఅన్నారు. మధ్యప్రదేశ్‌లో కెసిఆర్, బిఆర్ఎస్ ఎక్కడ ఉందన్నారు. అక్కడ కెసిఆర్ ప్రస్తావన ఎందుకున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఘన విజయం సాధించిన తరువాత తెలంగాణలో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో నమ్మకం పెరిగింది. దాంతో బిజెపి, బిఆర్ఎస్‌లు దొంగనాటకాలకు తెరలేపాయన్నారు.



బుధవారం నెక్లెస్‌రోడ్డులోని పివిజ్ఞానభూమి వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి తలసాని

## సిఎం కెసిఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

### టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి మండిపడ్డారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ మోడల్ అంటూ హైదరాబాద్ అభివృద్ధిని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎంత మందికి ఇచ్చారో మంత్రి కెటిఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీ పేరుతో తెలంగాణ ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారన్నారు. తొమ్మిది సంవత్సరాల పాలనలో మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ప్రజలు ఇంటికి పంపడం ఖాయమన్నారు. తెలంగాణ అభివృద్ధి అంతా పైన పటారం లోన లొటారంగా మారిందన్నారు. టిపిసిసి అధికార ప్రతినిధి సామ రాంమోహన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితి లేదన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల విద్యపై 14.8శాతం ఖర్చు చేస్తుంటే తెలంగాణ ప్రజలు ఏడు శాతం మాత్రమే ఖర్చు చేస్తుందన్నారు. తెలంగాణలో విద్యా, వైద్యం భారంగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ 2004లో అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన మాట ప్రకారం ఒక్క సంతకంతో రైతు రుణమాఫీ చేసిందన్నారు. తెలంగాణ ప్రజలకు ఐదు లక్షల కోట్ల అప్పును బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. నీళ్ల నుంచి అమర వీరుల స్థూపం వరకు తెలంగాణ అవినీతిమయంగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరస్తుందన్నారు. ఈ సమావేశంలో శ్రీరంగం సత్యం, అవేలి దామోదర్‌లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సినీ నటి మంచు లక్ష్మి

## జోగుళాంబ గద్వాలలో 'టీచ్ ఫర్ చేంజ్'

### 30పాఠశాలలను దత్తత తీసుకున్న సినీ నటి మంచు లక్ష్మి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్28, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా రాణించాలని, ఇంగ్లీష్‌లోనూ సులభంగా మాట్లాడాలని అందుకు తమ వంతుగా పూర్తి సహకారం అందిస్తామని సినీ నటి మంచులక్ష్మి అన్నారు. జోగుళాంబగద్వాల జిల్లాను బుధవారం ఆమె సం దర్శించారు.ఈ మేరకు నూతనకలెక్టరేట్‌లో కలెక్టర్ వల్లూరుక్రాంతితో సమావేశ మయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'టీచ్ ఫర్‌చేంజ్ ' అనే తమ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గద్వాల జిల్లాలో 30 పాఠశాలలను ఇందులో భాగంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈమేరకు కలెక్టర్ సమక్షంలో అగ్రిమెంట్‌పై సంతకం చేశారు. ఎంపిక చేసిన పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు ఆంగ్ల బోధన ఉంటుందని,పాఠశాలలకు టీవీ,వాల్ పెయింటింగ్, కార్పెట్స్,బోధనా సామగ్రి అందజేస్తామన్నారు.ఇప్పటికే తాము యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించిన కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇచ్చాయన్నారు. కార్యక్ర మంలో డీఈవో సిరాజుద్దీన్, అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# స్టాండింగ్ కమిటీలో 18 అంశాలకు ఆమోదం

**హైదరాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సమావేశంలో 18 అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారు. బుధవారం మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో 18 అంశాను ఆమోదించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని సూచించారు. నగరంలో రహదారులు, మజీదులను శుభ్రం చేయాలని, రహదారులపై పేరుకుపోయి చెత్తను తొలగించేందుకు అన్ని చర్యలు చేపట్టాలన్నారు. కొత్తగా ఏర్పాటైన వార్డు కార్యాలయాల అధికారులు పబ్లిక్ గ్రీవెన్స్‌ను స్వీకరించి నిర్ణీత కాలంలో పరిష్కరించేలా జోనల్ కమిషనర్లు పర్యవేక్షించాలన్నారు. వార్డు కార్యాలయాలపై స్థానిక కార్పోరేటర్లకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ లోకేష్‌కుమార్, ఈవిడిఎం డైరక్ట్ ప్రకాష్‌రెడ్డి, అదనపు కమిషనర్లు సరోజ, విజయలక్ష్మి, జయరాజ్‌కెనడీ, సిసిసి దేవేందర్‌రెడ్డి, జోనల్ కమిషనర్ పంకజ, శ్రీనివాస్‌రెడ్డి, మమత, స్రామాట్ అశోక్, శంకరయ్యలు పాల్గొన్నారు. స్థాయి సంఘం సభ్యులు శాంతి సాయిజెన్ శేఖర్, సయద్ సోహెల్ ఖాద్రీ, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, మహ్మద్ అబ్దుల్ ముక్తర్, మహ్మమ్మద్ రషీద్, ఫరాజుద్దిన్, సునీత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు. - సనత్‌నగర్ సర్కిల్ దాసారం బస్తీ వార్డు నెంబరు 100లో రూ.600లక్షల వ్యయంతో మల్టీపర్‌పస్ ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి తేది 30.05.22. 20.09.200 జరిగిన స్టాండింగ్ కమిటీలో తీర్మానం చేసిన నేపథ్యంలో అక్కడి నుంచి పాన్ బజాన్ బేగంపేట్ సర్కిల్ వార్డు నెంబరు 148 రాంగోపాల్ పేటలో గల జిహెచ్ఎంసికి చెందిన ఓపెన్ ప్లేస్‌లో స్థలం మార్పు చేసి 450 గజాలలో రూ.490లక్షల రివైజ్డ్ అంచనా వ్యయంతో నిర్మాణం చేపట్టేందుకు కమిటీ ఆమోదం. వీటితో పాటు పలు ప్రాంతాలలో రహదారుల విస్తరణ, ఆస్తుల సేకరణకు సభ్యులు ఆమోద ముద్ర వేశారు.

# అన్నిరంగాల్లో రాణిస్తున్న మహిళలు

## మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాకాటి సునీతా లక్ష్మారెడ్డి

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 28 ప్రభాతవార్త :** ఆడపిల్లకు చదువెందుకు అనే దగ్గర నుండి చదివేందుకే అమ్మాయిలు అనే పరిస్థితి వచ్చిందని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాకాటి సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. భారతదేశ 75ఏళ్ల ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో బుధవారం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళా మందిరంలో మహిళల హక్కులు, సాధికారతపై ఉద్యోగ ఉపాధికల్పనతోనే మహిళా సాధికారిత అంశంపై జరిగిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ ఆకాశంలో సగభాగమైన మహిళలు, బాలికలు సంపూర్ణ విద్యావంతులు కాకపోతే ఆ సమాజం అభివృద్ధి ఆగిపోతుందని స్పష్టంచేశారు. లింగ వివక్షతలేని సమాజ నిర్మాణ బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందన్నారు. విద్యార్థినులకు పోటీపరీక్షల్లో శిక్షణ, కంప్యూటర్, డాటాసైన్స్, జావా తదితర అంశాల్లో తర్ఫీదు, ప్రత్యేకంగా కరెంట్ అఫైర్స్, న్యూమరికల్, మెంటల్ ఎబిలిటీ, స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు, మాక్ ఇంటర్వ్యూలు, క్విజ్‌పోటీలో నిర్వహిస్తూ వారిని మెరికలుగా తీర్చిదిద్దుతున్నారని సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యులు కె. ఈశ్వరిబాయ్, కటారి రేవతిరావు, డైరెక్టర్ శారద, కార్యదర్శి కృష్ణకుమారి, డిఆర్డివో స్వర్ణలత, హైకోర్టు అడ్వకేట్ మంజుష, కృష్ణవేణిపాల్గొన్నారు.




బుధవారం అవగాహన సభలో ప్రసంగిస్తున్న సునీతా లక్ష్మారెడ్డి, ఈశ్వరిబాయ్, రేవతిరావు, శారద, కృష్ణకుమారి, స్వర్ణలత తదితర అతిథులు



పాలశీతలీకరణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సోమభరత్ కుమార్, కలెక్టర్ రవినాయక్

## పాడి పరిశ్రమ ద్వారా నిరంతరాదాయం..

### రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య ఛైర్మన్ సోమభరత్ కుమార్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్28, ప్రభాతవార్త:**మహారాష్ట్రలోని ఒక్కో గ్రామంలో సుమారు 10వేల లీటర్ల పాలను ప్రతి రైతు విక్రయిస్తున్నారని, పాడి వల్ల రైతులకు నిరంతర ఆదాయం వస్తుందని రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య ఛైర్మన్ సోమభరత్ కుమార్ అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో విజయ డెయిరీ ఎండీ అదేర్ సిన్హా, కలెక్టర్ జి రవినాయక్, జెడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డితో కలిసి రూ.2.80కోట్ల రూర్బన్ నిధులతో నిర్మించిన విజయ డెయిరీ పాల శీతలీకరణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, వ్యవసాయానికి అదనంగా పాడి పరిశ్రమ వస్తే బాగుంటుందన్నారు. గండీడ్ మండలంలో 1000 మంది రైతులకు ముద్ర రుణాలిచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

# జులై 4న నగరానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాక

## హకీంపేట్ ఎయిర్‌పోర్టు పరిధిలో ఏర్పాట్లపై సమీక్షించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 28, ప్రభాతవార్త:** జులై 4వ తేదీన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ పర్యటన నిమిత్తం మేడ్చల్ జిల్లా పరిధిలోని హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు ప్రత్యేక విమానంలో విచ్చేస్తున్నందున జిల్లా అధికార యంత్రాంగం పకడ్బందీగ అన్ని ఏర్పాట్లు చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ ఆదేశించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డితో పాటు జిల్లా అధికారులతో భారత రాష్ట్రపతి రాక సందర్భంగ హకీంపేట్ ఎయిర్‌పోర్టు పరిధిలో ఏర్పాట్ల నిమిత్తం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు హకీంపేట్ విమానశ్రయానికి జులై 4న ప్రత్యేక విమానంలో విచ్చేస్తున్నందున దీనికి సంబంధించి హకీంపేట్ ఎయిర్‌పోర్టు పరిధిలో ఆయా శాఖల అధికారులు అప్రమత్తంగ ఉండి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ముందస్తుగానే చేపట్టాల్సిన పనులు ప్రణాళిక బద్దంగ అన్ని కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో రోడ్ల మరమ్మతు పనులు, బారికేడింగ్ చేపట్టాలని ఆర్అండ్‌బి ఇఇ శ్రీనివాస్‌మూర్తిని కలెక్టర్ ఆదేశించారు. పటిష్టంగ పోలీస్ బందోబస్తును సంబంధిత పోలీస్ అధికారులకు ఆయన సూచించారు. రాష్ట్రపతి వచ్చినప్పటి నుంచి తిరిగి వెళ్లే వరకు హకీంపేట్ ఎయిర్‌పోర్టులో అన్ని రకాల ఏర్పాట్లు జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. అధికారులు ఏర్పాట్ల విషయంలో భాధ్యతాయుతంగ వ్యవరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిఆర్ఒ లింగ్యానాయక్, ఆర్అండ్‌బి ఈఈ శ్రీనివాస్‌మూర్తి, డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ శ్రీనివాస్, కీసర ఆర్డీఒ రవి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్రపతి రాక సందర్భంగ ఏర్పాట్లపై అధికారుల సమీక్ష నిర్వహిస్తున కలెక్టర్ అమోయ్‌కుమార్, పాల్గొన్న అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి

# ధరణిలో లొసుగులున్నాయి అందుకే సమాధానాలు ఇవ్వడం లేదు

## రూ.40వేల కోట్ల ప్రభుత్వం సొమ్ము బినామీల చేతుల్లోకి

### కిసాన్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:** అవినీతి, దళారి వ్యవస్థని తీసేయడానికి ధరణి తెచ్చామని సిఎం కెసిఆర్ చెప్పారని కానీ ధరణిలో లోపాలపై ఆధారాలతో సిఎంకి వివరించినా పట్టించుకోవడం లేదని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ధరణికి సంబంధించి తాము అడిగే ప్రశ్నకు సమాధానం చెప్పాలన్నారు. అమరవీరుల స్థూపం వద్ద తేది, సమయం, పెట్టాలని, తెలంగాణ కోసం పోరాడిన పెద్దలు ఉన్నారు కాంగ్రెస్ నుంచి మేము వస్తామన్నారు. మంత్రి కెటిఆర్ అడిగిన దానికి సమధానాలు చెప్పాలన్నారు. ధరణిలో లోపాలపై ఆధారాలతో సహా సిఎం ముందుంచామన్నారు. ధరణిపై సిఎస్ సోమేష్‌కుమార్‌కు కాంగ్రెస్ నేతలతంతా మూడు పేజీల నోట్ ఇచ్చామన్నారు. అయితే దీనిపై సమాధానం ఇవ్వడం లేదని, ధరణిలో లోపాలు ఉన్నాయని అందుకే సమాధానం ఇవ్వడం లేదన్నారు. ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు. రికార్డులు తారుమారు చేశారన్నారు. రూ.40కోట్ల ప్రభుత్వం సొమ్ము బినామీలకు వెళ్లిందన్నారు. దేవాలయానికి 1022 ఎకరాల భూమిని ఒక పెద్దాయని ఇస్తే దాన్ని ఫార్మకి ఇచ్చారన్నారు. కాంగ్రెస్ హయాంలో పేదలకు 24లక్షల ఎకరాల అసైన్డ్ భూములను పంచిందన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో 1500 ఎకరాల అసైన్డ్ భూమి చట్ట విరుద్ధంగా 600 ఎకరాలు అమూల్ కంపెనీకి గంగుల కమలాకర్ 50 ఎకారాలు ఇచ్చారన్నారు. ఓఆర్ఆర్ లీజు విషయంలో అభియోగం వచ్చినప్పుడు మంత్రి సమాధానం ఇవ్వాలని, అధికారం ఎలా ఇస్తారన్నారు. అరవింద్‌కుమార్ అవినీతి అధికారి, మాట్లాడితే వివరాలు ఇవ్వకుండా కేసు వేస్తామనడం ఏమిటన్నారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధులు శ్రీరంగం సత్యం, కృష్ణ తేజ, కల్వసుజాత, వచన్, దామోదర్ అవేలిలు పాల్గొన్నారు.



## ఉల్టారథ్‌యాత్రలో ఘోరప్రమాదం

### 133 కెవిలైన్ రథాన్ని తాకడంతో విద్యుత్‌షాక్

### ఆరుగురు మృతి, మరో 15మందికి తీవ్ర గాయాలు

**అగర్తలా, జూన్ 28:** జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తున్న క్రమంలో భక్తులు, యాత్రీకులు లాగుతున్న రథం 133 కెవి విద్యుత్‌వైరును తాకడంతో ఆరుగురు చనిపోయారు. వారిలో ఇద్దరుచిన్నారులు కూడా ఉన్నారు. మరో 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. త్రిపురలోని ఉనాకోటిజిల్లాలో బుధవారం జరిగిన ఈ సంఘటనతో అత్యంత ఉత్సాహంతో జరిగిన రథయాత్ర కాస్తా విషాదంగా మారిపోయింది. పోలీసుల వివరాలప్రకారం సాయంత్రం 4.30 గంటలకు ఈ రథయాత్ర ప్రమాదం కుమార్‌ఘాట్ ప్రాంతంలోజరిగింది. జగన్నాథుని తిరుగు రథయాత్రసందర్భంగా ఈప్రమాదంజరిగింది. ఈ యాత్రలో ఏర్పాటుచేసిన ఇనుపక వచంతో తయారుచేయడంతో ఆ రథం శిఖరభాగం 133 కెవిలైన్‌ను తాకింది. దీనితో ఒక్కసారిగా విద్యుత్‌షాక్‌కు గురయి ఘోరప్రమాదం సంభవించిందని పోలీసులు తెలిపారు. ఇనుముతో తయారుచేసిన రథాన్ని వేలాదిమందిభక్తులు లాగుతున్నారు. ఈక్రమంలోనే ఈ రథం ఒక 133 కెవి ఓవర్‌హెడ్‌కేబుల్‌ను తాకి విద్యుత్‌షాక్‌కు గురయిందని ఇద్దరికి తీవ్ర కాలిన గాయాలు అయినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఆ తర్వాత 12 మందిని కూడా తీసుకువచ్చారని, వారిలో ఆరుగురుచనిపోగా మరో ఆరేడుగురికి తీవ్రంగా కాలిన గాయాలయ్యాయని మొత్తం ఆరుగురు వ్యక్తులు, ఇద్దరుచిన్నారులు చనిపోయినట్లు కైమర్‌ఘాట్ సబ్‌డివిజన్ ఆసుపత్రి వైద్యఅధికారి డా.సంజిత్‌చక్మా వెల్లడించారు. మరో ఆరుగురిని జిల్లాఆసుపత్రికి రిఫర్‌చేసామన్నారు. ముఖ్యమంత్రి మాణిక్‌సాహా ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. ఉల్టారథ్‌యాత్రలో యాత్రీకులు,భక్తులుచనిపో వడం, మరికొందరికి తీవ్రగాయాలు కావడం తనను కలిచివేసిందని సీఎం పేర్కొన్నారు. ఈ కష్టసమయంలో రాష్ట్రప్రభుత్వం బాధిత కుటుంబాల వెన్నంటి నిలుస్తుందన్నారు.తాను ప్రమాద స్థలానికి బయలుదేరి వెళుతున్నట్లు ప్రకటించారు.

## మళ్లీ విద్యుత్ అధికార్ల నిర్లక్ష్యం

## ఇంటి కరెంటు బిల్లు రూ.2,72,151

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** కొందరు విద్యుత్ అధికారుల పనితీరు అపహాస్యం పాలవుతోంది. జరిగిన పొరపాటు పునరావృతం కాకుండా చూడాల్సిన అధికారులు పదే పదే అవే తప్పులను పాల్పడుతుండటం విమర్శలు తావిస్తోంది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఒక ఇంటికి ఏకంగా 2 లక్షల 72 వేల 151 రూపాయల మేర కరెంటు వాడకం బిల్లు జారీ అవ్వడం వివాదాస్పదమవుతోంది. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలో ఓ విద్యుత్ వినియోగదారుల తనకు వచ్చిన కరెంటు బిల్లును చూసి కారుకుతున్నారు. సాయి ప్రశాంత్‌నగర్ కాలనీకి చెందిన జె ప్రభాకర్ 2017 సంవత్సరంలో తన ఇంటిపై రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసుకున్నారు. సోలార్ పవర్ నుండి వచ్చిన కరెంటును తన ఇంటి అవసరాలకు పోగా మిగిలింది నెట్ మీటర్ ద్వారా గ్రిడ్‌కు అనుసంధానం చేసి విక్రయిస్తున్నారు. ఈ కరెంట్ కొనుగోలు చేసేనందుకుగాను ఈ ఏడాది మార్చి నెల వరకు 18 వేల రూపాయలు ప్రభాకర్‌కు విద్యుత్ శాఖ బకాయి పడింది. కాగా ఏప్రిల్ నెలలో విద్యుత్ సిబ్బంది ప్రభాకర్ ఇంటి మీటర్ రీడింగ్ నమోదు చేసి 2 లక్షల 72 వేల 151 రూపాయల మేర బకాయిలు ఉన్నట్లు బిల్లు పంపించి వేశారు. దీంతో ఆయన విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినా సమస్యను అధికారులు పరిష్కరించకుండా ఉదాసీనవైఖరి అవలంబించారు. పైగా విద్యుత్ కనెక్షన్ తొలగిస్తామని నోటీసు కూడా ఇచ్చారు. దీనిపై విద్యుత్ అధికారులు స్పందిస్తూ గతంలో రీడింగ్ నమోదు చేసే సమయంలో సాంకేతికలోపం జరిగిన పొరపాటు వల్ల తప్పుగా బిల్లు వచ్చిందన్నారు. సాంకేతిక టీమ్‌తో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఇటువంటి సంఘటనలు తరచూ జరగడం విద్యుత్ శాఖలో సర్వసాధారణమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## పవర్ ఎక్స్ఛేంజ్ ఎండిగా గంగూలీ

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** పవర్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్ (పిఎక్స్ఐఎల్) మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారిగా సత్యజిత్ గంగూలీని నియమిస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం గంగూలీ నార్త్-ఈస్టర్న్ ట్రాన్స్ మిషన్ కంపెనీ లిమిటెడ్‌లో 2018 నుండి ఈ నెల 26వ తేదీ వరకు మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. గ్రిడ్ మేనేజ్‌మెంట్, పవర్ ప్లాంట్ కార్యకలాపాలు, పవర్ ఎక్స్ఛేంజ్ కార్యకలాపాలు, పవర్ ట్రేడింగ్, పాలసీ అండ్ రెగ్యులేటరీ, వ్యాపార అభివృద్ధి,విస్తరణలో మంచి నైపుణ్యం సంపాదించారు. నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ), వెస్ట్రన్ రీజనల్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ (డబ్ల్యుఆర్ఈబి), పవర్ గ్రిడ్, పవర్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్, లాంకో పవర్ లిమిటెడ్, వేదాంత గ్రూప్, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కమిషన్ (ఓఎన్‌జీసీ), త్రిపుర పవర్ కంపెనీ లిమిటెడ్ (టిపిసిఎల్)లో వివిధ బాధ్యతలు, కీలక స్థానాల్లో పనిచేశారు.గంగూలీ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్, మేనేజ్‌మెంట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా చేశారు. అంతేకాకుండా న్యాయ శాస్త్రంలో పట్టభద్రుడు. విద్యుత్ రంగ సంస్థలలో 35 సంవత్సరాల అనుభవం కలిగి ఉన్నారు.

## మరో రూ.2 వేల కోట్ల అప్పు చేసిన సర్కార్

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మరో 2వేల కోట్ల రూపాయల మేర అప్పు చేసింది. రిజర్వ్ బ్యాంక్ నిర్వహించిన ఈ వేలంలో సెక్యూరిటీ బాండ్లను తనఖా పెట్టి ఈ రుణాన్ని తీసుకుంది. 22 ఏళ్ల కాల పరిమితితో, 7.40 శాతం వార్షిక వడ్డీతో 1,000 కోట్ల రూపాయలు, 28 ఏళ్ల కాల పరిమితి, 7.39 శాతం వార్షిక వడ్డీతో మరో 1,000 కోట్ల రూపాయలు మొత్తంగా 2 వేల కోట్ల రూపాయలను సేకరించింది. కాగా ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్‌లో 12,500 కోట్ల రూపాయల మేర రుణం సేకరించేందుకు తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. దీనికి సంబంధించి ఇప్పటికే రిజర్వ్ బ్యాంక్ మూడు నెలల ఇండికేటివ్ క్యాలెండర్‌లో పేర్కొంది. ఈ రుణాన్ని ఏప్రిల్, మే, జూన్ నెలల్లో సేకరించనుంది. రిజర్వ్‌బ్యాంక్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం బాండ్లను తనఖా పెట్టి ఈ వేలం ద్వారా ఈ మొత్తాన్ని తీసుకోనుంది. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బహిరంగ మార్కెట్‌లో 40,615.68 కోట్ల రూపాయల మేర రుణంగా సేకరించాలని తెలంగాణ సర్కార్ 2023-24 వార్షిక అంచనా బడ్జెట్‌లో వెల్లడించింది. గత 2022-23 ఆర్థిక సంవత్సరంలో 53,970 కోట్ల రూపాయల చొప్పున రుణం సేకరించాలని నిర్ణయించినా, కేంద్ర ఆర్థిక నియంత్రణ కింద విధించిన ఆంక్షల కారణంగా 44,970 కోట్ల రూపాలకే పరిమితం అయింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గత ఏడాది కంటే దాదాపు 4 వేల కోట్ల రూపాయలకు కుదించి 40,615.68 కోట్ల రూపాయలకే పరిమితం అవుతోంది.

## మూడో రోజు రైతు బంధుకు రూ.1,325 కోట్ల జమ

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** రైతు బంధు కింద మూడో రోజు 1,325.24 కోట్ల రూపాయలను విడుదల చేశారు. ఈ మొత్తాన్ని బుధవారం రాష్ట్రంలోని 10 లక్షల 89 వేల మంది రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. వీటి వివరాలను వ్యవసాయ మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. కాగా రైతు బంధు సొమ్మును ఈ నెల 26వ తేదీ నుండి విడుదల చేయడం ప్రారంభించింది. ఈ పథకం కింద ఈ మూడు రోజుల్లోనూ 50 లక్షల 43 వేల మంది రైతుల ఖాతాల్లో 3,246.42 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు పేర్కొంది.

## విత్తన పరీక్ష ల్యాబ్‌ను సందర్శించిన కేంద్ర బృందం

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** దేశ స్థాయిలో ఉండే కేంద్ర విత్తన పరీక్ష ల్యాబ్‌తో పాటు, రాష్ట్రాల్లో ఉండే ఇతర విత్తన పరీక్ష ల్యాబ్‌లను అత్యాధునిక అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని తెలంగాణ విత్తన ధృవీకరణ పరీక్ష ల్యాబ్ (ఇస్టా)ను బుధవారం భారత వ్యవసాయ శాఖ ప్రతినిధుల అధ్యయన బృందం సందర్శించింది. ఇక్కడ జరుగుతున్న విత్తన పరీక్షల తీరుతెన్నులను గూర్చి పరిశీలించింది. అనంతరం సచివాలయంలో వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డితో భేటీ అయింది.

# చెరకు రైతులకు మద్దతుధర క్వింటాల్‌కు రూ.305

### జాతీయ స్థాయిలో రీసెర్చి ఫౌండేషన్

### ప్రధాని అధ్యక్షతన కేంద్ర కేబినెట్ నిర్ణయాలు



**న్యూఢిల్లీ,జూన్ 28:** కేంద్రప్రభుత్వం చెరకు రైతులకు గిట్టుబాటుధరలను పెంచింది. ప్రస్తుత 2022:23 చెరకు సీజన్‌కు సంబంధించి సహేతుకమైన గిట్టుబాటుధరను క్వింటాలుకు 305 రూపాయలుగా నిర్ణయించింది. బేసిక్ రికవరీరేట్ 10.25శాతంగా అంచనావేసింది. ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ వ్యవహారాల ఆర్థిక కమిటీ ఈమేరకు గిట్టుబాటుధరలను ఆమోదించింది. గత ఏడాది అక్టోబరునుంచి ఈ ఏడాది సెప్టెంబరు చివరివరకూ ఉన్న చెరకు సీజన్‌లో క్వింటాలుకు 305 రూపాయలుగా నిర్ణయించినట్లు ప్రకటించింది. వీటికితోడు ప్రతి క్వింటాలుకు రూ.3.05చొప్పున ప్రీమియం కేటాయిస్తారు. ఈ మొత్తం రికవరీరేట్ 10.25శాతానికి దాటకుండా ఉంటుంది. చెరకు రైతుల అభ్యున్నతి సంక్షేమం కోసం ఎలాంటి తగ్గింపులు లేకుండా ధరలునిర్ణయించినట్లు మంత్రి అనురాగ్‌ఠాకూర్ తెలిపారు. చక్కెర మిల్లులు రికవరీ 9.5శాతం తక్కువ ఉంటే రైతులు క్వింటాలుకు 282.125 చొప్పున ధరలు పొందుతారు. గత సీజన్‌లో 275రూపాయలు ఉన్న క్వింటాలుధరను రికవరీ ఆధారంగా ధరలునిర్ణయించారు. క్వింటాలుకు 305రూపాయలుగా ప్రకటించారు. గత సీజన్‌కంటే ఎఫ్ఆర్‌పిని క్వింటాలుకు 5.1శాతం పెరిగింది. అలాగే కేబినెట్ తాజాగా జాతీయస్థాయిలో ఒక రీసెర్చి ఫౌండేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ప్రపంచస్థాయిలో ఇతర దేశాలకు ధీటుగా ఈ ఫౌండేషన్‌పనిచేసేవిధంగా తీర్చిదిద్దుతున్నట్లు సమాచార మంత్రి వివరించారు. దేశంలో పరిశోధన అభివృద్ధిరంగాన్ని మరింత విస్తృతపరిచేందుకు కేంద్రం ఈనిర్ణయాన్ని ప్రకటించింది. ఇందుకు సంబంధించిన బిల్లును పార్లమెంటులోప్రవేశపెడతారు. ఇప్పటివరకూ ఉన్న సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చిబోర్డు చట్టం 2008స్థానంలో ఈ బిల్లు అమలుకువస్తుంది. ఈ రీసెర్చి ఫౌండేషన్‌లో 15నుంచి 25 మంది నిష్ణాతులైన పరిశోధకులు, వృత్తినిపుణులు పర్యవేక్షకులుగా ఉంటారని, పాలకవర్గం ప్రధాని అధ్యక్షతన పనిచేస్తుందని కేబినెట్ వివరాలను సమాచార మంత్రి వివరించారు.

### గ్రీన్ పవర్ ప్రాజెక్టుల భూ సేకరణకు ప్రాధాన్యత

# 2030 నాటికి 500 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి

### రాష్ట్రాలకు వ్యక్తిగత ప్రణాళిక బాధ్యతలు

### తెలంగాణ, ఏపితో సహా వివిధ రాష్ట్రాలకు కేంద్రం లేఖ

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త :** దేశీయ, పారిశ్రామిక వినియోగదారుల నుండి పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను అధిక మించడంతో పాటు, థర్మల్ పవర్ ప్రాజెక్టులకు అవసరమైన బొగ్గు వినియోగాన్ని తగ్గించేందుకు కేంద్రం ప్రయత్నాలు ఆరంభించింది. ఈ నేపథ్యంలో వచ్చే ఏడేళ్లలో 500 గిగావాట్ల గ్రీన్ పవర్ (పునరుత్పాదక ఇంధనం) ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తోంది. అణుశక్తి మినహా ఈ పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిని సాధించడంలో ఎదురయ్యే పలు సవాళ్లను అధిక మించే అంశాలపై దృష్టి సారించింది. వీటిలో ప్రధానంగా ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు వివిధ రాష్ట్రాల్లో భూ సేకరణ పెద్ద సమస్యగా పరిణమించే అవకాశాలు ఉండటంతో వాటిని ఆయా రాష్ట్రాల సమన్వయంతో అధికమించేందుకు కేంద్రం ప్రయత్నాలు ఆరంభించింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరం నుండి దశల వారీగా ఈ లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 50 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన ప్రాజెక్టులను బిడ్డింగ్ చేయాలనే వార్షిక లక్ష్యానిన నిర్దేశించింది. ఈ ప్రాజెక్టుల విజయవంతైన అమలు ప్రధానంగా రాష్ట్రాల్లో భూ సేకరణపై ఆధారపడి ఉంటుందని భావిస్తోంది. ఇందుకు విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల ఏర్పాటుకు అవసరమైన భూ సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ లేఖ రాసింది. పునరుత్పాదక ఇంధన సామర్థ్యం యొక్క ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని చేరుకునేందుకు సమగ్ర ప్రణాళికలను అభివృద్ధి చేయాలని సూచించింది. ప్రతీ రాష్ట్రం తన వ్యక్తిగత ప్రణాళికను సిద్ధం చేసి వాటిని కేంద్రానికి సమర్పించాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలను ఆదేశించింది. వీటిని కేంద్ర ప్రభుత్వం పరిశీలిచి, ఆమోదించిన తర్వాత అందుబాటులో ఉన్న భూములను సేకరించి తద్వారా పునరుత్పాదక విద్యుత్ ఉత్పాదక ప్రాజెక్టులను ఏర్పాటుకు ముందుకు వచ్చే సంస్థలకు ప్రభుత్వమార్గదర్శకాల ప్రకారం కేటాయించడం జరుగుతుం దని రాష్ట్రాలకు స్పష్టం చేసింది. పెట్టుబడి దారులను ఆకర్షించేందుకు రూపొందించబడిన వివిధ వ్యూహాలు, ప్రోత్సాకాలను అమలు చేయనుంది. పునరుత్పాదక ఇంధనలక్ష్యాలను సాధించడంలో ఈప్రాణాళికలు ఉపకరిస్తాయని కేంద్రం తెలిపింది. ప్రస్తుతం దేశంలో దాదాపు 128 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు వేలం, నిర్మాణ దశలో ఉన్నాయని అధికారవర్గాలు వెల్లడించాయి. దేశంలో మొత్తం స్థాపిత పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 172 గిగావాట్ల వద్ద ఉంది. నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్ ఫార్మింగ్ ఇండియా (నీతి ఆయోగ్) ప్రకారం ఏడు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్నాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్‌లలో పునుత్పాదక ఇంధన విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన, సమర్థమైన వనరులు ఉన్నట్లు పేర్కొంది. మరోవైపు అస్సాం, పంజాబ్‌లు వనరుల కొరత ఉన్న రాష్ట్రాలుగా గుర్తించినట్లు మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ (ఎంఎన్ఆర్ఇ) కార్యదర్శి భూపేందర్ సింగ్ భల్లా తెలిపారు.

# పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో సొంతంగా మిల్లుల ఏర్పాటుకు జపాన్ ప్రతినిధులతో మంత్రి గంగుల భేటీ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్28:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణలో సొంతంగా మిల్లుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పౌరసరఫరా శాఖ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ అనిల్‌కుమార్, ఎస్పీఈజెడ్ అధికారులు, జపాన్ సటాకె కార్పొరేషన్ ప్రతినిధులతో మంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ దార్శనికతో తొమ్మిదేళ్లలో తెలంగాణ దేశానికి అన్నపూర్ణగా మారిందని పేర్కొన్నారు. రైతు అనుకూల విధానాలతో పదిరెట్ల ధాన్యం దిగుబడి వస్తుందన్నారు. పంటకు అనుగుణంగా మిల్లింగ్ ఇండస్ట్రీని పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2014లో రాష్ట్రంలో 1,815 రైస్ మిల్లులు ఉండగా నేడు 2,574కు పెరిగాయని తెలిపారు. ఏటా మూడు కోట్ల టన్నులకు పైగా ఉత్పత్తవుతున్న ధాన్యాన్ని మిల్లింగ్ చేయడానికి తెలంగాణలో విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. రూ.2వేల కోట్లతో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మిల్లులను ఏర్పాటు చేయడానికి ఆదేశించారని ఈ దిశగా ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటుందన్నారు.
ప్రపంచ వ్యాప్తంగా వచ్చే లేటెస్ట్ టెక్నాలజీని ఒడిసి పట్టడంలో తెలంగాణ ముందుంటుందని మంత్రి తెలిపారు. ధాన్యం మిల్లింగ్‌తో పాటు ఉప ఉత్పత్తులైన రైస్ బ్రాన్ అయిల్, నూక ,తదితరాల ప్రాసెసింగ్ సైతం చేస్తామన్నారు. ఇందుకోసం ప్రపంచంలోనే అత్యాధునిక టెక్నాలజీ అందిస్తున్న సటాకే, సైలో తదితర కంపెనీల ప్రతినిధులతో చర్చిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సటాకె కార్పొరేషన్,ఇతర కంపెనీల ప్రతినిధులు తమ కంపెనీల సాంకేతిక పరిజ్ఞానాన్ని మంత్రికి వివరించారు. గంటకు 20 నుంచి 1200 టన్నుల మిల్లింగ్ కెపాసిటీ తమ సొంతమని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. బాయిల్డ్,రా రైస్ దేనికైనా అనుగుణంగా అత్యంత అధునాతన పద్దతుల ద్వారా వ్యర్థం,వ్యయం తగ్గేలా టెక్నాలజీ అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం మిల్లులను ఏర్పాటు చేయడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్పెషల్ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లలో ప్రత్యేకంగా రూ.100 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టినవారికి టేలర్ మేడ్ ఇన్సెంటివ్స్ అందిస్తుందన్నారు. ఈ జోన్లలో సాధారణ పెట్టుబడిదారులకు సైతం ఐదు సంవత్సరాల పాటు 2 రూపాయలకే యూనిట్ నాణ్యమైన కరెంట్, 75శాతం వరకూ వడ్డీ మాఫీ, మార్కెట్ ఫీజులో 100 శాతం రాయితీలను అందిస్తుందన్నారు. వీటితో పాటు ఎస్సీ,ఎస్టీ,స్వయం సహాయక సంఘాలు,సహకార సంఘాలకు ప్రత్యేక రాయితీలను అందిస్తూ ప్రోత్సహిస్తుందని,వీటిని ఆయా వర్గాల వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ జీఎం రాజారెడ్డి,టిఎస్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ డైరెక్టర్ అఖిల్‌కుమార్ గవార్, ప్రతినిధి సుష్మ, జపాన్ సటాకే కార్పొరేషన్ ప్రతినిధులు ఆర్మే బజాజ్,హెచ్.సతీష్‌కుమార్, కె.విఠల్,కె.వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మరోసారి ఉగ్రకలకలం

### తండ్రి,కుమార్తెను అరెస్ట్ చేసిన గుజరాత్ ఏటీఎస్ పోలీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్28:** హైదరాబాద్‌లో మరోసారి ఉగ్రకలకలం రేగింది. ఐఎస్ కేపీ ఉగ్రవాద లింకులు బయటపడ్డాయి. ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొంటున్న ఓ తండ్రి,కుమార్తెను గుజరాత్ ఏటీఎస్ పోలీసులు హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. పాతబస్తీ టోలీచౌక వాసి ఫసీ,ఆయన కుమార్తె ఐఎస్ కేపీ ఉగ్రవాద సంస్థ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్నట్లు గుర్తించారు. సూరత్‌కు చెందిన సుబేరా బాను,శ్రీనగర్‌కు చెందిన నాజిర్,హయత్,అజీమ్‌లతో కలిసి వీరు ఓ గ్రూప్‌గా ఏర్పడినట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా ఉగ్రవాద కార్యాకలాపాలను విస్తరించడమే వీరి లక్ష్యంగా తెలుస్తోంది. వీరిని విచారిస్తే మరిన్ని లింకులు వెల్లడవుతాయని భావిస్తున్నారు.

## ఎన్నికల విధుల్లోకి ఐఏఎస్‌లు లోకేశ్‌కుమార్,సర్ఫరాజ్ అహ్మద్

### కీలక పోస్టులకు నియామకాలు చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్28:** రాష్ట్ర ఎన్నికల కమిషన్‌లో ఖాళీగా ఉన్న రెండు ప్రధాన పోస్టుల భర్తీకి కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. దీర్ఘకాలిక సెలవులో ఉన్న రవికిరణ్ స్థానంలో డిఎస్ లోకేశ్‌కుమార్‌ను అదనపు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌గా, మరో సీనియర్ ఐఏఎస్ అధికారి సర్ఫరాజ్ అహ్మద్‌ను జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌గా నియమిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఈ మేరకు తెలంగాణ సిఎస్‌కు బుధవారం లేఖ రాసింది. కాగా, లోకేశ్‌కుమార్ ప్రస్తుతం జిహెచ్ఎంసీ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇదే విధంగా తెలంగాణ ప్రొహిబిషన్,ఎక్సైజ్ కమిషనర్ బాధ్యతల్లో ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారిగా ఐఏఎస్ వికాస్‌రాజ్ కొనసాగుతున్నారు. కాగా, ఎన్నికలు సమీపిస్తుండటంతో తెలంగాణలో రాజకీయ కోలాహలం కనిపిస్తోంది. దీంతో ఎన్నికల ప్రక్రియను ప్రారంభించేందుకు నోటిఫికేషన్ విడుదలకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ఎన్నికల సన్నద్ధతపై వారం రోజుల క్రితం కేంద్ర ఎన్నికల ఉన్నతాధికారులు రాష్ట్రంలో పర్యటించి సిఎస్,డిజిపి,కలెక్టర్లతో సమావేశమయ్యారు. ఈ ఏడాది అక్టోబర్‌లో తెలంగాణ ఎన్నికల నోటిపికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు ప్రచారం సాగుతోంది.

## జులై 3న పెదజీయర్ స్వామి చాతుర్మాస్యదీక్ష సంకల్పం

**తిరుమల,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** రామానుజాచార్యుల వంశపారంపర్య ఆచారంలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం హెచ్‌హెచ్ పెద్ద జీయర్‌స్వామి చాతుర్మాస దీక్ష సంకల్పం జులై 3న నిర్వహిస్తారు. హైందవ సనాతన వైదిక ధర్మంలో ఈ చాతుర్మాస దీక్షలకు ఎంతోప్రాముఖ్యత ఉంది. శ్రావణ, భాద్రపద, ఆశ్వయుజ, కార్తీక పవిత్ర మాసాలలో ఆచార్యపురుషులు స్నాన,జప,హోమ, వ్రత దానాదులను లోకకల్యాణార్థం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా పెద్దజీయర్‌స్వామి నేతృత్వంలో చాతుర్మాస దీక్ష సంకల్పం అత్యంత వైభవంగాచేపడతారు. వ్యాసపూర్ణిమ మరుసటిరోజు నుండి ఈ చాతుర్మాసదీక్ష సంకల్పం చేయడం విశేషం. తిరుమల క్షేత్ర సాంప్రదాయాన్ని పాటిస్తూ ముందుగా పెద్దజీయంగారు తిరుమలలో బేడి ఆంజనేయస్వామి ఆలయం పక్కన ఉన్న జీయం గారు మఠంనుంచి చిన్నజీయంగారు శిష్య బృందంతో కలసి ముందుగా వరాహస్వామి ఆల యాన్ని, స్వామిపుష్కరిణి దర్శించిన అనంతరం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయానికి విచ్చేస్తారు. ఇక్కడ ఆలయ మహద్వారం వద్ద టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు మర్యాదపూర్వకంగా పెద్దజీయం గారు, చిన్నజీయంగారు శిష్యులను ఆహ్వానిస్తారు. జీయంగార్లు వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తరువాత రంగనాయకుల మండపంలో పెద్ద జీయర్‌కి మేల్ ఛాట్‌వస్త్రాన్ని, చిన్నజీయర్‌కి నూలు చాటువస్త్రాన్ని బహుకరిస్తారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేస్తారు. ఈ శాస్త్రోక్త కార్యక్రమంతో చాతుర్మాసదీక్ష ప్రారంభిస్తారు.

## జీవిత బీమా సంస్థల ఉద్యోగుల ఫ్యామిలీ పెన్షన్‌ను పెంచాలి

### రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్,జూన్ 28,ప్రభాతవార్త:** జీవిత భీమాసంస్థ ఉద్యోగుల ఫ్యామిలీ పెన్షన్‌ను 15శాతం నుంచి 30శాతానికి పెంచాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం విద్యానగర్‌లో జీవిత బీమా సంస్థ రిటైర్డ్ ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. దీనికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ 1995 లో వచ్చిన పెన్షన్ పథకం ప్రకారం ఫ్యామిలీ పెన్షన్ 15శాతంగా నిర్ణయించారని అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పెన్షన్ రివిజన్ అవుతుందన్నారు. కానీ ఎల్ఐసిలో పెన్షన్ రివిజన్ లేనందున ఇప్పటికీ అది 15శాతంగానే ఉందన్నారు. అయితే పెరుగుతున్న ఖర్చుల భారంతో అది ఏమాత్రం సరిపోవడం లేదని కావున దీనికి 30శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రప్రభుత్వం లాబాల్లో నడుస్తున్న జీవిత భీమా సంస్థలను, రైల్వేలను ,ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటైజేషన్ చేసే ప్రయత్నం చేస్తుందని దాన్ని అడ్డుకుని తీరుతామన్నారు. ఈకార్యక్రమంలో జీవిత భీమా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సంయుక్త కార్యదర్శులు రామచందర్, శివ గణేష్, రవీందర్, విజయేందర్‌రెడ్డి, వెంకట్‌రావు, బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, భూపేష్‌సాగర్,రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## బ్యాంకుల్లో అందుబాటులోకి మహిళా సమ్మాన్ పథకం

### కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖచే నోటిఫికేషన్

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** మహిళల కోసమే ప్రత్యేకంగా తీసుకొచ్చిన చిన్న మొత్తాల పొదుపు పథకం మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎంఎస్ఎస్‌సీ) ఇప్పుడు బ్యాంకుల్లో అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన ఈ పథకం ఇప్పటి వరకూ పోస్టాఫీసుల్లో మాత్రమే అందుబాటులో ఉండేది. తాజాగా ఈ మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ పథకాన్ని 12 ప్రభుత్వ రంగ బ్యాంకులతో పాటు, 4 ప్రైవేటు రంగ బ్యాంకులకు విస్తరింప చేసింది. కేంద్ర ఆర్థిక శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ పథకం ఐడీబీఐతో సహా అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఐసీఐసీఐ, యాక్సిస్, హెచ్‌డీఎఫ్‌సీ, బ్యాంకులలో దరఖాస్తు చేసుకోనే అవకాశం కలిగింది. ఈ పథకాన్ని అన్ని బ్రాంచ్‌లలో ఆన్‌లైన్ విధానంలోనూ అందించాలని సూచించింది. కాగా మహిళా పెట్టుబడిదారులను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో తీసుకొచ్చిన ఈ పథకం ఆజాదీ కాఅమృత్ మహోత్సవ్ గుర్తుగా కేంద్రంప్రకటించింది. రెండేళ్ల కాలపరిమితితో వచ్చే ఈ పథకం ద్వారా 7.5శాతం వడ్డీని పొందవచ్చు. ఇందులో కనిష్టంగా 1,000రూపాయల నుండి, గరిష్టంగా 2లక్ష రూపాయల వరకూ పెట్టుబడికి మహిళలకు అవకాశం ఉంటుంది. ప్రతీ త్రైమాసిక పరంగా వడ్డీ జమ అవుతుంది.

## బక్రీద్‌పై తెలంగాణ హైకోర్టు కీలక ఉత్తర్వులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్28:** బక్రీదు సందర్భంగా జంతువధపై హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. యుగ తులసి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శివకుమార్ లేఖను సుమోటో పిల్‌గా కోర్టు స్వీకరించింది. మతపరమైన మనోభావాలు దెబ్బ తినేలా గోవధ జరుగుతోందని లేఖలో పేర్కొనగా... చర్యలు తీసుకోవాలని బక్రీద్‌కు ఒక్క రోజు ముందు లేఖ రాయడం తగదని ధర్మాసనం పేర్కొంది. సున్నితమైన అంశాల్లో చివరి నిమిషంలో వచ్చి హైకోర్టును లాగితే ఎలా అని ప్రశ్నించింది. గోవధ,అక్రమ రవాణా నియంత్రణకు అన్ని చర్యలు తీసకున్నామన్న ఏజీ ప్రసాద్... చెక్ పోస్టులు పెట్టి కేసులు నమోదు చేస్తున్నామని హైకోర్టుకు తెలిపారు. గోవధ నిషేధ చట్టం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని, సిఎస్,డిజిపి తగిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్న హైకోర్టు... నిజమైన స్ఫూర్తితో బక్రీద్ జరుపుకోవాలని సూచించింది. ఆగస్టు 2న నివేదికలు సమర్పించాలని సిఎస్,డిజిపికి ఆదేశిస్తూ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది.




కరోల్‌బాగ్ మార్కెట్‌ప్రాంతంలోని బైక్ రిపేరింగ్‌షాపులో రాహుల్

## మెకానిక్‌గా బైక్ రిపేర్‌చేసిన రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ,జూన్ 28:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఢిల్లీలోని కరోల్‌బాగ్ మార్కెట్‌ప్రాంతంలోని ఒక బైక్ రిపేరింగ్ షాపులోకి వెళ్లారు. సాయంత్రం 5.15 గంటలకువెళ్లిన ఆయన ఆ షాపులో బైక్ రిపేరింగ్ కూడా చేయడం అందరినీ ఆకట్టుకుంది. భారీ ఎత్తున జనసమూహం ఆయన వెంట వచ్చినా ఆయన నిరాడంబరంగా షాప్‌లోని మెకానిక్‌లతో కూర్చుని బైక్ రిపేర్‌చేసారు. అలాగే మెకానిక్కులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా వారిని అడిగి తెలుసుకున్నారు. షాపులో మెకానిక్‌లతో ముచ్చటిస్తూనే రాహుల్‌గాంధీ వారి సాయంతో ఒక బైక్‌నురిపేర్‌కూడా చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అంతేకాకుండా రాహుల్ ఈ ఫోటోలను తన ఫేస్‌బుక్‌పేజీలో పోస్టుచేసారు. దానికి క్యాప్షన్‌కూడాజోడించారు. రెంచిలు తిప్పుకునేవారినుంచే నేఉ ఎంతో నేర్చుకున్నాను. అదే భారత్ చక్రాల కదలిక అంటే భారత్‌జోడోయాత్ర అని క్యాప్షన్ పెట్టారు. చివరకు ఆషాపునుంచి రాత్రి ఏడు గంటలప్రాంతంలో బయటికి వచ్చారు. షాపుబయట ఉన్నవారికి కరచాలనం ఇస్తూ వారితో కలిసి ఫోటోలు దిగారు. అంతకుముందు రాహుల్‌గాంధీ వాషింగ్టన్‌నుంచి న్యూయార్క్‌కు ఒక ట్రక్కులో ప్రయాణించారు. ఆడ్రైవర్‌తో ముచ్చటిస్తూనే ట్రక్‌ను నడిపారు. అమెరికాలో భారతీయ సంతతికి చెందిన ట్రక్‌డ్రైవర్ల సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు భారత్‌లోనే ఢిల్లీనుంచి చండీఘర్‌కు ఒక ట్రక్కును నడిపి ఆ డ్రైవర్లనుంచి కూడా వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగితెలుసుకున్నారు.

## భీమ్ ఆర్మీచీఫ్ ఆజాద్‌పై కాల్పులు

**సహ్రాన్‌పూర్,జూన్ 28:** ఆజాద్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ కాన్వాయ్‌పై గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఉత్తరప్రదేశ్‌లోని సహ్రాన్‌పూర్‌లో ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతుండగా కొందరు వ్యక్తులు ఆయనపై బహిరంగంగా కాల్పులుజరిపారు. ఈ ఘటనలో ఆయనకు తూటా తగలడంతో



చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీస్ అధికారి డా. విపిన్ టాడా మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ కాన్వాయ్‌పై కొందరు కారులో వెళుతూ కాల్పులుజరిపారు. ఆయనకు ఒక తూటా తగిలింది. ఆజాద్‌పరిస్థితి ప్రస్తుతం బాగానే ఉంది. చికిత్సనిమిత్తం ఆయన్ను సిహెచ్‌సి ఆసుపత్రికి తరలించామని, ఈఘటనపై పోలీసులు దర్యాప్తుకొనసాగు తున్నదని తెలిపారు. మరోవైపు చంద్రశేఖర్‌పై కాల్పులుజరిపిన వ్యక్తులు హర్యానా లైసెన్స్ నంబరుప్లేటు కలిగిన కారులో వచ్చి కాల్పులుజరిపి ఆయన్ను గాయపరి చినట్లు గుర్తించారు. ఈ ఘటన సమయంలో చంద్రశేఖర్ ఆజాద్ టయోటా ఫార్చ్యూనర్ వాహనంలోప్రయాణిస్తున్నారు. కారులోని సీటు, డోర్‌పై బుల్లెట్లు తగిలినట్లుగుర్తించారు. ఆయన ప్రయాణిస్తున్న కారుసమీపంలోకి దూసుకొస్తూ పలు రౌండ్ల కాల్పులు జరిపారని ఆయన పోలీసులకు వివరాలు అందించారు.

# 'స్పై'తో నిఖిల్ నెక్స్ట్ లెవల్ ట్రెండ్ సెట్ ఖాయం: నాగచైతన్య

హీరో నిఖిల్ మరో నేషనల్ థ్రిల్లర్ 'స్పై'తో వస్తున్నారు. ప్రముఖ ఎడిటర్ గ్యారీ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈచిత్రాన్ని చరణ్ తేజ్ ఉప్పలపాటి సిఇఒగా ఈడీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై కె.రాజశేఖరరెడ్డి భారీస్థాయిలోనిర్మించారు. నిఖిల్ సరసన ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. జూన్ 29న ఈచిత్రం విడుదల కాబోతున్న నేపథ్యంలో యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను చాలా గ్రాండ్‌గా నిర్వహించారు. యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా నాగచైతన్య




మాట్లాడారు. నిఖిల్ అంటే చాలా ఇష్టం అన్నారు. హ్యాపీడేస్‌లో పక్కింటి కుర్రాడి పాత్రలో స్టార్ట్ చేసి స్వామిరారా, కార్తికేయతో తనకంటూ ఒక ట్రెండ్‌ను సెట్ చేశారన్నారు. ఇపుడు స్పై చిత్రంతో ముందుకు రాబోతున్నాడని అన్నారు. తన జర్నీచూస్తుంటే చాలా ఆనందంగా ఉందన్నారు.. నిర్మాతలకు అభినందనలు అన్నారు.. నిఖిల్ ఇపుడు స్పైతో కార్తికేయ2 ట్రెండ్‌ను దాటి నెక్స్ట్‌లెవ్‌కు వెళ్తారని నమ్ముతున్నానని అన్నారు. హీరో నిఖిల్ మాట్లాడుతూ, స్పై సినిమా చేయటానికి కారణం నిర్మాత రాజశేఖర్‌గారు అన్నారు. కథ విన్నాక మరో ఆలోచన లేకుండా ఈ కథను ఎంత గ్రాండ్‌గా తీద్దామనే దానిపై దృష్టిపెట్టామన్నారు. అప్పటికి కార్తికేయ2 రాలేదని, నన్ను ముందే నమ్మిన రాజన్న, తేజ్‌లకు కృతజ్ఞతలు అన్నారు. ఎక్కడా రాజీపడకుండా గ్రాండ్‌గా సినిమాను తీశారన్నారు. నిర్మాత రాజశేఖర్ మాట్లాడుతూ,నిఖిల్ నటుడిగా ఇప్పటికే నిరూపించుకున్నారని అన్నారు. ఐశ్వర్య, సన్యా ఇద్దరూ బాగా నటించారని అన్నారు. సినిమాలో పనిచేసిన అందరికీ కృతజ్ఞతలు అన్నారు. శ్రీచరణ్ మంచి సంగీతం అందించారని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు గ్యారీ బిహెచ్, కార్తిక్ దండు, జిష్ణు సేన్, అర్యన్ రాజేష్,. ఐశ్వర్యామీనన్, సన్యాఠాకూర్, శ్రీచరణ్ పాకాల, డిఒపి వంశీ పచ్చిపులుసు తదితరులు మాట్లాడారు.

# 'సౌండ్ పార్టీ' మూవీ టైటిల్ లాంచ్

ఫుల్ మాస్‌మీడియా ప్రొడక్షన్స్ పతాంకపై తొలిప్రయత్నంగా బిగ్‌బాస్5 టైటిల్‌విన్నర్ విజె సన్నీ హీరోగా, హ్రితిక శ్రీనివాస్ హీరోయిన్‌గానటిస్తున్న నూతన చిత్రం సౌండ్ పార్టీ దర్శకుడు జయశంకర్‌సమర్పణలో రైటర్ సంజయ్‌శేరి ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రం తాజాగా షూటింగ్‌ను పూర్తిచేసుకుంది.. ఈసందర్భంగా సారథిస్టూడియోస్‌లో ఈచిత్రం టైటిల్ లోగో పోస్టర్‌ను పాత్రికేయుల చేతులమీదుగా ఆవిష్కరించారు. సౌండ్ పార్టీ లోగో ఆవిష్కరించిన అనంతరం ప్రముఖ జర్నలిస్టు వైజె రాంబాబు మాట్లాడారు. జర్నలిస్టుగా, యాంకర్‌గా, బిగ్‌బాస్ విన్నర్‌గా సన్నీ ఒక్కోమెట్టు ఎదుగుతూ హీరోగా మంచి సినిమాలు చేస్తూ వస్తున్నాడని అన్నారు.. సిల్వర్‌స్క్రీన్‌పై ఈసినిమాతో ఇంకా సౌండ్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు.



కార్యక్రమంలో మరోజర్నలిస్టు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, జర్నలిస్టుగా మొదలైన సన్నీ కెరీర్ దినదినాభివృద్ధిచెందుతూ ముందుకెళుతోందని అన్నారు. యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ అన్నారు. కార్యక్రమంలో చిత్ర సమర్పకుడు వి.జయశంకర్, సంగీత దర్శకుడు మోహిత్ రెమానిక్, పృధ్వీ, దర్శకుడు సంజయ్ శేరి, హీరో విజె సన్నీ తదితరులు మాట్లాడారు. ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ అధినేత , నిర్మాత రవి పోలిశెట్టి మాట్లాడుతూ, మా మొదటి తెలుగుసినిమా షూటింగ్‌పూర్తవటం ఆనందంగా ఉందన్నారు. ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ కథా, కథనాన్ని నమ్మి సినిమాలు తెరకెక్కిస్తుందని తెలిపారు. అన్నివర్గాల ప్రేక్షకులకు చేరే విధంగా , ఆకర్షణీయమైన కంటెంట్‌ను రూపొందించటమే మా లక్ష్యం అన్నారు. యుఎస్‌లో ఆంగ్ల చలనచిత్రాలు, మ్యూజిక్ వీడియోలను నిర్మించటంలో మునుపటి అనుభవం ఉన్నందున, తెలుగు సినిమావైపు ఆకర్షించబడ్డానని అన్నారు.సినిమా నిర్మాణంలో ప్రతి అంశంలోనూ పాల్పంచుకోవాలని అనుకున్నానని అన్నారు. త్వరలో పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసి ఆగస్టులో సినిమాను రిలీజ్ చేయటానికి సన్నాహాలుజరుగుతున్నాయని తెలిపారు

**యంగ్ హీరో సుధాకర్ కోమాకుల హిలేరియస్ ఫ్యామిలీఎంటర్‌టైనర్ నారాయణ అండ్‌కో.. చిన్నా పాపిశెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. పాపిశెట్టి ఫిల్మ్ ప్రొడక్షన్స్ , సుఖ మీడియా బ్యానర్లపై పాపిశెట్టి బ్రదర్స్‌తో కలిసి సుధాకర్ కూడ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈచిత్రం జూన్ 30న విడుదల కానున్న నేపథ్యంలో హీరో సుధాకర్ కోమాకుల మీడియాతో మాట్లాడారు.**



## ఫ్యామిలీ అంతా ఎంజాయ్ చేసే సినిమా

**ఈ సినిమాకు హీరోతో పాటు నిర్మాతగా చేయటానికి కారణం?**

నాకు నిర్మాణంపైఎప్పటి నుంచో ఆసక్తిఉంది.. బిజినెస్ పరంగా కాదు.. కానీ ఏదైనా క్రియేటివ్‌గా ప్రొడ్యూస్ చేయటం అంటే ఇష్టం.. మొదటినుంచి వీడియోస్, కవర్ సాంగ్స్ చేస్తూనే ఉన్నాను. సినిమానిర్మాణంలోకి రావాలనుకున్నపుడు ఇది మంచి చాయిస్‌గా అన్పించింది. దీనికంటే ముందు రీసెట్ అనే సినిమా మొదలుపెట్టాం.. అది ఇంకా టేకాఫ్ కాలేదు.. ఈ లోగా నారాయణ అండ్‌కో వచ్చింది.

**ఈచిత్రంలో మీకు నచ్చిన అంశం ఏంటి?**

చిన్నా ఈ కథ చెబుతున్నపుడు చాలా గమ్మత్తుగా అన్పించింది.. ఏం చేసినా ఫ్యామిలీ అంతాచేస్తారని చెప్పటం చాలా కొత్తగా హిలేరియస్‌గా అన్పించింది. ఇది ఫ్యామిలీ మూవీ . ఇలాంటి సినిమాతో నిర్మాణంలోకి రావటం చాలా ఆనందంఆ ఉంది.. సినిమా అంతా చాలాఫన్‌గా ఉంటుంది.. ఫ్యామిలీ అండ్ క్రైమ్ కామెడీ రెండూ ఉంటాయి.

**ఇందులో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో నారాయణ గారి అబ్బాయి పాత్రలో కన్పిస్తా.. నా పాత్ర చాలా సహజంగా సెటిల్డ్‌గా ఉంటుంది.. నాకు చాలా కొత్తగా అన్పించింది.. నాకు కామెడీ అంటే ఇష్టం. ఇందులో ఫుల్ లెంగ్త్ వినోదంచేసే అవకాశం దక్కింది.. చాలా ఎంజాయ్ చేశాను.. ఇందులో అమాయకత్వం నుంచే పుట్టే కామెడీ కడుపుబ్బా నవ్విస్తుంది. ఈసినిమాకోసం చాలా కొత్త విషయాలు ప్రయత్నించాం.. ఇందులో నలుగురు మ్యూజిక్ డైరెక్టర్లు చేశార. అలాగే మహిళా ఎడిటర్ సృజన పనిచేశారు.. చాలా అద్భుతమైన వర్క్‌ఇచ్చారు.. దేవిప్రసాద్, ఆమనిగారు ఇప్పటి వరకు సీరియస్‌రోల్స్ చేశారు. ఇందులో చాలా ఫన్‌తో కూడిన పాత్రలు చేశారు.. అలాగే మా తమ్ముడు పాత్ర చేసిన జైకృష్ణ పాత్ర కూడ బాగుంటుంది.. ఇలాగే పూజా కిరణ్ తెలుగమ్మాయి. ఆర్తి, సప్తగిరి, అందరూచక్కగా నటించారు. సినిమా అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది.

**ఈ కథ కల్పితమా? యద్ధా సంఘటనల స్పూర్తిఉందా?**

ఈ కథ కల్పితమే. .రవి గోలి రాశారు.. ఆయన నాగ్‌అశ్విన్ టీంలోపనిచేశారు.

**అనిల్ రావిపూడి సినిమాల్లో మిమ్మల్ని అడగలేదా?**

అనిల్ మంచి ఫ్రెండ్.. తనకి నాకు మంచి పాత్ర ఇవ్వాలని ఉంటుంది.అలాంటిది ఇంకా కుదరలేదు.

**మీడ్రీమ్ రోల్ ఏంటి?**

నాకు బాక్సింగ్ యాక్షన్, డ్యాన్స్ నేపథ్యంలో ఉండే సినిమాలు చేయాలని ఉంది. అలాగే ఎమోషనల్ సినిమాలు కూడ ఇష్టం.. త్వరలో ఒక ఎమోషనల్ రోల్ ఉన్న సినిమాచేస్తున్నాను. అలాగే గుండెల్లో దమ్ము అనే సినిమాచేస్తున్నాను. అది ఫౌండ్ ఫుటేజ్ ఫార్మాట్‌లో షూట్‌చేశాం.. 1980 నేపథ్యంలో ఒక లవ్‌స్టోరీ కూడ ఉంది.. దీనికి మిక్కీజే మేయర్ సంగీతం అందిస్తున్నారు.




**సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ కె.దశరథ్ నిర్మాతగా వ్యవహరిస్తూ కథ అందించిన చిత్రం లవ్ యు రామ్.. ఈచిత్రానికి డివై చౌదరి దర్శకత్వం వహించటంతోపాటు నిర్మాతగా కూడ వ్యవహరించారు. రోహిత్ బెహల్, అపర్ణ జనార్ధనన్ ప్రధాన పాత్రలు పోషించిన ఈచిత్రం టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. జూన్ 30న ఈచిత్రం విడుదల కానుంది.. ఈనేపథ్యలో చిత్ర కథా రచయిత, నిర్మాత దశరథ్ మీడియాతో మాట్లాడారు.**



## 'లవ్ యు రామ్' ఆకట్టుకుంటుంది

**తొలిసారి ఈచిత్రంలో నటించారు కదా?.. నటుడిగా ఎలాంటి అనుభూతి పొందారు?**

తప్పని పరిస్థితిలో నటించాల్సి వచ్చింది.. (నవ్వుతూ). కథ ప్రకారం ఈసినిమా షూటింగ్ అమెరికాలో కొంత జరుగుతుంది.. ముందు మేం ఇండియాలో షూట్ చేశాం.. అమెరికా వీసాలు రావటం కొంచెం కష్టంగా ఉంది.. మా అందరికీ వీసాలు ఉన్నాయి. ఇండియాలో ఆ పాత్ర చేస్తున్న నటుడికి వీసా రాలేదంటే షూటింగ్ వృధా అవుతుంది..ఆ భయంతో ఆ పాత్రను నేనే చేస్తే ఎలాఉంటుందనే ఆలోచన వచ్చింది.. ఇప్పటి వరకూ సినిమా చూసిన అందరూ అభినందించారు. నేనెపుడూ కెమెరా ముందుకు రాలేదు. విచిత్రంగా ఇది జరిగింది.

**మరి నటన కొనసాగిస్తారా?**

లేదండీ. అయితే ఒక్కటి మాత్రం నిజం.. సక్సెస్ అయితే మాత్రం దర్శకత్వంలో కంటే నటన చాలా సుఖం (నవ్వుతూ)

**లవ్‌యు రామ్ కథ గురించి ?**

ఈచిత్ర దర్శకుడు డివై చౌదరి నేను చిన్నప్పటి నుంచి స్నేహితులం.. ఓటిటిలు ఓపెన్ అయ్యాక ఓ మూడు వెబ్‌సిరీస్‌లు చేశాం.. అందులో భాగంగా చిన్న లవ్‌స్టోరీ చేద్దామని భావించాం.. ఈ జనరేషన్ లవ్ స్టోరీఎలా ఉండాలి..అనుకని ఒకపుడు పిల్లల ప్రేమకు పెద్దలు విలన్‌గా ఉండేవాళ్లు.. ప్రేమకు వాళ్ల అంగీకారం తెలపకపోతేనే సమస్య అయితే కాలం మారింది. ఇపుడు ప్రేమికులమధ్య వచ్చిన గొడవలే ప్రేమకు విలన్స్‌గా మారుతున్నాయి.

**కొత్తవారితో చేశారు కదా.. యూరప్‌లోషూట్ చేయటానికి కారణం?**

కథ రాసుకున్నపుడే అనుకున్నాం.. ఈ కథకు సరిపోయేవారినే తీసుకున్నాం.. కథకు తగినట్టు ఖర్చుచేశాం. అయితే అమెరికా వీసాలు ఇబ్బంది కావటంతో నార్వే వెళ్లాం.. అది ప్రపంచంలోనే కాస్ట్లీ కంట్రీ అని అక్కడికి వెళ్లిన తర్వాత తెలిసింది.. అందరం కలిసి ఉండటానికి ఒక ఇల్లు తీసుకుంటే 18 గంటలకు 85 వేలు చార్జిచేశారు..పైగా విపరీతంగా వర్షాలు..ఫైనల్ ప్రోడక్ట్ మాత్రం చాలా బాగా వచ్చింది.

**రోహిత్, అపర్ణ నటన గురించి చెప్పండి?**

ఇలాంటినటులు దొరకటం మా అదృష్టం... చాలా అంకితభావంతో అద్భుతంగా చేశారు.. ఈ జనరేషన్ చాలా సెన్సిబుల్‌గా ఉంటోంది.. ముందుకు వెళ్లాలనే కసితో పనిచేస్తున్నారు. ఇది యూత్‌ఫుల్ స్టోరీ.అందరికీ నచ్చుతుంది.

**కొత్త ప్రాజెక్టులు?**

ఒక ప్రాజెక్టుపై వర్క్ జరుగుతోంది.. మరోమూడు నెలల్లో అనౌన్స్‌మెంట్ వస్తుంది.. అలాగే ఒక వెబ్‌సిరీస్ చేస్తున్నాను. దానికి హరీష్ శంకర్ షో రన్నర్‌గా ఉంటారు.

# 'మాయా పేటిక' ప్రీరిలీజ్ ఈవెంట్



డిఫరెంట్ కాన్సెప్ట్ చిత్రంగా మరో కొత్త కథతో రాబోతోంది 'మాయాపేటిక'..విరాజ్ అశ్విన్, పాయల్ రాజ్‌పుత్, సిమ్రత్ కౌర్, రజత్‌రాఘవ్ ప్రధాన పాత్రల్లో నటించారు.. స్మార్ట్‌ఫోన్ థ్రిల్లర్ మాయాపేటిక.. రమేష్ రాపర్తి దర్శకత్వంలో జస్ట్ ఆర్డినరీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై మాగుంట శరత్ చంద్రారెడ్డి, తారక్‌నాథ్ బొమ్మిరెడ్డి ఈచిత్రాన్ని నిర్మించారు. జూన్ 30న ఈచిత్రం రిలీజ్‌కు సిద్ధమైంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగానిర్వహించారు.. నిర్మాత శరత్ చంద్ర మాట్లాడుతూ,థాంక్యూ బ్రదర్ సినిమాను అందరూ ఆదరించారని, ఇది మా రెండో చిత్రమన్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే ఎలి మెంట్స్ ఉంటాయన్నారు. ప్రేక్షకులు మా చిత్రాన్ని ఆదరిస్తారని నమ్ముతున్నానని అన్నారు. కార్య క్రమంలో దర్శకుడు రామేష్ రాపర్తి, విరాజ్ అశ్విన్, పాయల్ రాజ్‌పుత్, రజత్ రాఘవ, సిమ్రత్‌కౌర్ ప్రసంగించారు.

# వరుణ్‌తేజ్ 'గాండీవధారి అర్జున'

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్, కెరీర్ ప్రారంభం నుంచి వైవిధ్యమైన సినిమాలు చేస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న హీరో.. తనదైన శైలిలో మరోసారి మరో డిఫరెంట్ మూవీతో రాబోతు న్నారు.. ఆ సినిమానే గాండీవధారి అర్జున'.. స్టైలిష్ ఫిల్మ్‌మేకర్ ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో తెరకెక్కుతోంది.. ఈచిత్రంలో వరుణ్‌తేజ్ పక్కా యాక్షన్ మోడ్‌లో ఆకట్టుకోబో తున్నారు. సాక్షి వైద్య హీరోయిన్‌గా నటిస్తోంది. వరుణ్‌తేజ్ కెరీర్‌లోభారీ చిత్రంగా యూరో పియన్ దేశాలతోపాటు యుఎస్‌లో షూటింగ్‌ను భారీ బడ్జెట్‌తో నిర్మించారు. ఎస్వీసీసీ పతాకంపై బివిఎస్ఎన్ ప్రసాద్, బాపినీడు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈసినిమా ఎంటైర్ షూటింగ్ పూర్త యింది.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఆగస్టు25న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను గాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఈమేరకు మేకర్స్ పోస్టర్‌ను విడుదల చేశార. ఇందులో వరుణ్‌తేజ్ చాలా స్టైలిష్‌గా కన్పించారు. ఈచిత్రంలో ఆయన సెక్యూరిటీ ఆఫీసరగా కన్పిస్తారు. మిక్కీజే మేయర్ సంగీతం అందిస్తున్నారు.



# విజయ్ ఆంటోనీ మూవీ 'హత్య' రిలీజ్ డేట్

బిచ్చగాడు2 సినిమాతో బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టిన విజయ్ అంటోనీ, మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. విజయ్ అంటోనీ నటిస్తున్న కొత్త సినిమా 'హత్య'.. ఒక ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ మూవీగా ఈసినిమారూపొందుతోంది.. ఈచిత్రంలో డిటెక్టివ్ పాత్రలో విజయ్ అంటోనీ కన్పించనున్నారు. హీరోయిన్ రితికా సింగ్ ఓ కీలకపాత్ర పోషిస్తోంది.. ఈసినిమా ట్రైలర్





ఇప్పటికే ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యింది.. తాజాగా దర్శక, నిర్మాతలు సినిమా విడుదల తేదీని ప్రకటించారు.. జూలై21న ఈసినిమా థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. కంప్లీట్ మేక్‌ఓవర్‌తో, కొత్తలుక్‌తోచూడటానికి చాలా కొత్తగా ఉన్నారు విజయ్ అంటోనీ . లోటస్ పిక్చర్స్‌తో కలిసి ఇన్ఫినిటీ ఫిలిం వెంచర్స్ సంస్థ నిర్మిస్తోంది.. చిత్రానిక కమల్ బోరా, జి.,ధనుంజయన్,ప్రదీప్.బి, వెంకట్ బోరా, విక్రమ్ కుమార్, తాన్‌శ్రీ దొరైసింగమ్ పిల్లై, సిద్ధార్ధ్ శంకర్, ఆర్వీఎస్ అశోక్‌కుమార్ నిర్మాతలు. బాలాజీకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు.

# గాండ్‌గా రిలీజ్‌కు 'గండ' రెడీ




సినిమా అంటేనే కోట్ల బడ్జెట్‌తో కూడుకున్న వ్యవహారం. అలాంటిది జీరో బడ్జెట్‌తో సినిమా సాధ్యమా? అంటే సాధ్యమే అంటూ వారణాశి సూర్య ఓ వినూత్న ప్రయోగానికి తీరతీస్తూ ఈజీ మూవీస్ బ్యానర్‌పై గండ అనే చిత్రాన్ని డైరెక్టుచేస్తూ నిర్మించారు.. ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనెల 30న విడుదలకు సిద్ధమైంది.ప్రసాద్ ల్యాబ్స్ లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. వారణాశి మాట్లాడుతూ, మా జీరో బడ్జెట్ కాన్సెప్ట్‌సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని 30న విడుదల కాబోతోం దని తెలిపారు. ఈచిత్రంతో ఎంతో మంది టాలెంటెడ్ ఆర్టిస్టులు, టెక్నీషియన్లు ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నారని అన్నారు..మా ఈజీ మూవీస్ సంస్థ త్వరలో ఓ పెద్ద సంస్థతోకలిసి పెద్ద ప్రాజెక్టును చేయబోతోందని తెలిపారు.. త్వరలో వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. అలాగే విజయ్ జెడ అనే దర్శకుడిని పరిచ యం చేస్తూ మా సంస్థలోజీరో బడ్జెట్ మూవీ చేయబో తున్నామని పేర్కొన్నారు.. జీరో బడ్జెట్ కాన్సెప్ట్‌తో సినిమాలు చేస్తూనే ఉంటానని అన్నారు.

# 'తురమ్ ఖాన్‌లు' ఫస్ట్ సింగిల్ లాంచ్

తెలుగు ఇండస్ట్రీలో తెలంగాణ నేపథ్యలోవస్తున్న మరో తెలంగాణ పల్లె కథా చిత్రం 'తురుమ్ ఖాన్‌లు'. స్టార్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్‌పైఎండీ ఆసిఫ్ జానీ నిర్మాతగా, శివకల్యాణ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈచిత్రం ప్రస్తుతం షూటింగ్ పనులు ముగించుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుపుకుంటోంది. ప్రస్తుతం ఈచిత్రం నుంచితొలిసాంగ్ రంగు రంగుల చిలక..పాట విడుదలైంది.. ధమాకా ఫేమ్ దర్శకుడు త్రినాధరావునక్కిన చేతులమీదుగా పాటను విడుదల చేశారు. ప్రస్తుతం ఈ



పాటసోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.. త్రినాధరావు మాట్లాడుతూ, తెలంగాణ నేపథ్యలో సినిమా రావటం అదీ కామెడీ నేపథ్యంలోఉండటం,నేనుపాటను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. పల్లెటూరు రివెంజ్ కామెడీ జానర్‌లో మొదటిసారి మహబూబ్‌నగర్ స్లాంగ్‌లో తెరకెక్కించిన ఈచిత్రం షూటింగ్‌ముగించుకుని నిర్మాణానంతరకార్యక్రమాలను శరవేగంగా జరుపు కుంటోంది.. ఎస్.శివకల్యాణ్ ఈచిత్రానికి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. కార్యక్రమంలో నిర్మాత ఆసిఫ్ జానీ మాట్లాడుతూ, బలమైన కథ, సహజమైన పాత్రలు ఉన్న ఈచిత్రాన్ని క్వాలిటీగా నిర్మించామని తెలిపారు.

# పిల్లలకు వంటింటి పరిచయం..

చిన్నారులను వంటింట్లోకి రాకూడదంటూ భయపెట్టకూడదు. వారికేదైనా అపాయం జరుగుతుందని నిషేధాలు విధించకూడదంటున్నారు నిపుణులు. జాగ్రత్తలు చెబుతూ.. ఆరోగ్యకరమైన ఆహారంపై వారిలో ఆసక్తిని పెంచాలని సూచిస్తున్నారు.

ఆహారం విలువలు తెలియడానికి, మంచి ఆహారపుటలవాట్లను చేసుకోవడానికి పిల్లలకు చిన్నప్పటి నుంచే వంటింటితో పరిచయం చేయాలి. వండేటప్పుడు వాటి వాసనలు, రుచి, రంగువంటి వాటిపై వారికి అవగాహన పెరుగుతుంది. కూరగాయల్లోని పోషకాలు, వాటివల్ల ఆరోగ్య ప్రయోజనాలనూ వివరించాలి. వాటినెలా పండిస్తారనేదీ తెలియజెప్పాలి. రోజూ మనం తినే ఆహారమెలా



తయారవుతుందో చేసి చూపించాలి. తయారీకన్నా ముందు కూరగాయలన్నింటి గురించీ చెప్పాలి. వాటిలోని పోషకవిలువలు, ఆరోగ్య ప్రయోజనాలను వివరిస్తే ఆసక్తిగా తెలుసుకొంటారు.

**పనులతో..** వంటింటి దినుసుల విలువలతోపాటు వాటినెలా వాడాలో చెప్పాలి. పొయ్యి దగ్గర తీసుకోవాల్సిన జాగ్రత్తలనూ వివరించాలి. కూగాయలపై మురికితోపాటు రసాయనాలనెలా శుభ్రం చేయాలో నేర్పించాలి. వాటిని కట్ చేసేటప్పుడు రక్షణగా చేతికి లేదా వేలికి గ్లవ్స్ ధరించమనాలి. ముందు చిన్నచిన్న పనులు నేర్పి, వారితో చేయించాలి. కూరగాయలు, పండ్లపై తొక్కలు తీయించడం, చిక్కుడు, బీన్స్, ఉడికించిన గుడ్లు బలవడం వంటివి నేర్పాలి. దీంతో నైపుణ్యాలు పెంచుకోవడమే కాదు. వారి ఒత్తిడీ దూరం అవుతుంది. అలా క్రమంగా రుచిగా వండటం, ప్రేమగా అందరికీ వడ్డించడం నేర్చుకుంటారు.

**పరిశుభ్రత..** వంటింట్లోకి అడుగు పెట్టేటప్పుడు పరిశుభ్రత ప్రాముఖ్యత చెప్పాలి. చేతులను బాగా శుభ్ర పరుచుకోకపోతే దానివల్ల బ్యాక్టీరియా ఆహారంలోకి చేరే ప్రమాదముందని వివరించాలి. కూరగాయలు కోసే పీట, ఉపయోగించే కత్తి వంటివన్నీ శుభ్రం చేసిన తర్వాత జాగ్రత్తగా వినియోగించడం నేర్పాలి. అలాగే వంటగదిలో వేడి వస్తువులు, పదార్థాల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలనూ చిన్నారులకు వివరించాలి. అప్పుడే పిల్లలు చిన్నప్పటి నుంచి వంటింటి నైపుణ్యాలను పెంచుకోగలుగుతారు. మగ పిల్లలకూ వంట, పనులు నేర్పితే వాళ్లకూ లింగ వివక్షా భావనా ఉండదు.

# భక్తిశ్రద్ధలతో జరుపుకునే తొలి ఏకాదశి



మన భారతీయ సంప్రదాయంలో పండుగలకు పెట్టింది పేరు. తెలుగింటి ఆడపడుచులకు మరీ ప్రీతికరం ఈ పండుగలు. అందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగలలో తొలి ఏకాదశి ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొంది. ఇది ఉగాది తర్వాత వచ్చే మొదటి పండుగ. ఆషాఢమాసంలో వచ్చే 'శుద్ధఏకాదశి'ని 'తొలిఏకాదశి' అంటారు. హిందూ సంప్రదాయం ప్రకారం ఈ పండుగకు విశేషమైన స్థానం ఉంది. ఈ పండుగ ఆరోగ్యంతో పాటు ఆనందాన్ని, ఆహ్లాదని ఇస్తుంది. తొలి ఏకాదశి తర్వాత నుంచి పండుగలు అన్ని ప్రారంభమవుతాయి. అవి వరలక్ష్మీ వ్రతం, వినాయక చవితి, దసరా దీపావళి, సంక్రాంతి, శివరాత్రి ఇలా అనేక పండుగలు తొలి ఏకాదశి తర్వాత నుంచి మొదలవుతాయి. ప్రతినెల మనకి రెండు ఏకాదశులు వస్తాయి. కృష్ణపక్షంలో ఒకటి, శుక్లపక్షంలో ఒకటి వస్తుంది. అంటే ప్రతి 15 రోజులకి ఒకటి వస్తుంది. ఇలా సంవత్సరం మొత్తం మీద 24 ఏకాదశులు ఉంటాయి. 24 ఏకాదశులకి ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. ఎందుకు ప్రత్యేకత అంటే ఏకాదశి అంటే 'పదకొండు' అని అర్థం. మనకి ఉన్నటువంటి ఐదు జ్ఞానేంద్రియాలు ఐదు కర్మేంద్రియాలు, వీటిని పనిచేయించే అంతరేంద్రియమైనటువంటిది మనసు. ఈ మొత్తం కలిపితే పదకొండు. ఈ పదకొండు కలిసి ఏకోన్ముఖంగా పనిచేసేటువంటి సమయం ఏకాదశి. ఈ రోజు సూర్యచంద్రుల్దిరూ కూడా లంబ కోణంలో ఉంటారు. ఈ రోజు మొదలుపెట్టి ఏ సాధన చేసినా చక్కని సత్ఫలితాలను ఇస్తుంది. ఇటువంటి వాటిల్లో ఆషాడశుద్ధ ఏకాదశి ఇంకా చక్కని ఫలితాలను ఇస్తుంది. దీనినే 'తొలి ఏకాదశి' అని పిలుస్తారు. దీనికి 'శయన ఏకాదశి' అని మరోపేరు కూడా ఉంది. ఇంకా 'విష్ణు శయనోత్సవం' అని కూడా అంటారు. ఈ రోజు నుంచి శ్రీ మహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్ప ముపై నాలుగు నెలల పాటు యోగ నిద్రలో ఉంటాడు. యోగ నిద్రలో ఉంటారనుకుంటాం కానీ గురువులకు నిద్ర అనేది ఉండదు. సమాజంలో మార్పు కోసం, లోక కళ్యాణార్థం నిద్రపోతున్నట్లుగా వుంటారు. 24 గంటలు వరకు తెలియకుండానే మన క్షేమం కోసం పరిభ్రమిస్తూ తిరుగుతూనే ఉంటారు. తిరిగి మళ్లీ కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి రోజున మేల్కొంటారు. ఈ నాగులు నెలల్ని కూడా చాతుర్మాసాలుగా వ్యవహరి స్తారు. చాలామంది భక్తులు, గురువు లు తొలి ఏకాదశి నుంచి నాలుగు నెలలుపాటు చాతుర్మాస దీక్షను ఆచరిస్తారు. ఈ రోజు ఉపవాసం ఉండాలి అనుకున్న వారు ముందు రోజు అంటే దశమినాడు సూర్యాస్తమ యం నుండి ఉపవాసదీక్ష ప్రారంభిం చాలి. తేలికగా ఉండే పండ్లు, పాలు తీసుకోవచ్చు. ఉపవాసం ఉండటం



ద్వారా మనసు నిశ్చలంగా మారి పోతుంది. ఇలా నిశ్చలంగా స్థిరంగా ఉన్న మనసుని మరింత జాగృతం చేసేందుకు ఏకాదశి రాత్రి పూట జాగారం చేస్తే ఇంకా మంచిది. ఏకాదశి రోజు తెల్లవారు ఝామునే నిద్రలేచి ఇల్లంతా శుభ్రం చేసుకోవాలి. తలస్నానం చేయాలి. ఈశాన్యంలో పీటవేసి పసుపు రాసి కుంకుమతో బొట్టుపెట్టి ముగ్గువేసి అలంకరించాలి. పీట మీద స్వామివారిని పెట్టే ఆవాహానం చేయాలి. శ్రీమహావిష్ణువుకు ఎంతో ప్రతీకరమైన పసుపుపచ్చని వస్త్రం కింద పరుచుకుని కూర్చోవాలి. స్వామివారిని గంధం, కుంకుమ బొట్టుతో అలంకరించి పుష్పాలతో పూజించాలి. మెదటి పసుపు గణపతిని పూజించి ఆపై స్వామివారిని తులసిదళాలతో పుష్పాలతో పూజించాలి. స్వామి వారికి ఎంతో ప్రీతికరమైన బెల్లం కలిపిన పేలాలు



పిండిని నివేదన చేయ్యాలి. విష్ణు సహస్రనామ పారాయణ, శ్రీ మహాలక్ష్మి అష్టోత్తర శతనామావళి చదవాలి. హారతి ఇచ్చి మంత్రపుష్పం సమర్పించాలి. పూజానంతరం పేలాలపిండి, పళ్ళు, పాలు అల్పాహారంగా తీసుకోవచ్చు. ఈ పేలాల పిండి తీసుకోవడం వల్ల శరీరంలో చక్కెర నిల్వలు తగ్గిపోకుండా ఉంటాయి. ఈ రోజు ముక్కోటి దేవతల స్వరూపంగా భావించే గోమాతను పూజిస్తే మరిన్ని శుభ ఫలితాలు లభిస్తాయి. ఫలాలు, పేలాల పిండి తీసుకొని రాత్రికి జాగారం ఉండి దైవ ధ్యానంతో వుంటే మంచిది. మరుసటి రోజు ఉదయం ద్వాదశ గడియల్లో తల స్నానం చేసి వంట చేసిస్వామివారిని పూజించి మహానివేదన సమర్పించిన తర్వాత స్వామివారి పటాన్ని కదిపి ఉపావాస దీక్ష విరమించవచ్చు. ఆపై స్వామివారికి నివేదించిన పదార్థాలతో భోజనం చేయాలి. దీంతో ఉపవాస దీక్ష పరిపూర్ణంగా పూర్తయి మంచి ఫలితాలు వస్తాయి. అలాగే విష్ణుమూర్తి సంపూర్ణ అనుగ్రహంతో ఈ పండుగ అందరికీ సకల శుభాలను కలగజేయాలని కోరుకుంటూ అందరికీ తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు.

- పింగళి భాగ్యలక్ష్మి

# గుండెకు గుమ్మడి మేలు



బూడిద గుమ్మడితో ఎన్నెన్నో పదార్థాలు తయారు చేస్తుంటారు. మనం వడియాలు పెడితే, ఉత్తరాదిలో స్వీట్లు చేస్తారు. ఈ కాయలోని గుజ్జుతో పాటు తీగ, గింజల్లోనూ ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయంటారు. పోషకాహార నిపుణులు. అవేంటంటే..

**బరువు తగ్గిస్తుంది..** రోజూ ఓ గ్లాసు బూడిద గుమ్మడి రసం తాగితే.. కడుపు నొప్పి, గ్యాస్ సమస్యలు అదుపులో ఉంటాయి. బరువు తగ్గించడంలోనూ దీనిది ప్రత్యేక పాత్రే. ఇందులో అధికశాతం నీరు, పీచు పదార్థాలు, తక్కువ కార్బో హైడ్రేట్స్ బరువుని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

వ్యాధి నిరోధక శక్తికి.. జలుబు, దగ్గు నుంచి ఉపశమనం కోసం బూడిద గుమ్మడి రసంలో కొద్దిగా కారం, నిమ్మరసం కలిపి తాగితే చక్కని ఫలితం ఉంటుంది. దీనిలో విటమిన్ సి, బి అధికంగా ఉండటం వల్ల రోగనిరోధకశక్తి మెరుగు పడుతుంది.

**గుండె బలానికి ...** గుండె సంబంధిత సమస్యలున్నవారు గుమ్మడిని రోజూ ఆహారంలో చేర్చుకుంటే మేలు. ముఖ్యంగా కొవ్వులు కార్బొహైడ్రేట్లు చాలా తక్కువ పరిమాణంలో ఉండటం వల్ల గుండె కండరాలకు బలాన్ని చేకూర్చి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.

# చక్కని డిజైన్ల బరిణెలు..







మామూలు కుంకుమ బరిణెల గురించి తెలుసు. కానీ పెళ్లిళ్లప్పుడు కాస్త స్పెషల్‌గా ఉండాలని కోరుకుంటాం. ఇవి అటువంటివే. చక్కని డిజైన్లతో చూడగానే ఆకట్టుకొనేటట్టు ఎన్ని హంగులు దిద్దారో చూడండి. పసుపు, కుంకుమలు పెట్టుకోవడానికివే కాదు పూజా మందిరంలో ఉంచి పూజించడానికీ వీలుగా వీటిని డిజైన్ చేశారు.









## చెలి చిట్కా

గోడలపై పెన్సిల్, పెన్ను మరకలు పోవాలంటే శుభ్రమైన వస్త్రాన్ని పాలలో ముంచి తుడిస్తే సరి.



# సగ్గు బియ్యం కేసరి

సగ్గు బియ్యంతో కేసరి.. ఇలా ఇంట్లో సులభంగా తయారు చేసుకోండి !

**కావలసినవి :** సగ్గుబియ్యం-అరకప్పు, పంచదార-పావుకప్పు, నెయ్యి-రెండు టీస్పూన్లు, యాలకుల పొడి-చిటికడు, ఆరెంజ్ ఫుడ్ కలర్ -చిటికడు, జీడిపప్పు - ఎనిమిది.

**తయారీ :** సగ్గుబియ్యాన్ని రెండు మూడుసార్లు కడిగి ఉడికించాలి. సగ్గుబియ్యం పారదర్శకంగా మారాక దించేసి నీటిని వంపే యాలి. జీడిపప్పుని నెయ్యిలో వేసి గోల్డెన్ బ్రౌన్ కలర్‌లోకి మారేంత వరకు వేయించి పక్కన పెట్టుకోవాలి. జీడిపప్పు వేయించిన బాణలిలో ఉడికించిన సగ్గుబియ్యం వేసి నిమిషంపాటు మగ్గనివ్వాలి. తరువాత పంచదార వేసిక రిగేంత వరకు తిప్పుతూ



ఉండాలి. పంచదార కరిగిన తరువాత ఆరెంజ్ ఫుడ్ కలర్, యాలకుల పొడి వేసి ఐదు నిషాలు మగ్గనిచ్చి దించేయాలి.

# మితిమీరిన ప్రేమ ఒక రుగ్మతే

**ప్రశ్న:** మా అమ్మాయి పీకల్లోతు ప్రేమలో పడింది. డాక్టర్ కావాలని కలలుకనే ఆమె ఇప్పుడు ప్రేమ కలల్లో మునిగిపోయింది. చదువు పక్కన పెట్టి ఆ అబ్బాయితో ఛాటింగ్ చేస్తూ కాలం గడపడంతో ఇంటర్ మొదటి ఏడాది తప్పింది. పదవ తరగతి పరీక్షల్లో 93 శాతం మార్కులు తెచ్చుకున్న ఆమె ఇంటర్‌లో 23 శాతం మార్కులు కూడా సాధించలేకపోయింది. కాలేజీ నుంచి రాగానే తనగదిలోకి వెళ్లి తలుపులు వేసుకుని చదువుకునేది. బలవంతంగా తలుపులు బాదితే కాని బయటికి వచ్చేదికాదు. అంతసేపు గదిలో కూర్చుని ఏమి చేస్తావని ప్రశ్నిస్తే చదువుకుంటున్నానని చెప్పేది. మెడిసిన్‌లో సీటు సంపాదించాలంటే రాత్రిపగలు చదవాలికదా అంటూ ఎదురు ప్రశ్నించేది. అదీ నిజమేనని భావించా ఆమె లక్ష్యం కోసం తపిస్తున్నందుకు సంతోషించాము అయితే ఫెయిలయిన తరువాత నిలదీసినా నిజం చెప్పలేదు. నా స్నేహితురాలి సలహాతో గూఢచారి పనిచేసి ఆమె ప్రేమ వ్యవహారం కనిపెట్టాను. తనతో పాటే ఇంటర్ చదివే అబ్బాయిని ప్రేమిస్తోంది. ఒక విధంగా చెప్పాలంటే ఆరాధిస్తున్నది అతనే లోకంగా జీవిస్తోంది. అతనితో రోజంతా ఛాటింగ్ చేస్తోంది. చెప్పిందే చెప్పడంలాగ మెసేజ్‌లో రాసిందే రాయడం చేస్తోంది. అతను ఎప్పుడైనా సమయానికి స్పందించక పోతే రాద్ధాంతం చేస్తూ మెసేజ్‌లు పంపుతుంటుంది. అతను ఫోన్ ఆపేసినా, సిగ్నల్ లేని ప్రాంతంలో ఉండి ఫోన్ పనిచేయక పోయినా మా అమ్మాయి ఊగిపోతుంది. చేతిలో ఉన్న ఫోన్‌పగలగొడుతుంది. తలబాదుకుంటుంది. ఫోన్ చేసి అతన్ని బూతులు తిడుతుంది. ఇప్పటికి రెండుసార్లు ఆమె ఫోన్ పగులగొట్టింది. అడిగితే చేయిజారిపడిపోయిందని తప్పు చెప్పింది. మావారు రెవెన్యూడిపార్టుమెంటులో అధికారి కాబట్టి జీతం బాగానే వస్తుంది. అలాగే స్వంత వ్యాపారాలలో ఆధాయం కూడ బాగుంది. దీంతో వెంటనే మంచి స్మార్ట్‌ఫోన్ కొనిచ్చే వాళ్లం. ఫెయిలయిన తరువాత ఆమెను నియంత్రించడం మొదలుపెట్టాము. తన గదిలో ఒంటరిగా ఉండటాన్ని సమ్మతించలేదు. గది తలుపు తెరుచుకునే చదవాలని నిబంధనపెట్టాము. దీనితో ఆమె తట్టుకోలేకపోతున్నది. మాపై తిరగబడి మాట్లాడం చేస్తోంది. తనకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు లేవంటూ వాధిస్తోంది. ఇక ముసుగులో గుద్దులాట మంచిది కాదని భావించి ప్రేమ విషయం ప్రస్తావించాము. చదువుకునే వయసులో ఇలాంటి ప్రేమలుమంచిది కాదని మందలించాము. అయితే ఆమె భయపడకుండా ఎదురు తిరిగింది. తనకు చదువుకంటే ప్రేమే ముఖ్యమని తేల్చి చెప్పింది. తన ప్రేమను కాదంటే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తోంది. ఉన్న ఒక కూతురిని పోగొట్టుకోలేక అబ్బాయి వివరాలు తెలుసుకుని, వారి పెద్దవారితో మాట్లాడాము. వారు విషయం విని తమ కొడుకు కూడా ఇంటర్ ఫెయిలయ్యాడని చెప్పారు. మా అమ్మాయే అతని వెంటపడి వేధిస్తోందని తెలిపారు. అబ్బాయిని కూడ పిలిచి మాట్లాడాము. అతను తప్పంతా మా అమ్మాయి మీద నెట్టేశాడు. తనకు అమ్మాయి అంటే పెద్దగా ఇష్టం లేదని, అయితే ఆమే వెంటపడుతున్నదని వివరంగా చెప్పారు. చాలా సార్లు తాను ఆమె ప్రేమను తిరస్కరించానని అయితే ఆమె ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడంతో భయపడి భరిస్తున్నాని చెప్పాడు. తన ప్రేమను కాదంటే తన చావుకు కారణం అబ్బాయే అని రాసిపెట్టి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించిందని కూడా చెప్పాడు. అన్ని వివరంగా మాట్లాడిన తరువాత అమ్మయిని సైకాలజిస్టుకు చూపమని అబ్బాయి తండ్రి చెప్పారు. ఆయన ఒక ప్రభుత్వ కళాశాలలో సోషియాలజి లెక్చరర్‌గా పని చేస్తున్నారు. మా అమ్మాయి 'లవ్‌డిజార్డర్'తో బాధపడుతున్న దని తన భావనగా చెప్పారు. ఆ మాట మాకు బాధ కలిగించినప్పటికి ఆయన మాట తీరును బట్టి సమ్మతించాము. ఇంతకూ లవ్ డిజార్డర్ అనే రుగ్మత ఉందా? మా అమ్మాయిని దారిలో పెట్టే మార్గం ఉంటే తెలపండి.

- ఒక సోదరి, తిరుపతి



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**జవాబు :** అమ్మా, మీ అమ్మాయిలో లవ్ డిజార్డర్ లక్షణాలు కనిపిస్తున్నాయి. అయితే నిపుణుల ద్వారా పరీక్షలు చేయించి నిర్ధారించవలసి ఉంది. అయితే అవగాహన కోసం మీకు తెలియపరుస్తున్నాను. సహజంగా ప్రతి వ్యక్తిలోను అన్ని రకాల ఉద్వేగాలు ఉంటాయి. వాటి స్థాయిలో తేడాలు ఉండవచ్చు. అయితే ఉద్వేగాలు, ప్రవర్తన మితి మీరిన స్థాయిలో ఉంటే మాత్రం రుగ్మతగానే భావించాలి. దీనినే అబ్నార్మల్ బిహేవియర్ అంటాము. ఆ లక్షణాలను బట్టి రుగ్మతను గుర్తిస్తారు. మీ అమ్మాయి రోజంతా ప్రేమ పేరుతో ఛాటింగ్ చేయడం, తేడా వస్తే ఫోన్ పగులగొట్టడం, ఆత్మహత్య చేసుకుంటానని బెదించడం లాంటివి లవ్ డిజార్డర్ లక్షణాలుగానే చెప్పాలి. డాక్టర్ కావాలన్న తన లక్ష్యాన్ని పక్కన పెట్టి ప్రేమ పేరుతో తపించడం దీని తీవ్రతను తెలియ జేస్తుంది. ఇందులో సైకోసిస్, ఓసిడి, డిప్రెషన్ తదితర రుగ్మతల లక్షణాలు ఉంటాయి. హార్మోన్ల అసమతుల్యత, పరిసరాల ప్రభావం, పెంపక లోపం లాంటివి ఇందుకు కారణం. ఇప్పటి తరంలో కొద్దిమంది పిల్లల్లో లవ్ డిజార్డర్ (ప్రేమ రుగ్మత)కనిపిస్తుంది. దీనికి కౌన్సెలింగ్ ద్వారా తగ్గించవచ్చు. వివేకం కల్పించడం, ఉపశమన మార్గాలు నేర్పించడం ద్వారా ఆమె మనసును ప్రశాంత పరచవచ్చు. అబ్బాయితో పూర్తిగా ఛాటింగ్ చేయించడం మాన్పించి, లక్ష్యంపై దృష్టిపెట్టేలా ప్రేరణ కలిగించాలి. కుటుంబ, స్నేహ బంధాలు మెరుగుపరచి అబ్బాయిని మరచి పోయేలా చేయాలి. ఇక్కడ మరవడం అంటే పట్టించుకోకుండా ఉండే మానసిక స్థితి అని గుర్తించాలి. అవసరం అయితే సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించండి.



వ్యధ

# వీటిని ప్రెషర్ కుక్కర్‌లో వండకూడదు!

**టెక్నాలజీలో** వచ్చే మార్పుల వల్ల వంటింట్లోకి కొత్త కొత్త గ్యాడ్జెట్లు వచ్చి చేరుతున్నాయి. ఫలితంగా వంట చేసే పద్ధతి కూడా పూర్తిగా మారిపోయింది. ప్రస్తుతం వంట చేసే పద్ధతిని పాత కాలంతో పోలిస్తే మనకు ఎన్నో మార్పులు కనిపిస్తాయి. అయితే ఇలాంటి పరికరాల్లో కొన్ని నిత్యావసరాలుగా కూడా ఆరాయి. అందులో ప్రెషర్ కుక్కర్ ఒకటి. దీనిని ఉపయోగించి వివిధ వంటకాలను సులభంగా పూర్తి చేసేస్తుంటాం. అయితే కొన్ని రకాల వంటకాలను సులభంగా పూర్తి చేసేస్తుంటాం. అయితే కొన్ని రకాల వంటకాలను ప్రెషర్ కుక్కర్‌లో వండడం వల్ల రుచి పోవడమే కాకుండా కొన్ని ఆరోగ్య సమస్యలు వస్తాయంటున్నారు నిపుణులు. మరి, అవేంటో తెలుసుకుందాం..



**అన్నం..** మనలో చాలామంది ప్రెషర్ కుక్కర్‌లో అన్నం వండుతుంటారు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదంటూన్నరు నిపుణులు. బియ్యంలో స్టార్చ్ ఎక్కువగా ఉంటుంది. ప్రెషర్ కుక్కర్‌లో అన్నం వండినప్పుడు ఈ స్టార్చ్ హానికరమైన రసాయనాలను విడుదల చేస్తుంది. దానివల్ల పలు ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి, సాధ్యమైనంత మేరకు ప్రెషర్ కుక్కర్‌లో అన్నం వండకపోవడమే మంచిదంటున్నారు.

**బంగాళదుంపలు...** తొందరగా ఉడుకుతాయని చాలామంది బంగాళ దుంపలను ప్రెషర్ కుక్కర్‌లో ఉడికిస్తారు. అయితే బియ్యంలో ఉన్నట్టుగానే బంగాళ దుంపల్లో కూడా స్టార్చ్ మోతాదు అధికంగా ఉంటుంది కాబట్టి, వీటిని కూడా ప్రెషర్ కుక్కర్‌లో ఉడికించవద్దని నిపుణులు సూచిస్తున్నారు.

**పాస్తా.....** చాలామంది పాస్తాను లొట్టలేసుకుని తింటుంటారు. అయితే దీనిని కొంత మంది ప్యాన్‌పై చేస్తే మరికొంత మంది మాత్రం ప్రెషర్ కుక్కర్‌ని ఉపయోగిస్తుంటారు. బియ్యం, బంగాళదుంపల్లో ఉన్నట్టుగానే పాస్తాలో కూడా స్టార్చ్ అధిక మోతాదులో ఉంటుంది. కాబట్టి, దీనిని కూడా ప్రెషర్ కుక్కర్‌లో మండకపోవడమే మంచిదంటున్నారు నిపుణులు. దీనిని బదులుగా ప్యాన్‌పై వండుకోవడం ఉత్తమమని సూచిస్తున్నారు.





### నిరసకారుడిని ఎత్తుకెళ్లిన

# ఇంగ్లండ్ కీపర్ జానీబెయిర్‌స్టో

**లండన్:** యాషెస్ సిరీస్‌లోభాగంగా ఇంగ్లండ్ ఆస్ట్రేలియా జట్లమధ్య జరుగుతున్న రెండోటెస్టు తొలిరోజు మైదానంలో గందరగోళం చోటుచేసుకుంది. మ్యాచ్‌ప్రారంభమైన కొద్దిసేపటికే మైదానంలోకి కొంతమంది ఆందోళనకారులు దూసుకొచ్చారు. జస్ట్ స్టాప్ ఆయిల్‌పేరుతో నిరసన చేస్తున్న ర్యావరణ కార్యకర్తలు ఒక్కసారిగా మైదానంలోకి వూసుకురావడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. ఆందోళనకారుల్లో ఒక యువకుడిని ఇంగ్లండ్ వికెట్‌కీపర్ జానీ బెయిర్‌స్టో అమాంతం ఎత్తుకుని బౌండరీ ఆవలకు తీసుకునిపోయాడు. అక్కడి గ్రౌండ్ స్టాఫ్‌కు అప్పగించాడు. ఈదృశ్యాలు కెమేరాల్లో లోడ్‌కావడంతోపాటు నెట్‌లో వైరల్ అవుతున్నాయి. యాషెస్ రెండో టెస్టులో టాస్‌గెలిచిన ఇంగ్లండ్ బౌలింగ్ ఎంచుకుంది. ఆస్ట్రేలియా ఓపెనర్లు డేవిడ్ వార్నర్, ఉస్మాన్ ఖవాజా మైదానంలోకి వచ్చారు. ఆండర్సన్ ఇంగ్లండ్ బౌలింగ్ దాడి షురూచేసాడు. రెండో ఓవర్‌వేసేందుకు స్టువర్ట్ బ్రాడ్ సిద్ధం అవుతుంటే స్టేడియంలో మ్యాచ్ చూసేవారిలో కొందరు మైదానంలోకి పరుగెత్తుకుంటూ వచ్చారు. వెంట తెచ్చుకున్న ఆరెంజ్‌కలర్‌ను మైదానంలో చల్లారు. వారిలో ఒక ఆటగాడిని వికెట్ కీపర్ అడ్డుకున్నాడు. అమాంతం ఎత్తుకొని తీసుకెళ్లి బౌండరీలైన్‌వద్ద ఉన్న గ్రౌండ్‌స్టాఫ్‌కి అప్పగించాడు. సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి నిరసన కారులను మైదానం వెలుపలకు తీసుకుపోయారు. వారుచల్లిన ఆరెంజ్ కలర్‌ను మైదానంనుంచి తొలగించారు. ఈక్రమంలోనే బెయిర్‌స్టో టీషర్ట్‌పై రంగుపడింది. దీనితో ఆతడు డ్రెస్సింగ్‌రూమ్‌కువెళ్లి దుస్తులు మార్చుకుని మళ్లీ వచ్చాడు. వాతావరణమార్పులపై అవగాహనకోసం పర్యావరణ హితులు జస్ట్‌స్టాప్ ఆయిల్‌పేరిట ప్రదర్శనలుచేస్తున్నారు. క్రీడలు జరిగే వేదికలవద్దకు వచ్చి నిరసన చేపడుతూ జనాన్ని ఆకర్షిస్తున్నారు. ప్రీమియర్‌లీగ్ ఫుట్‌బాల్, ప్రపంచ స్నూకర్ ఛాంపియన్‌షిప్స్, ప్రీమియర్‌రగ్బీ యూనియన్‌లకు ఆటంకం కలిగించారు.

# ఫేవరేట్‌లో టీమిండియా ఒకటి!

## ఐసిసి వన్డే వరల్డ్‌కప్‌పై కృష్ణమాచారి




**న్యూఢిల్లీ:** ఐసిసి వన్డే వరల్డ్‌కప్‌ప్రారంభం అవుతున్న తరుణంలో అప్పుడే విజేత ఎవరన్నది అంచనాలు భారీగా సాగుతున్నాయి. 1983 ప్రపంచకప్ విజేత కృష్ణమాచారి శ్రీకాంత్ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. ఈ సారి ఫేవరేట్లలో టీమిండియా ముందుంది. అయితే ఆస్ట్రేలియా జట్టును తక్కువగా అంచనావేయలేం. వాళ్లు కూడా అద్భుతంగా ఆడుతున్నారు. మరో వైపు ఇంగ్లండ్‌కూడా పటిష్టంగా కనిపిస్తోంది ఇక ఆస్ట్రేలియన్లకు ఇండియాలోకూడ బాగా ఆడగల సత్తా ఉంది. నా అభిప్రాయం ప్రకారం ఈసారి టీమిండియా, ఆస్ట్రేలియా ఇంగ్లండ్ ఈమూడు జట్లలో ఒకటి ఖచ్చితంగా ట్రోఫీ గెలుస్తుందని శ్రీకాంత్ అంచనావేసాడు. టీమిండియాకు సొంతగడ్డపై ఆడటం సానుకూలాంశమని, ఇక ఇంగ్లండ్‌తోపోలిస్తే ఆసీస్‌కు భారత్‌లో టోర్నీ ఉండటం మేలుచేస్తుందని అన్నాడు. కాగా ఆస్ట్రేలియా ఇప్పటివరకూ ఐదుసార్లు వన్డే వరల్డ్‌కప్ విజేతగా నిలవగా ఇంగ్లండ్ డిఫెండింగ్ చాంపియన్‌గా ఈసారి బరిలోకి దిగనుంది. ఇక 1983లో కపిల్ డెవిల్స్ భారత్‌కు తొలి ప్రపంచకప్ అందించగా 2011లో మహేంద్రసింగ్ ధోనీ రెండోసారి వన్డే వరల్డ్‌కప్ బహుమతిగా ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ సారి రోహిత్‌శర్మ సారథ్యంలోని జట్టు స్వదేశంలో ఏమేరకు రాణిస్తుందోనన్న ఏఉత్కంఠ ఫ్యాన్స్‌లో పీక్‌స్థాయికి చేరింది. వచ్చే అక్టోబరు ఐదునుంచి మొదలయి నవంబరు 19వ తేదీ ఈ ఐసిసి టోర్నమెంట్ ముగియనున్న సంగతి తెలిసిందే.

# వన్డే వరల్డ్‌కప్ వేదికలన్నీ ఐసిసి నిర్ణయమే!

### ఎలాంటి వివక్షకు తావులేదు: బిసిసిఐ రాజీవ్‌శుక్లా

**న్యూఢిల్లీ:** ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో మొహాలి స్టేడియంను ఎంపికచేయకపోవడంపై రాజకీయ రంగు పులుముకోవడంతో బిసిసిఐ ఉపాధ్యక్షుడు రాజీవ్‌శుక్లా స్పందించారు. ఐసిసి ప్రమాణాలమేరకు మొహాలి వేదిక సరితూగలేదని తమచేతుల్లో ఎలాంటినిర్ణయం ఉండదన్నారు. అందుకే అవకాశం కల్పించలేకపోయామన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా 12 వేదికలను వార్మప్‌సహా ప్రపంచకప్ మ్యాచ్‌లకోసం సిద్ధంచేసినట్లు తెలిపారు. పంజాబ్‌క్రీడలమంత్రి గుర్మీత్‌సింగ్ తీవ్ర ఆరోపణలుచేసారు. వీటిపై బిసిసిఐ ఉపాధ్యక్షుడు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. ప్రపంచకప్‌కోసం తొలిసారి 12 వేదికలు ఎంపికచేసామని, వీటిలో చాలా వేదికలు గత ప్రపంచకప్‌లకోసం ఎంపిక కాలేదని, 12 వేదికల్లో తిరువనంతపురం, గువాహటి స్టేడియాల్లో వార్మప్ మ్యాచ్‌లు జరుగుతాయి. మిగిలినవన్నీ లీగ్‌లు, నాకౌట్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తాయన్నారు. మరిన్ని వసతులను కల్పించడంతోనే వాటికి ఛాన్స్ వచ్చిందని, సౌత్‌జోన్‌నుంచి నాలుగు, సెంట్రల్‌జోన్‌నుంచి ఒకటి, వెస్ట్‌జోన్‌నుంచి రెండు, నార్త్‌జోన్‌నుంచి రెండు వేదికలను ఎంపికచేసామని, ఢిల్లీ,ధర్మశాలలోను మ్యాచ్‌లు జరుగుతాయని శుక్లా వివరించారు. స్టేడియాల ఎంపికపై ఎలాంటి వివక్ష లేదన్నారు. ద్వైపాక్షిక సిరీస్‌లను మొహాలివేదికగానే నిర్వహించామని, ఇంకా జరుగుతాయని, విరాట్‌కోహ్లీ వందో మ్యాచ్‌కూడా మొహాలిలోనే జరిగింది. మొహాలిలోని మల్లాన్‌పూర్‌స్టేడియం సిద్ధం అవుతోందని, రెండీగా ఉండుంటే ప్రపంచకప్ మ్యాచ్‌కు వేదికయ్యే పరిస్థితి ఉండేదన్నారు. ఇపుడున్న మైదానం ఐసిసి ప్రమాణాలకు అనుగుణంగా లేదని, అందువల్లనే ఛాన్స్‌రాలేదన్నారు. వరల్డ్‌కప్‌కోసం మైదానాల ఎంపికలో ఐసిసి నిర్ణయమై ఫైనల్ అని తిరువనంతపురం వేదికను ఎన్నోసార్లు చర్చల అనంతరం తీసుకున్నట్లు తెలిపారు.



# ఇదినాకు పునర్జన్మ..

### అదే నాకు అసలైన పుట్టినరోజు: రిషబ్‌పంత్

**ముంబయి:** టీమిండియా వికెట్‌కీపర్ రిషబ్‌పంత్ గత ఏడాది డిసెంబరులో ఘోర రోడ్డుప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. పలు సర్జరీల అనంతరం ఎన్‌సిఎలోని పునరావాస కేంద్రంలో ఉన్న పంత్‌ప్రస్తుతం కోలుకుంటున్నాడు. అక్టోబరునవంబరునెలల్లోజరిగే వన్డే వరల్డ్‌కప్‌కు ఎలాగైనా జట్టులో చోటు సంపాదించాలని పంత్ తహతహలాడుతున్నాడు. ఇటీవలే స్టెప్స్ ఎక్కుతున్న విడియోను షేర్‌చేసిన పంత్ పెద్దగా ఇబ్బందిపడినట్లు కనిపించలేదు. అంతే కాదు ఇటీవలే టీమిండియా క్రికెటర్స్ పలువురు పంత్‌నుకలిసారు. ఆ ఫోటోలను కూడా పంత్ ఇన్‌స్టాగ్రామ్‌లోపంచుకున్నాడు. ఇక కారు యాక్సిడెంట్‌లో ప్రాణాలగురించి బయటపడిన పంత్‌కు ఇది నిజంగా రెండో జీవితమని చాలా మంది అభిమానులు అభిప్రాయపడ్డారు. తాజాగా పంత్ ఇన్‌స్టాగ్రామ్‌ను పరికిస్తే ఆతని బయోడేటాలో డేటాఫ్ బర్త్ మారినట్లు కనిపిస్తున్నది. వాస్తవానికి 25 ఏళ్ల పంత్ జన్మదినం 1997 అక్టోబరు నాల్గవ తేదీ బయోడేటా ఎలా ఉందంటే రిషబ్‌పంత్, అథ్లెట్ ఇండియా సెకండ్ డిఓబి 15/01/2023 అని పెట్టుకున్నాడు. పంత్‌కారుప్రమాదానికి గురైంది గత ఏడాది డిసెంబరు 30రోజున. కానీ తొలి ఆరురోజులు పంత్ ఆరోగ్యపరిస్థితి ప్రమాదంలోనే ఉంది. జనవరి ఐదున పంత్ పూర్తిగా డేంజర్‌నుంచి బయటపడ్డాడు. అందుకే పంత్ ఈ ఏడాది జనవరి ఐదు తనకు రెండో పుట్టినరోజుగా పరిగణించి ఇన్‌స్టాగ్రామ్‌లో అప్‌డేట్‌చేసాడు.



### భారత్-పాక్ మ్యాచ్ కోసం

# ఇప్పటినుంచే బుకింగ్స్

### 50వేలనుంచి లక్షవరకూ పలుకుతున్న హోటళ్ల గదుల అద్దెలు

**అహ్మదాబాద్:** వన్డేప్రపంచకప్ మెగా టోర్నీకి ఇంకా వ్యవధి ఉన్నప్పటికీ భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌జరిగే రోజుకోసం ఇప్పటినుంచే హోటళ్లను బుక్‌చేసుకుంటున్నారు ఫ్యాన్స్. వీటికితోడు ఫైనల్‌సహా ఐదు మ్యాచ్‌లు అహ్మదాబాద్ వేదికలోనే ఉంటాయి. దీనితో ఇపుడు ఇక్కడ హోటల్ ట్యారిఫ్‌లు చుక్కలనంటుతున్నాయి. సాధారణ రోజుల్లో 6500 నుంచి 10,500 ఉండే ఫైవ్‌స్టార్ హోటల్ అద్దెలు ఏకంగా రూ.50వేలు దాటింది. మూడునెలల ముందు బుక్‌చేసుకున్నా ఇదే ట్యారిఫ్ ఉన్నట్లు హోటల్ రంగ నిపుణులు చెపుతున్నారు. బేస్ కేటగిరీ గదులు ట్యారిఫ్ 52 వేలు ఉంటే ప్రీమియం కేటగిరీ గదుల అద్దె రోజుకు లక్షకుపైగానే ఉన్నట్లు తెలుస్తోంది. భారత్ పాక్ మ్యాచ్‌కోసం ఫ్యాన్స్ భారీగా తరలివస్తారు. దీనితో అక్టోబరు1 3నుంచి 16వ తేదీవరకూ బుకింగ్‌లను ఇప్పటికే పూర్తిచేసారు. ఎక్కువగా మ్యాచ్‌రోజుల్లోనే బుకింగ్‌లు ఎక్కువ ఉంటాయని భావిస్తున్నట్లు ఐటిసి నర్మద జిఎం కీనన్ మెకంజీ తెలిపారు. ఫ్యాన్స్, స్పాన్సర్లు, వివిఐపిల సందడి ఉంటుందన్నారు. ఫైవ్‌స్టార్ హోటళ్లు 90శాతంవరకూ మ్యాచ్‌లకోసమే బుక్ అవుతాయని హయత్ రీజెన్సీ మేనేజ్‌మెంట్ చెపుతోంది.

# బ్రిటిష్ యువరాణితో ఫెదరర్ ఫ్రెండ్లీమ్యాచ్



**లండన్:** స్విస్ టెన్నిస్ దిగ్గజం రోజర్ ఫెదరర్ టెన్నిస్‌లో ఎదురులేని ఆటగాడన్న సంగతి తెలిసిందే. ఆతడి ఖాతాలో 20 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ ఉన్నాయి. ఫెదరర్‌కు వింబుల్డన్ అంటే ఎంతో ఇష్టం. రాఫెల్ నాదల్‌నొవాక్ జకోవిచ్‌తోపోటీపడి మరీటైటిల్స్ సొంతం చేసుకున్నాడు. అయితే వయసు మీద పడటం గాయాలు వేధిస్తుండటంతో ఫెదరర్ గతేడాది టెన్నిస్‌కు వీడ్కోలు పలికాడు. అప్పటినుంచి అంతర్జాతీయ టెన్నిస్ సంఘానికి బ్రాండ్‌అంబాసిడర్‌గా ఉన్న ఫెదరర్‌గ్రాండ్‌స్లామ్ ఈవెంట్స్‌కు ప్రమోటర్‌గా ఉన్నాడు. బాల్‌బాయ్స్, బాల్‌గర్ల్స్‌తో సరదాగా గడిపిన ఫెదరర్ బ్రిటన్‌యువరాణి ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ వింబుల్డన్ కోర్టులోకి వచ్చింది ఆమెను తనతో టెన్నిస్ ఆడేందుకు తొలుత ఫెదరర్ ఆహ్వానించాడు. కాసేపు ఫ్రెండ్లీమ్యాచ్ ఆడాక యువరాణి ఒక పాయింట్‌కూడా సాధించింది. బాల్ గీతమీద పడటంతో ఈపాయింట్‌రాగా అమేజింగ్ అంటూ ఫెదరర్ ప్రశంసించాడు. కేట్‌కొద్దిసేపు బాల్‌గర్ల్‌గాను వ్యవహరించారు. అయితే కేట్ మిడిల్‌టన్ నిబంధనలు మరవడంతో బాల్‌గర్ల్ ఆమెకు సలహా ఇచ్చింది. బంతి బౌన్స్ అయిన తర్వాతే మనం అందుకోవాలి అంటూ తెలిపింది. యువరాణి విజ్ఞప్తిమేరకు టెన్నిస్‌లో మెళకువలు నేర్పించాడు. ఇది సరైన ప్రాక్టీస్. నేను ఇంప్రెస్ అయ్యానంటూ ఫెదరర్ చెప్పాడు. చాల్ ఇంగ్లండ్ లాన్ టెన్నిస్ క్లబ్ రాయల్‌పోషకురాలిగా ఉన్న కేట్ వింబుల్డన్‌లోని రాయల్ బాక్స్‌లో తరచూ కనిపిస్తుంది. ఇపుడు ఫెదరర్‌తో ఉన్న విడియో నెట్టింట హల్‌చల్‌చేస్తోంది.

# వాణిజ్యం

# విస్తారా విలీనంపై సిసిఐ షోకాజ్ నోటీస్!

**న్యూఢిల్లీ, జూన్ 28:** టాటా గ్రూప్ విమాన యాన సంస్థలు ఎయిరిండియా-విస్తారా విలీన ప్రతిపాదనపై కాంపిటేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) దృష్టిసారించింది. దీనిపై సంబంధిత పార్టీలకు సిసిఐ షోకాజ్ నోటీసులు పంపినట్లు ఉన్నత స్థాయి వర్గాలు వెల్లడించాయి. ఈ రెండు సంస్థల విలీన ప్రతిపాదన భారత్ విమానయానరంగానికి ప్రతికూలంగా ఉంటుందని, ఈ రంగంపై వీటికి గుత్తాధిపత్యం లభిస్తుందని వస్తున్న విమర్శలపై ఎందుకు విచారణ చేపట్టకూడదో తెలియచేయాలని ఎయిరిండియాకు ఇచ్చిన షోకాజ్ నోటీసులో ఫెయిర్- ట్రేడ్ రెగ్యులేటర్ పేర్కొన్నట్లు సమాచారం. విస్తారా,ఎయిరిండియా టాటా గ్రూప్‌లోభాగంగా ఉన్న రెండు వేర్వేరు విమానయాన సంస్థలు. సింగపూర్ ఎయిర్‌లైన్స్‌కు విస్తారాలో 49శాతం వాటా ఉంటే, టాటా సన్స్ వాటా 51శాతంగా ఉంది. ఎయిరిండియాలో 25.1శాతం వాటాను సింగపూర్‌ఎయిర్‌లైన్స్ కొనుగోలు చేయనున్న ఒప్పందం ప్రకారం విస్తారాను ఎయిరిండియాతో విలీనం చేస్తున్నట్లు గత యేడాది నవంబర్‌లో టాటా గ్రూప్ ప్రకటించింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్ విమానయాన రంగంలో ఈ ఒప్పందం అతిపెద్ద ఏకీకరణ ఒప్పందంగా సంబంధిత వర్గాలు విశ్లేషించాయి. ఈ ఒప్పందం సాకారమైతే, దేశంలో అతిపెద్ద అంతర్జాతీయ క్యారియర్‌గా అలాగే ఇండిగో తర్వాత రెండవ అతిపెద్ద దేశీయ క్యారియర్‌గా ఎయిరిండియా రూపాంతరం చెందుతుంది. విలీనానికి సంబంధిత సంస్థలు ఈయేడాది ఏప్రిల్‌లో సిసిఐ అనుమతి కోరాయి. వీటిలో టాటా సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (టిఎస్‌పిఎల్), ఎయిరిండియా లిమిటెడ్, టాటా ఎస్ఐఎ ఎయిర్‌లైన్స్ లిమిటెడ్, సింగపూర్ ఎయిర్‌లైన్స్ లిమిటెడ్‌లు ఉన్నాయి. కాగా తాజా పరిణామంపై ఎయిరిండియా ఎటువంటి వ్యాఖ్యా చేయలేదు. తాజా నోటీసులకు సంబంధిత సంస్థలు పంపిన ప్రతిస్పందనలకు సిసిఐ సంతృప్తిపడకపోతే, ఈ విషయంలో కమిషన్ రెండవ దశ చర్యలు చేపడుతుంది. దీనిలో ప్రతిపాదిత ఒప్పందం వివరాలను బహిరంగపరచాలని పార్టీలకు సూచిస్తుంది. దీనిపై సంబంధిత వర్గాల అభిప్రాయాలనూ ఆహ్వానించి వాటిని పరిశీలిస్తుంది. ఒప్పందంపై తన తుది నిర్ణయం తీసుకునే ముందు సంస్థల నుంచి సిసిఐ అదనపు సమాచారాన్ని పొందవచ్చు.



## అదానీకి జీక్యూజీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జూన్ 28:** ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్‌లో అమెరికా ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ జీక్యూజీ పార్టనర్స్ తన వాటాను మరింత పెంచుకుంటోంది. గతంలో హిండెన్‌బర్గ్ నివేదిక వెలువడిన తర్వాత అదానీ గ్రూప్‌లో వాటాలు కొనుగోలు చేసిన జీక్యూజీ, మరోమారు అదానీ గ్రూప్‌లో భారీగా పెట్టుబడి పెట్టింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, అదానీ గ్రీన్ ఎనర్జీలో దాదాపు ఒక బిలియన్ డాలర్ల విలువైన షేర్లను జీక్యూజీ పార్టనర్స్‌తో పాటు, ఇతర ఇన్వెస్టర్లు కొనుగోలు చేశారు. అదానీ కుటుంబం నుంచి ఈ వాటాలను ఇన్వెస్టర్లు కొనుగోలు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన 1.8 కోట్ల షేర్లు బుధవారం బ్లాక్‌డీల్ ద్వారా చేతులు మారినట్లు విశ్వసనీయ వర్గాలు తెలి



పాయి. అదానీ గ్రూప్ ఎనర్జీకి చెందిన 3.52 కోట్ల షేర్లు కూడా ఇన్వెస్టర్లు కొనుగోలు చేసినట్లు పేర్కొన్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లను విలువ రూ.2,300 వద్ద, అదానీ గ్రీన్ ఎనర్జీ షేర్లను రూ.920 వద్ద అదానీ గ్రూప్ విక్రయించినట్లు తెలిసింది. అదానీ గ్రూప్ షేర్లలో వాటాల కొనుగోలు నేపథ్యంలో అదానీ గ్రూప్ స్టాక్స్ బుధవారం లాభాల్లో కొనసాగుతున్నాయి. జీక్యూజీ పార్టనర్స్‌ను భారత సంతతికి చెందిన రాజీవ్ జైన్ 2016 జూన్‌లో స్థాపించారు. ప్రస్తుతం ఆయన ఈ కంపెనీకి చైర్మన్, చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్నారు. గతంలో హిండెన్‌బర్గ్ నివేదిక వెలువడిన అనంతరం రుణాలు తిరిగి చెల్లింపుల కోసం జీక్యూజీ వాటాల కొనుగోలు చేసి ఓ విధంగా అదానీ గ్రూప్ సంస్థను ఆదుకుంది. ఈయేడాది మార్చిలో మరోమారు రూ.15,446 కోట్లకు సెకండరీ మార్కెట్ బ్లాక్ లావాదేవీల ద్వారా అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ ట్రాన్స్‌మిషన్ కంపెనీల్లో జీక్యూజీ వాటాలను పొందింది. భవిష్యత్‌లోనూ అదానీ గ్రూప్‌లో వాటాలు కొనుగోలు చేస్తామని ఆ సంస్థ అధినేత రాజీవ్ జైన్ గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.

# చైనాకు ఏఐ చిప్‌ల ఎగుమతులు నిలిపివేత!

**వాషింగ్టన్, జూన్ 28:** చైనాకు కృత్రిమ మేధ (ఏఐ) చిప్‌ల ఎగుమతులపై కొత్త ఆంక్షలు విధించేందుకు అగ్రరాజ్యం అమెరికా యత్నిస్తోందని తెలుస్తోంది. ఈ వార్తల నేపథ్యంలో చిప్‌లను ఉత్పత్తి చేసే సంస్థల షేర్లు భారీగా క్షీణించాయి. న్విడియాతో పాటు ఇతర చిప్ కంపెనీలు ఉత్పత్తి చేస్తున్న కృత్రిమ మేధ చిప్‌ల ఎగుమతులను జులై ప్రారంభం నాటికి నిలిపివేయాలని వాణిజ్య శాఖ భావిస్తున్నట్లు కూడా ఒక నివేదిక తెలిపింది. చైనా, అమెరికా ఉద్రిక్తతల మధ్య అనేక అమెరికా చిప్ తయారీ సంస్థలు నలిగిపోతున్నాయి. కృత్రిమ మేధ కోసం అవసరపడే రెండు టాప్ కంప్యూటింగ్ చిప్‌ల ఎగుమతిని చైనాకు నిలిపివేయాలని అమెరికా అధికారులు ఆదేశించినట్లు న్విడియా కంపెనీ గతేడాది సెప్టెంబరులో వెల్లడించారు. ఆ తర్వాత కొన్ని నెలలకు న్విడియా, ఎగుమతి నిబంధనలకు అనుగుణంగా అత్యాధునిక ఏ800 చిప్‌లను తయారు చేసి చైనాకు ఎగుమతి చేస్తామని అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. మరోవైపు తమ హెచ్100 చిప్‌లలోనూ కూడా రెగ్యులేషన్‌కు అనుగుణంగా మార్పులు చేపట్టింది. అయితే తాజాగా తీసుకొస్తున్న కొత్త ఆంక్షలతో, ఈ ఏ800 చిప్‌లను కూడా యుఎస్ ప్రత్యేక ఎగుమతి లైసెన్స్‌లు లేకుండా చైనాకు విక్రయించేందుకు వీల్లేకుండా పోతుందని తెలుస్తోంది. అయితే ఈ కొత్త ఎగుమతి ఆంక్షల వార్తలపై వాణిజ్య శాఖ స్పందించలేదు. మరోవైపు ఈ న్విడియా షేర్లు 2శాతానికిపైగా పడిపోగా, అడ్వాన్స్‌డ్ మైక్రో డివైజెస్ (ఎఎండి) షేర్లు 1.5శాతం వరకు కుంగిపోయాయి.



# లాభాల్లో ముగిసిన మార్కెట్లు

**ముంబై, జూన్ 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. విదేశీ ఇన్వెస్టర్లు మన మార్కెట్లలో భారీగా పెట్టుబడులు పెడుతుండడంతో సూచీలు పరుగులు తీశాయి. యుఎస్ ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్ల పెంపు గరిష్ట స్థాయికి చేరుకోవడం కూడా మార్కెట్లపై ప్రభావం చూపుతోంది. చివరికి సెన్సెక్స్ 499 పాయింట్లు పెరిగి 63,915 పాయింట్లకు చేరింది. నిఫ్టీ కూడా 155 పాయింట్లు పెరిగి 18,972 పాయింట్లకి చేరుకుంది. అయితే ఒకదశలో నిఫ్టీ 19వేల మార్కుకు అందుకుంది. చివర్లో అమ్మకాల కారణంగా గరిష్టాల సూచీలు వెనక్కి వచ్చినప్పటికీ సరికొత్త జీవనకాల గరిష్టాలను మాత్రం నమోదు చేయగలిగాయి. టాటామోటార్స్, సన్‌ఫార్మా, టైటాన్ కంపెనీ, ఎల్అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సిఎల్‌టెక్నాలజీ వంటి షేర్లు స్వల్పంగా నష్టపోయాయి. దాదాపు అన్నిరంగాల షేర్లు పుంజుకున్నాయి. అదానీఎంటర్‌ప్రైజెస్, అదానీగ్రీన్ ఎనర్జీలో జీక్యూజీ పార్టనర్స్ వాటాలను కొనుగోలు చేసిన నేపథ్యంలో అదానీ గ్రూప్ స్టాక్స్‌లో మంచి యాక్టివిటీ కనిపించింది. దీంతో అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు బిఎస్ఇలో 5.72 శాతం మేర లాభపడి రూ.2,412 వద్ద నిలిచింది. మిగిలిన అదానీగ్రూప్ కంపెనీల షేర్లూ లాభాల్లో ముగిసాయి.



# బ్యాటరీ సెల్స్ తయారీకి భారీ సబ్సిడీ

**న్యూఢిల్లీ, జూన్ 28:** క్లీన్ ఎనర్జీకి మారే క్రమంలో భాగంగా విద్యుత్ గ్రిడ్ బ్యాటరీలను తయారు చేసే కంపెనీల కోసం కేంద్రం కొత్త సబ్సిడీ పథకాన్ని సిద్ధం చేస్తోంది. ఈ మూనరే విద్యుత్ మంత్రిత్వ శాఖ బుధవారం వెల్లడించింది. దేశంలో బ్యాటరీ సెల్స్ తయారీ సామర్థ్యాన్ని ఏర్పాటు చేయడానికి కంపెనీలకు ఈ యేడాది నుంచి 2030 వరకు ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక (పిఎల్ఐ) సబ్సిడీ పథకం కోసం రూ.21,600 కోట్ల విలువైన ప్రయోజనాలను అందించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇంధన పరివర్తనతో పాటు బ్యాటరీ దిగుమతుల కోంస చైనాపై ఆధారపడడాన్ని తగ్గించేందుకు దేశీయ బ్యాటరీ సెల్ తయారీ అవసరమని మంత్రిత్వ శాఖ ముసాయిదా ప్రణాళికలో పేర్కొంది. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్‌కు సంబంధించి స్థానిక తయారీ సామర్థ్యాన్ని ఏర్పాటు చేయకపోతే భారత్ ఇంధన పరివర్తన విషయంలో చైనా నుంచి వచ్చే భారీ దిగుమతులపై ఆధారపడాల్సి వస్తుందని కేంద్రం భావిస్తోంది. కాగా ఈ ముసాయిదాకు సంబంధించి విద్యుత్ మంత్రిత్వ శాఖ స్పందించాల్సి ఉంది.



# సెకండరీ మార్కెట్‌లోనూ 'అస్బా' అమలు

**న్యూఢిల్లీ, జూన్ 28:** ఇన్వెస్టర్ల సొమ్ముకు రక్షణ కల్పించే బాటలో కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి సెకండరీ మార్కెట్లోనూ అస్బాకు తెరతీసేందుకు సన్నాహాలు ప్రారంభించింది. షేర్ల జారీ తదుపరి ఖాతాలో నిలిపి ఉంచిన సొమ్ము బదిలీ(అస్బా) పద్ధతికి దన్నుగా ప్రస్తుతం అనుబంధ విధానాన్ని ప్రవేశపెట్టింది. తద్వారా ప్రైమరీ మార్కెట్లో వినియోగించే అస్బా సౌకర్యాన్ని 2024 జనవరి 1 కల్లా సెకండరీ మార్కెట్లోనూ అమలు చేసే చర్యలకు తెరతీసింది. అప్లికేషన్ సపోర్టెడ్ బ్లాక్‌డ్ అమౌంట్ (అస్బా) అమలు చేయడం ద్వారా ఇన్వెస్టర్ల బ్యాంకు ఖాతాలోని సొమ్ము ట్రేడింగ్ సభ్యునికి బదలి కాకుండా నిలిచిపోతుంది. వెరసి లావాదేవీ తదుపరి ఇన్వెస్టర్లకు షేర్లు బదలీ అయ్యాక మాత్రమే అతని ఖాతా



నుంచి నిలిపి ఉంచిన సొమ్ము సంబంధిత ఖాతాకు విడుదల అవుతుంది. ప్రైమరీమార్కెట్లో ఇప్పటికే అస్బా అమలవుతున్న విషయం విదితమే. అయితే తాజా మార్గదర్శకాల ప్రకారం క్లియరింగ్ కార్పొరేషన్ (సిసి)కు అనుగుణంగా క్లయింట్ ఖాతాలోని సొమ్మును నిలిపి ఉంచుతారు. లావాదేవీ గడువు ముగిశాక లేదా సిసి విడుదల చేశాక నిధులు బదలీ అవుతాయి. దీంతో అటు సభ్యుల నుంచి సెక్యూరిటీలు, ఇటుక్లయింట్ల నుంచి నిధులు బదలీ ద్వారా కాకుండా సిసి ద్వారా లావాదేవీ సెటిల్‌మెంట్ జరుగుతుంది. ఫలితంగా క్లయింట్ల సొమ్ము అక్రమ వినియోగానికి చెక్‌పడే వీలున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు.

# గూగుల్‌లో మరోసారి లేఆఫ్స్

**వాషింగ్టన్, జూన్ 28:** నెలలు గడుస్తున్నా అమెరికాలో టెక్ కంపెనీల ప్రణాళికల్లో ఎలాంటి మార్పులు కనిపించడం లేదు. ఉద్యోగుల తొలగింపుల విషయంలో తమ కఠినత్వాన్ని కంపెనీలు కొనసాగిస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో అనేక నెలల తర్వాత గూగుల్ మళ్లీ ఉద్యోగుల తొలగింపులను ప్రారంభించింది. మ్యాపింగ్ యాప్ వేజ్‌పై తన సొంత మ్యాప్ ఉత్పత్తుల యూనిట్‌లో ఏకీకృతం చేస్తున్న క్రమంలో తాజా కోతలు మొదలయ్యాయి. వేజ్‌యాడ్స్ మానిటైజేషన్‌లో వ్యూహాత్మక మార్పు గురించి జియో అని పిలువబడే గూడుల్ మ్యాప్స్ విభాగాధిపతి క్రిస్ ఫిలిప్స్ తాజాగా ఉద్యోగులకు తెలియచేశారు. వేజ్ యాడ్స్ నిర్వహణను గ్లోబల్‌బిజినెస్ ఆర్గనైజేషన్‌కి మార్చాలని, గూగుల్ మ్యాప్స్‌తో అలైన్ చేయాలని కంపెనీ యోచిస్తోంది. దీని ఫలితంగా అమ్మకాలు, మార్కెటింగ్, కార్యకలాపాలు, అనలిటిక్స్‌లో వేజ్ యాడ్స్ మానిటైజేషన్‌కు సంబంధించిన విభాగాల్లో ఉద్యోగుల తొలగింపులు ఉంటాయని వెల్లడైంది. ఈ మార్పు గురించి అడ్వర్టైజర్లు, భాగస్వాములకు తెలియచేయాలని కంపెనీ భావిస్తోంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం వేజ్ యూనిట్‌లో ప్రస్తుతం 500 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. 2013లో టెక్ దిగ్గజం గూగుల్ ఈ కంపెనీని 1.3 బిలియన్ డాలర్లు వెచ్చించి కొనుగోలు చేసింది. గూగుల్ మాతృసంస్థ అల్ఫాబెట్ ఆదాయంలో భారీ క్షీణత నమోదు కావడంతో ఇప్పటి వరకు 12వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు జనవరిలో ప్రకటించింది. అలాగే కంపెనీ సామర్థ్యాన్ని పెంపొందించే ప్రయత్నాల్లో భాగంగా కొన్ని ప్రాజెక్ట్‌లను తగ్గించడం, తొలగించడం చేపట్టింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.